





www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★★



నోబెల్ శాంతి బహుమతికి ట్రంప్ పేరు సిఫార్సు!

ఇస్తాంబుల్ ఒఐసి కౌన్సిల్‌లో ఇరాన్ సమస్యపై చర్చ

చర్చలే పరిష్కారాన్ని చూపాలి

లోపలి పేజీల్లో



సంపుటి 08, సంచిక: 202 | ఆదివారం | 22 -06-2025 | మహబూబ్‌నగర్ Published from: Mahabubnagar, Hyderabad, Khammam, Karimnagar పేజీలు: 12+8 | వెల రూ. 5.00




రెండు దేశాల మధ్య యుద్ధాలు సంభవించి ప్రశాంత వాతావరణానికి భంగం వాటిల్లి మానవతా విలువలు నశిస్తున్న నేపథ్యంలో సంప్రదాయంగా భారతదేశం అనుసరిస్తున్న విధానాలను నరేంద్రమోదీ ప్రభుత్వం పూర్తిగా విడనాడింది.
– సోనియాగాంధీ

### ఇజ్రాయెల్-ఇరాన్ భీకర యుద్ధంపై...

# మౌనం..దౌత్య వైఫల్యమే

'ది హిందూ ఆర్టికల్'లో ప్రధాని మోదీపై కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ ధ్వజం

ఆయన మౌనం స్వరాన్ని కోల్పోవడమే కాకుండా విలువల త్యజింపు కూడా అని విమర్శనాస్త్రాలు

సమయం మించిపోలేదని, పశ్చిమాసియాలో చర్చలు పునఃప్రారంభమయ్యేలా భారత్ చొరవ చూపాలని సూచన

**న్యూఢిల్లీ :** ఇజ్రాయెల్–ఇరాన్ మధ్య కొనసాగుతున్న భీకరయుద్ధం విషయంలో నరేంద్రమోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న దౌత్యనీతిపై శనివారం కాంగ్రెస్ పార్టీ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించింది. గాజా, ఇరాన్‌లపై ఇజ్రాయెల్ కొనసాగిస్తున్న విధ్వంసం పట్ల భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ మౌనం వహించడం 'కేవలం తన స్వరాన్ని కోల్పోవడం మాత్రమే కాదని, విలువల లొంగుబాటు' అని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ మండిపడ్డారు. ఆ మౌనం దౌత్యవైఫల్యం కూడా అని ధ్వజమెత్తారు.'భారతదేశం యొక్క గొంతు వినిపించడానికి ఇప్పటికీ ఆలస్యమేమీ కాలేదు' అని 'ది హిందూ'లో ప్రచురితమైన ఒక ఆర్టికల్‌లో సోనియాగాంధీ నరేంద్రమోదీ తరువాయి 2లో



# ఇరాన్ అణుపరిశోధనా కేంద్రం ధ్వంసం

- శనివారం తెల్లవారుజామున ఇజ్రాయెల్ దాడి
- అక్టోబరు 7 దాడుల ఐఆర్‌జిసి సూత్రధారి సహా ముగ్గురు ఇరానియన్ కమాండర్లు హతం
- ఇజ్రాయెల్ రక్షణశాఖ ప్రకటన
- క్షిపణులు,ఆత్మాహుతి డ్రోన్లతో ఇరాన్ దాడులు

**టెహ్రాన్ :** తొమ్మిదోరోజు యుద్ధంలో ఇజ్రాయెల్ మరోసారి పైచేయి సాధించింది. 2023 అక్టోబరు 7వ తేదీన ఇజ్రాయెల్‌పై దాడులకు పథకం వేసి హమాస్ ఉగ్రవాదులను ముందుకు నడిపించిన సూత్రధారి, ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జిసి) సభ్యుడు సయీద్ ఇజాదీని హతమార్చినట్లు ఇజ్రాయెల్ రక్షణ దళం శనివారంనాడు ప్రకటించింది. అదేవిధంగా ఇరాన్ అణు పరిశోధనాకేంద్రంపై కూడా శనివారం తెల్లవారకముందే దాడులు చేసినట్లు తెలిపింది. ఈ దాడుల్లో తరువాయి 2లో



# ఉద్యోగుల సంక్షేమమే లక్ష్యం

- విద్యుత్ ఉద్యోగులు, పెన్షనర్లకు 1.944 శాతం డిఎ ఇవ్వాలని నిర్ణయించాం
- 14 శాతం నుంచి 16 శాతానికి డిఎను పెంచుతున్నాం
- ఈ ఏడాది జనవరి నుంచి అమలులోకి
- విద్యుత్ సంస్థపై ప్రతినెలా రూ.11.193 కోట్లు భారం
- భవిష్యత్ సవాల్‌ను ఎదుర్కొనేందుకు సిబ్బంది సంసిద్ధంగా ఉండాలి
- ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడి

ప్రజాపక్షం / హైదరాబాద్

ఉద్యోగుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, ఇందులో భాగంగా విద్యుత్ ఉద్యోగులు, పెన్షనర్లకు 1.944 శాతానికి కరువు భత్యం (డిఎ) పెంచి ఇవ్వాలని నిర్ణయించినట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. ప్రజాభవన్‌లో శనివారం జరిగిన కార్యక్రమంలో విద్యుత్ ఉద్యోగులకు గతంలో డిఎను 14.074 శాతంగా ఉన్న డిఎను 16.018 శాతానికి పెంచుతున్నామని, పెంచిన డిఎ ఈ ఏడాది జనవరి నుంచి అమల్లోకి వస్తుందని డిప్యూటీ సిఎం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ పెంచిన డిఎ విద్యుత్ ఉద్యోగులు, పెన్షనర్లతోపాటు ఆర్టిజన్స్‌కు వర్తిస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గొప్ప ఉద్దేశ్యంతో తీసుకున్న నిర్ణయం ఫలితంగా రాష్ట్రంలోని 71,417 ఇది ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. పెంచిన డిఎతో విద్యుత్ సంస్థపై ప్రతి నెల రూ.11.193 కోట్ల భారం పడుతుందని, అయినా ఉద్యోగుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కొనేందుకు సిబ్బంది సంసిద్ధంగా ఉండాలని, ప్రభుత్వం, విద్యుత్ ఉద్యోగులు ఒక ఆదర్శ కుటుంబం అని డిప్యూటీ సిఎం అన్నారు. కార్యక్రమంలో ట్రాన్స్‌కో సిఎండి కృష్ణ భాస్కర్, పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ నాయకులు రత్నాకర్, ఎలక్ట్రికల్ ఇంజనీర్స్ అసోసియేషన్ నాయకులు శివాజీ, విద్యుత్ ఉద్యోగుల నాయకులు సాయిబాబా (1104), శ్రీధర్ (327), వజీర్ (1535), కరెంటు రావు (టిఆర్‌వికెఎస్), పవర్ డిప్లమా ఇంజనీర్స్ అసోసియేషన్ నాయకుడు బేసిరెడ్డి, ఎస్‌సి, ఎస్‌టి అసోసియేషన్ నాయకులు శ్యామ్ మనోహర్, పెన్షనర్స్ అసోసియేషన్ నాయకుడు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ఒఆర్‌ఆర్ లోపలి భూములకూ రైతు భరోసా

- ఆరు రోజుల్లోనే రూ.7,770 కోట్ల నిధులు జమ
- ఈ ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే
- ఔటర్ లోపల 93 వేల ఎకరాల్లో రియల్ ఎస్టేట్ వెంచర్లు, సాగుకు అనువుగాని భూములు గుర్తించాం
- 1.20 లక్షల ఎకరాల భూమికి రైతు భరోసా వర్తింపజేసేందుకు కట్టుబడి ఉన్నాం
- వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల ప్రకటన
- బిఆర్‌ఎస్ ప్రభుత్వం కోతలకే పరిమితమైందని విమర్శ


ప్రజాపక్షం/హైదరాబాద్



రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కేవలం 6 రోజుల్లోనే రైతు భరోసా కింద రూ.7770.83 కోట్ల పంట సహాయ నిధులను రైతన్నల ఖాతాలో వేసిన ఘనత కేవలం కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మా ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం దేశంలో ఏ రాష్ట్రం అమలు చేయని విధంగా ఏకకాలంలో రూ.2 లక్షల లోపు రుణమాఫీని ఏక మొత్తంలో చేయడమే కాకుండా ఇప్పుడు కేవలం 6 రోజులలోనే రూ.7770.83 కోట్లు రైతు ఖాతాలలో జమ చేయడంతో బిఆర్‌ఎస్ నాయకులు కొత్త డ్రామాలకు తెరలేపారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ''ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న 2.18 లక్షల ఎకరాలలో దాదాపు రూ. 93000 ఎకరాల వరకు రియల్ ఎస్టేట్ వెంచర్లు, సాగుకు అనువుకాని భూములను ఇప్పటికే గుర్తించామని, వీటికి తప్ప సాగులో ఉన్న మిగతా 1.20 లక్షల ఎకరాల భూమికి రైతుభరోసా పథకాన్ని వర్తింపచేసేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ రైతులకు కూడా రానున్న 2,3 రోజులలో రైతు భరోసా నిధులు వారి ఖాతాలలోకి జమ చేయనున్నామని తెలిపారు. ఇప్పటికే ఈ విషయాన్ని మా సహచర ప్రజా ప్రతినిధులు ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎంఎల్‌ఎలు మల్ రెడ్డి రంగారెడ్డి, గూడెం మహిపాల్ రెడ్డి, ప్రకాశ్ గౌడ్, కాలె యాదయ్యలు తన దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. సాగు చేసే భూములకే రైతుభరోసా అందించాలనే ఉద్దేశ్యంతోనే ఓఆర్‌ఆర్ లోపల ఉన్న భూములకు పథకాన్ని వర్తింపచేయడానికి సమయం పట్టిందని వెల్లడించారు. ఈ అంశాన్ని కూడా బిఆర్‌ఎస్ నాయకులు రాజకీయ లబ్ధి కోసం వాడుకోవాలని చూడడం వారికే చెల్లిందన్నారు. బిఆర్‌ఎస్‌ది కోతల ప్రభుత్వమని, అందుకే ఆ పార్టీని ప్రజలు, రైతులు తిరస్కరించిన విషయం వారు మరిచినట్లు ఉన్నారని ఎద్దేవా చేశారు. రైతుల తరపున పేటెంట్లు తమకే ఉన్నట్టు ప్రవర్తిస్తున్న బిఆర్‌ఎస్ నాయకులు, వారి హయాంలో అమలు చేసిన రుణమాఫీని గుర్తుచేసుకుంటే తరువాయి 2లో

# రేపు రాష్ట్ర మంత్రివర్గ సమావేశం

- ఎపి ప్రతిపాదించిన గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపైనే ప్రధాన చర్చ
- స్థానిక సంస్థల ఎన్నికల తేదీలను ఖరారు చేసే అవకాశం!



ప్రజాపక్షం / హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఈ నెల 23వ తేదీ ఉదయం 11 గంటలకు హైదరాబాద్‌లోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ సచివాలయంలో జరగనుంది. ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశంలో ప్రధానంగా ఎపి ప్రతిపాదించిన గోదావరి–బనకచర్ల ప్రాజెక్టు, నూతన విత్తన చట్టం, స్థానిక సంస్థల ఎన్నికలు, ఇందిరమ్మ ఇళ్లు, బిసి రిజ్వేషన్లు, రైతు భరోసా, రాజీవ్ యువ వికాసం తదితర అంశాలపై చర్చించనున్నట్లు సమాచారం. గోదావరి–బనకచర్ల ప్రాజెక్టుపై ప్రతిపక్షం ప్రభుత్వంపై దుష్ప్రచారానికి తెరలేపిన నేపథ్యంలో ఈ మంత్రివర్గం భేటీకి ప్రాధాన్యత నెలకొంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బనకచర్లకు సంబంధించి ప్రీ ఫీజిబిలిటీ రిపోర్టును సిడబ్ల్యూసికి పంపిన విషయం, ప్రాజెక్టు లక్ష్యాలు, అంచానా వ్యయం, నీటి వినియోగ వివరాలను రాష్ట్ర నీటి పారుదల శాఖ అధికారులతో పూర్తి వివరాలు తెప్పించుకుని సమావేశంలో సహచర మంత్రులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించనున్నట్లు ప్రభుత్వ వర్గాల సమాచారం. ఎపి ప్రభుత్వం చేపట్టనున్న ప్రాజెక్టుకు తెలంగాణ ప్రభుత్వం అభ్యంతరం తెలుపుతూ కేంద్ర జలశక్తి మంత్రి సిఆర్ పాటిల్‌ను కలిసిన అంశాలను మంత్రివర్గంలో సిఎం వివరించనున్నారు. ఒక వేళ బనకచర్ల డిపిఆర్‌కు ఏకపక్షంగా సిడబ్ల్యూసి ఆమోదం తెలిపితే న్యాయపరంగా ఎదుర్కోవాల్సిన వ్యూహాలు మంత్రివర్గ భేటీలో చర్చకు రానున్నట్లుగా తెలుస్తోంది.

### బనకచర్ల వివాదంపై

# తక్షణమే అఖిలపక్షం



- జలనిపుణుల అభిప్రాయాలు స్వీకరించి నిర్ణయం తీసుకోవాలి
- వృథా నీటిని వాడుకోవడానికి ప్రాజెక్టు కడితే తప్పేందని ఎపి సిఎం అనడం సరికాదు.. ఆ నీరు తెలంగాణ ప్రాంత హక్కు
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ఉద్ఘాటన
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడతామని స్పష్టీకరణ

ప్రజాపక్షం/మంచిర్యాల

గోదావరి నదిలో వృథాగా కలుస్తున్న మూడు వేల టిఎంసిల నీటిని వాడుకోవడానికి బనకచర్ల కడితే తప్పేందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అనడం సరికాదని, ఆ నీరు తెలంగాణ ప్రాంత హక్కు అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ఉద్ఘాటించారు. బనకచర్ల వివాదం విషయంలో ముఖ్యమంత్రి అఖిలపక్ష సమావేశంను ఏర్పాటు చేసి జల నిపుణుల అభిప్రాయాలు సేకరించి నిర్ణయం తీసుకోవాలని అన్నారు. శనివారం మంచిర్యాల ఎం కన్వెన్షన్ హాలులో జరిగిన మీడియా సమావేశంలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డితో కలిసి మాట్లాడారు. కాళేశ్వరం నిర్మాణం ఎవరిది తప్పు అనేది త్వరలో కోర్టు నిర్ణయిస్తుందని ఇందులో ఇంజనీర్లుగా పని చేసిన ఎస్‌ఇ, ఇఇల వద్ద వందల కోట్లు దొరకడం అవినీతి జరిగిందనడానికి నిదర్శనం అన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో వైఎస్‌ఆర్ ఉన్న సమయంలో రూపకల్పన చేసుకునే తరుణంలో ఉన్న ప్రాణహిత చేవెళ్ళ ఎత్తిపోతల పథకంను ఇప్పుడు తిరిగి నిర్మించాలని ప్రభుత్వానికి సూచించారు. దీని వల్ల ఆదిలాబాద ఉమ్మడి జిల్లా రైతులకు తరువాయి 2లో

# ఆరోగ్యవంతమైన జీవనానికి యోగా

- రోగాలబారిన పడకుండా ఆరోగ్య జీవనశైలిని అలవరుచుకోవాలి
- గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సూచన
- యోగా దినోత్సవం సందర్భంగా గచ్చిబౌలి బాలయోగి స్టేడియంలో యోగాసనాలు



ప్రజాపక్షం/హైదరాబాద్

సమాజంలో ఆరోగ్యవంతమైన జీవనం గడిపేందుకు యోగా కీలకంగా పనిచేస్తుందని, అనారోగ్యం బారిన పడకుండా ముందు జాగ్రత్తగా ఆరోగ్య జీవనశైలిని అలవర్చుకోవాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ తెలిపారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా గచ్చిబౌలిలోని బాలయోగి స్టేడియంలో శనివారం ఆరోగ్యం కుటుంబ సంక్షేమ ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ, వాకిటి శ్రీహరి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావులతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ యోగాకు నిత్యజీవితంలో ఉన్న ప్రాధాన్యతను ప్రతి ఒక్కరు గమనించాలని, ఆధ్యాత్మిక, శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో అద్భుతమైన సాధన యోగా అని అన్నారు. యోగా అనేది శరీర వ్యాయమమే కాకుండా జీవన విధానంలో భాగమని, ప్రతి ఒక్కరు క్రమం తప్పకుండా యోగా చేసి తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆనందంగా ఉండాలని గవర్నర్ తరువాయి 2లో

### నినాదాల కళలో

# మోదీ మాస్టర్

- పరిష్కారాలు చూపడంలో కాదు
- ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ విమర్శ



**న్యూఢిల్లీ :** ప్రధాని నరేంద్రమోదీ నాయత్వంలో చేపట్టిన 'మేకిన్ ఇండియా' కార్యక్రమం పూర్తింగా విఫలమైందని ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ దుయ్యబట్టారు. నినాదాల కళలో మోదీ ప్రావీణ్యం సంపాదించారని, కానీ పరిష్కారాల్లో కాదని ఎద్దేవా చేశారు. మేక్ ఇన్ ఇండియా ప్రోత్సాహం ఉన్నప్పటికీ భారత తయారీ రంగం రికార్డు స్థాయిలో పడిపోయిందని ఆయన పేర్కొన్నారు. మేకిన్ ఇండియాతో ఫ్యాక్టరీ రంగం అమాంతం పెరుగుతుందని మోదీ ప్రభుత్వం వాగ్దానం చేసిందని, మరి ఎందుకు తయారీ రంగం రికార్డు కనిష్టానికి పడిపోయిందని రాహుల్‌గాంధీ నిలదీశారు. యువత నిరుద్యోగిత రేటు ఎందుకు భారీగా పెరిగిందని, చైను నుంచి దిగుమతులు ఎందుకు రెండు రెట్లు పెరిగాయని ప్రశ్నించారు. 'మోదీ జీ నినాదాల కళలో మాస్టర్, పరిష్కారాల్లో కాదు. 2014 నుండి, తయారీ రంగం మన ఆర్థిక వ్యవస్థలో 14 శాతానికి పడిపోయింది' అని ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. మోదీ వద్ద కొత్త ఆలోచనలు లేవని, ఆయన లొంగిపోయారన్నారు. ఎంతో ఆర్భాటం తరువాయి 12లో

### తెలంగాణ ఎయిర్ పోర్టులపై

# కేంద్రం వివక్ష



- మామునూరుకు పైసా కేటాయించని కేంద్రం
- భూ సేకరణ ఖర్చు సైతం రాష్ట్ర ప్రభుత్వానిదే
- ఎపిలోని ఎయిర్ పోర్టులకు రూ.వందల కోట్లు

ప్రజాపక్షం/హనుమకొండ ప్రతినిధి

ఎయిర్ పోర్టుల ఏర్పాటు విషయంలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణాపై తీవ్ర వివక్ష చూపుతున్నది. ఎయిర్ పోర్టుల ఏర్పాటుపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒక తీరు, తెలంగాణ రాష్ట్రం పై ఒక తీరు గా వ్యవహరిస్తూ తెలంగాణాను గాలికి వదిలేస్తోంది. ఎయిర్ పోర్టుల విషయంలో తెలంగాణ మొత్తంలో హైదరాబాద్‌లో ఒకే ఒక్క ఎయిర్ పోర్ట్ ఉండగా.. ఇటీవలే వరంగల్‌లోని మామునూరు, రామగుండంలో ఎయిర్‌పోర్టుల నిర్మాణానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కానీ ఎపిలో ఏర్పాటు చేసే విమానాశ్రయానికి వందల కోట్లు కేటాయించిన కేంద్రం ప్రభుత్వం తెలంగాణలోని ఎయిర్‌పోర్టులకు మాత్రం నయాపైసా ఇవ్వడం లేదు. పైగా భూ సేకరణ ఖర్చును సైతం రాష్ట్ర ప్రభుత్వమే భరించుకోవాలని ఉచిత సలహాలిస్తోంది. ఇటీవల ఎపిలోని తాడేపల్లిగూడెం ఎయిర్‌పోర్టుకు రూ.1,570 కోట్లు కేటాయించి తన పక్షపాత వైఖరిని కేంద్రం ప్రదర్శించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇప్పటికే 7 ఎయిర్‌పోర్టులు సేవలు అందిస్తున్నాయి. ఇందులో విశాఖపట్టణం, విజయవాడ, తిరుపతిలో ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులు ఉండగా, కర్నూలు, కడప, పుట్టపర్తి, రాజమండ్రి దేశీయ విమానాశ్రయాలుగా కొనసాగుతున్నాయి. తాజాగా ఉడాన్ పథకం కింద పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో మరో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి కేంద్రప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీనికి సంబంధించి ఉంగుటూరు తరువాయి 12లో

### రెవెన్యూ సదస్సుల్లో

# 10 లక్షల దరఖాస్తులు

భూ భారతి అమలుతో నూతన శకం : మంత్రి పొంగులేటి

ప్రజాపక్షం/హైదరాబాద్

బిఆర్‌ఎస్ పాలనలో దశాబ్దకాలం పాటు విధ్వంసమైన రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళనకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం భూ భారతి ద్వారా శ్రీకారం చుట్టడంతో నూతన శకం ప్రారంభమైందని, రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. స్వరాష్ట్రంలో ఏళ్ల తరబడి తెలంగాణ ప్రజానీకం ఎదుర్కొన్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే లక్ష్యంగా గత ఏప్రిల్ 14వ తేదీన భూ భారతి ప్రారంభమైన తరువాయి 2లో



# ప్రపంచం
WORLD NEWS

## బ్రిటన్ ఎయిర్ బేస్‌పై దాడి

### పాలస్తీనా అనుకూలవాదులకోసం గాలింపు



**లండన్ :** బ్రిటన్ సెంట్రల్ ఇంగ్లాండ్‌లోని వైమానికదళస్థావరంపై పాలస్తీనా అనుకూలవాదులు దాడిచేశారు. రెండు యుద్ధ విమానాలపై దాడిచేసి రంగులు పోశారు. ఈ ఘటనతో బ్రిటన్ ప్రభుత్వం దిగ్భ్రాంతికి గురైంది. వారికోసం దేశమంతా ముమ్మర గాలింపు చర్యలు ప్రారంభించింది. వైమానికస్థావరాల భద్రత అయోమయంలో పడటంతో తక్షణం ఆ విషయంపై దృష్టికేంద్రీకరించి అధికారులను అప్రమత్తం చేసింది. వైమానికదళ స్థావరంలోకి ప్రవేశించి రెండు విమానాలకు తీవ్ర నష్టం కలగజేశామని పాలస్తీనా అనుకూలవాదులు తర్వాత ఒక ప్రకటన ద్వారా అంగీకరించారు. ఈ చర్యను బ్రిటన్ రక్షణశాఖ తీవ్రంగా ఖండించింది. వైమానిక భద్రతపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఎలక్ట్రిక్ స్కూటర్లపై పాలస్తీనా అనుకూలవాదులు వైమానికస్థావరంలోకి ప్రవేశించారు.

# నోబెల్ శాంతి బహుమతికి ట్రంప్ పేరు సిఫార్సు!

### భారత్‌కు షాక్ ఇచ్చిన పాకిస్థాన్ ప్రభుత్వం



**ఇస్లామాబాద్ :** అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌కు నోబెల్ శాంతి బహుమతి ఇవ్వాలని పాకిస్థాన్ ప్రభుత్వం సిఫార్సు చేయనున్నది. పాకిస్థాన్ ప్రభుత్వం అధికారికంగా నోబెల్ ఎంపిక కమిటీ ముం దు ఈ ప్రతిపాదన పెడుతుంది. భారత్–పాకిస్థాన్ మధ్య ట్రంప్ చేసిన నిర్ణయాత్మకమైన దౌత్యజోక్యం, కీలకమైన నాయకత్వానికి గుర్తింపుగా నోబెల్ శాంతి బహుమతి–2026కి సిఫార్సు చేయాలని పాకిస్థాన్ ప్రభుత్వం అధికారికంగా నిర్ణయించింది. ఇంటా–బయటా తన ఆర్థిక, భౌగోళిక ప్రయోజనాలు నెరవేర్చుకునేందుకు పాకిస్థాన్ చేసిన ప్రతిపాదన చూసి ట్రంప్ ఉబ్బి తబ్బిబ్బవుతున్నారు. ''ప్రాంతీయ అల్లకల్లోలం పెరిగిన నేపథ్యంలో ట్రంప్ దూరదృష్టితో అటు న్యూఢిల్లీతో ఇటు ఇస్లామాబాద్‌తో బలమైన దౌత్య సంబంధాల ద్వారా రాజనీతిజ్ఞత ప్రదర్శించారు'' అని పాకిస్థాన్ ప్రభుత్వం ఎక్స్ వేదికగా పోస్టింగ్ పెట్టింది. భారత్–పాకిస్థాన్ మధ్య నాలుగు రోజులపాటు జరిగిన సైనిక చర్యలను ఆపడంలో, అణు యుద్ధం చెలరేగకుండా నివారించడంతో ట్రంప్ మధ్యవర్తిత్వం చేశారని, ఈ యుద్ధాన్ని ఆయనే ఆపారని పాకిస్థాన్ తాజాగా ప్రకటించింది. అమెరికాతో తమ దేశ ఆర్థిక వాణిజ్య సంబంధాలు ఇక కొత్త మలుపు తీసుకుంటాయని పాకిస్థాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ శుక్రవారం నాడు ప్రకటించారు. ఆసిఫ్ మునీర్‌కు ట్రంప్ విందు ఇవ్వడాన్ని ఒక గొప్ప దౌత్యవిజయంగా, భారత్‌పై పైచేయి సాధించినట్లుగా పాకిస్థాన్ ఉద్ధృత ప్రచారం చేసుకోవడం ప్రారంభించింది. పాకిస్థాన్ వైపు నుండి యుద్ధాన్ని విరమింపజేయడంలో మునీర్ కీలకపాత్ర వహించారని పత్రికాగోష్ఠిలో ట్రంప్ ప్రశంసించడంతో ఈ పర్యటన ద్వారా పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని ఆ దేశ మీడియా సందడి చేస్తున్నది. పాకిస్థాన్ తీసుకున్న ఈ నిర్ణయంతో భారత్ దిగ్భ్రాంతికి గురైంది. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో ఉగ్రవాదుల దాడి, మే ఏడవ తేదీన భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ ఘట్టాల తర్వాత రెండు దేశాలమధ్య నాలుగురోజులు పరస్పర సైనిక దాడులు కొనసాగాయి. పాకిస్థాన్ చొరవచేసి ఫోన్‌కాల్ ద్వారా కాల్పుల విరమణ అవగాహన ప్రతిపాదన చేయడంవల్లనే మే 10వ తేదీన యుద్ధ విరమణ జరిగిందని, ఇందులో అమెరికా జోక్యంగానీ, మధ్యవర్తిత్వం గానీ లేదని నెలరోజులు ఆలస్యంగా మునీర్ పర్యటనకు ముందు ఫోన్ ద్వారా ట్రంప్‌కు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలియజేశారు. ఐనాగానీ ట్రంప్ తన వైఖరి మార్చుకోలేదు. మోదీ ఫోన్ కాల్ తర్వాత ఆసిఫ్ మునీర్‌కు విందు ఇచ్చి పెద్దపీట వేసి కూర్చోబెట్టారు. భారత్–పాకిస్థాన్ మధ్య యుద్ధ విరమణపై తలోరకంగా మాట్లాడి గందరగోళపరచిన ట్రంప్, చివరకు యుద్ధాన్ని తానే ఆపానన్న మాటకే కట్టుబడి, ''తన ప్రియ మిత్రుడు మోదీ''ని చిన్నచూపు చూసి పాకిస్థాన్ వైపు మొగ్గుచూపారు. ట్రంప్ పేరును నోబెల్ బహుమతికి ప్రతిపాదించడం భారత్‌పై పైచేయి సాధించడానికేననీ, మోదీని దూరంగా నెట్టి అమెరికాకు చేరువ కావడం ద్వారా వాణిజ్య ప్రయోజనాలు పొంది, కశ్మీరు సమస్యలో ట్రంప్ బలవంతపు జోక్యం ద్వారా తనకు అనుకూల పరిస్థితులు సాధించడానికి పాకిస్థాన్ వేసిన ఎత్తుగడ మోదీకి బాహాటంగా తెలిసివచ్చింది. ఉగ్రవాద నిర్మూలనలో పాకిస్థాన్‌ను వ్యూహాత్మక భాగస్వామిగా అభివర్ణించిన అమెరికా దక్షిణాసియా రాజకీయాల్లో అధికారికంగా తలదూర్చడానికి ఇదొక అవకాశంగా మారే ప్రమాదం ఉంది.

### ఎంతో చేశా ఐనాగానీ.. నాకు నోబెల్ శాంతి బహుమతి రాదు:ట్రంప్

''ప్రపంచంలో శాంతి సాధనకు ఎంతో కృషి చేశా, ఇంత చేసినాగానీ తనకు నోబెల్ శాంతి బహుమతి వచ్చే అవకాశం లేదు'' అని డోనాల్డ్ ట్రంప్ నిరాశ వ్యక్తం చేశారు. వాషింగ్టన్‌లో మూడు రోజుల చర్చల తర్వాత చరిత్రాత్మకమైన శాంతి ఒప్పందానికి అంగీకరించినట్లు రువాండా–డి.ఆర్.కాంగో బుధవారంనాడు ప్రకటించాయి. వచ్చే శుక్రవారం ఒప్పందంపై సంతకాలు చేస్తామని రెండు దేశాలూ ప్రకటించాయి తర్వాత ట్రంప్ కూడా ఈ ఒప్పందం జరిగిందని ఖరారు చేస్తూ నోబెల్ గురించి పైవిధంగా వ్యాఖ్యానించారు. ట్రంప్‌కు నోబెల్ శాంతి బహుమతి ఇవ్వాలని పాకిస్థాన్ చేసిన ప్రతిపాదన తర్వాత తన ట్రూత్ సోషల్ మీడియా ద్వారా ట్రంప్ చేసిన వ్యాఖ్యలు వైరల్ అయ్యాయి. ''ఆఫ్రికాఖండానికి, ప్రపంచానికి ఇది గొప్ప సుదినం, దశాబ్దాలనాటి హింస తర్వాత తూర్పు డి.ఆర్.కాంగోలో ఇదో మైలురాయి ఘట్టం'' అని ఎంతో ఉత్సాహంతో ట్రంప్ ప్రకటించారు. భారత్–పాకిస్థాన్ మధ్య యుద్ధ నివారణకు మధ్యవర్తిత్వం చేశాను, సెర్బియా–కొసావో దేశాలమధ్య యుద్ధం నివారించాను, ఈజిప్టు–ఇథియోపియా మధ్య శాంతిని నిలబెట్టేందుకు కృషి చేశా, అబ్రహం ఒప్పందాలు కుదిరేందుకు కృషి చేశా,ఇజ్రాయెల్–అరబ్ దేశాలమధ్య సాధారణ పరిస్థితులు నెలకునేందుకు వరుసగా అనేక ఒప్పందాలకు కృషి చేశా, రష్యా–ఉక్రేన్ మధ్య శాంతి సాధనకోసం ఎన్నో ప్రయత్నాలు చేస్తూ కష్టపడుతున్నా, ఇప్పుడు రువాండా–డి.ఆర్.కాంగో మధ్య హింసాకాండ నివారణకు ఒప్పందం సాధించా, ఎన్ని మంచి పనులు చేసినాగానీ నార్వే దేశానికి చెందిన నోబెల్ శాంతి బహుమతి కమిటీ నా మధ్యవర్తిత్వ పాత్రను నిర్లక్ష్యం చేస్తున్నది'' అని ట్రంప్ ట్రూత్ సోషల్ మీడియాలో నిరాశ వ్యక్తం చేశారు.

## అణుపరీక్షవల్లే ఇరాన్‌లో భూకంపం?

టెహ్రాన్ : ఇజ్రాయెల్‌తో తీవ్ర యుద్ధం జరుగుతున్న సమయంలో ఇరాన్‌లో భూకంపం సంభవించింది. రెక్టార్ స్కేలుపై ఈ తీవ్రత 5.1 శాతంగా నమోదైంది. యుద్ధంలో ఇరాన్ కొంత వెనకబడినట్లు కనిపిస్తున్న తరుణంలో బహుశా అణుపరీక్ష చేయడం వల్లనే భూకంపం సంభవించిందన్న వార్తలకు ఊతం వచ్చింది. ప్రత్యేకం గా చెప్పుకోవాల్సిన విషయం ఏమిటంటే ఇరాన్ అణుకేంద్రానికి సమీపంలోనే 10కి.మీ లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. సెమ్నన్‌కు నైరుతీదిక్కున 27 కి.మీ దూరంలో ఈ శుక్రవారంనాడు శక్తిమంతమైన భూకంపం సంభవించిందని తస్నిమ్ వార్తాసంస్థ శనివారంనాడు ప్రకటించింది. ఇరాన్ అంతరిక్ష, క్షిపణి కేంద్రాలున్న నగరానికి సమీపంలోనే ఈ భూకంపం సంభవించింది. ఈ సెమ్నన్ స్పేస్ సెంటర్,సెమ్నన్ క్షిపణి కేంద్రాలు ఇరాన్ సైన్యం అధీనంలోనే ఉన్నాయి.

## ఇస్తాంబుల్ ఒఐసి కౌన్సిల్‌లో ఇరాన్ సమస్యపై చర్చ



**ఇస్తాంబుల్:** ఇజ్రాయెల్ దురాక్రమణను అడ్డుకునేందుకు ఇరాన్ తన దౌత్యపరమైన కృషిని ముమ్మరం చేసింది. ఇందులోభాగంగా ఆర్గనైజేషన్ ఆఫ్ ఇస్లామిక్ కో–ఆపరేషన్ (ఓఐసి) దేశాల సభ్యులతో చర్చలు జరిపేందుకు ఇరాన్ విదేశాంగమంత్రి అబ్బాస్ అరాఘ్చి శనివారం ఉదయం ఇస్తాంబుల్ చేరుకున్నారు. ఆర్గనైజేషన్ ఆఫ్ ఇస్లామిక్ కో–ఆపరేషన్ కౌన్సిల్ 51వ సమావేశంలో ఆయన పాల్గొంటారు. సభ్యదేశాల ప్రతినిధులతో ఈ సందర్భంగా ఇజ్రాయెల్ సృష్టించిన సమస్యపై సమావేశాలు జరుపుతారు.ఐఓసి దేశాల అభిప్రాయాలను ఇరాన్‌కు అనుకూంబగా కూడగడతామని, వారి సహకారంతో ఒక ఉమ్మడి ప్రకటన చేసేందుకు ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. ఈ ఐఓసి సమావేశంలో దాదాపు 1,000 మంది సభ్యులు పాల్గొంటారు. ఇదిలా ఉండగా దుబాయ్‌లోని స్కై న్యూస్ అరేబియాకు రష్యా అధ్యక్షుడు పుతిన్ ఇంటర్వ్యూ ఇస్తూ, శాంతియుత ప్రయోజనాలకోసం అణుశుద్ధి కార్యక్రమాన్ని నిర్వహించే హక్కు అధికారం ఇరాన్‌కు ఉన్నాయని స్పష్టం చేశారు. శాంతియుతంగా అణుకార్యక్రమం చేపట్టడానికి అవసరమైన సహాయ సహకారాలు ఇరాన్‌నకు అందించేందుకు రష్యా సిద్ధంగా ఉందని ఆయన చెప్పారు.

### ఇరాన్‌లో 22 మంది ఇజ్రాయెల్ గూఢచారుల అరెస్టు

గూఢచర్యానికి పాల్పడ్డారన్న నేరంపై 22 మంది ఇజ్రాయెలీ పౌరులను ఇరాన్ అరెస్టు చేసింది. జూన్ 13న ఇరాన్‌పై ఇజ్రాయెల్ యుద్ధం ప్రారంభించినప్పటినుండీ ఎనిమిది రోజులలో 22 మందిని అరెస్టు చేసినట్లు ఇరాన్ ప్రభుత్వం ప్రకటించింది. ప్రజాభిప్రాయాన్ని చిన్నాభిన్నం చేసి నేరాలు చేస్తున్న యూదు ప్రభుత్వానికి అనుకూలంగా అభిప్రాయం కూడగట్టేందుకు, ప్రచారం చేసేందుకు వీలుగా వీరంతా ఇరాన్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని ఖూమ్ రాష్ట్ర ఇంటిలిజన్స్ ఉన్నతాధికారిని ఉటంకిస్తూ ఫార్స్ న్యూస్ ఈ విషయం వెల్లడించింది. ఇజ్రాయెల్ యుద్ధం ప్రారంభించిన మరునాడే రెండేళ్ళ క్రితం అరెస్టు చేసిన ఒక ఇజ్రాయెల్ గూఢచారిని ఇరాన్ ఉరితీసింది.

## ఖమేనీ కొడుకు వారసుడు కాదా!

### ముగ్గురు మతాధికారులే కీలకం

**టెహ్రాన్:**అమెరికా–ఇజ్రాయెల్ బెదిరింపులతో బంకరులో తలదాచుకున్న ఇరాన్ సర్వాధినేత అయొతుల్లా అలీ ఖమేనీ తన వారసులుగా ముగ్గురు మతాధికారులను ఎంపక చేశారని న్యూయార్క్ టైమ్స్ పత్రిక శనివారం వెల్లడించింది. ఒకవేళ ఖమేనీ మరణిస్తే ఆయన వారసుడుగా బాధ్యతలు చేపట్టాల్సిన ఖమేనీ రెండవ కుమారుడు మొజ్తాబా ఖమేనీ పేరు మాత్రం ఎంపిక చేసిన ఆ జాబితాలో లేదు. ఆ ముగ్గురు మతాధికారులనే తన తదుపరి సర్వోన్నత నాయకులుగా ఆయన ఎంపిక చేశారు. తాను మరణిస్తే ఇరాన్‌ను పరిపాలించేందుకు తన కుమారుడు మొజ్తాబాకు శిక్షణ ఇస్తూ ఆయనను తీర్చిదిద్దుతున్నారని ఇప్పటివరకూ అనేక వార్తలు వెలువడ్డాయి. 85 ఏళ్ళ వయసుగల ఖమేనీ కోమాలో ఉన్నారని, పదవి నుండి వైదొలగేందుకు సిద్ధంగా ఉన్నారని వార్తలు వచ్చాయి. ఆయన కుమారుడు మొజ్తాబ్ వయసు 55 సంవ్సరాలు. గత ఏడాది సెప్టెంబరు 26న 60 మంది అసెంబ్లీ నిపుణులైన సభ్యులతో రహస్య సమావేశం నిర్వహించారని పత్రిక తెలిపింది. రాబోయే కాలంలో ఇరాన్ సుప్రీం లీడర్ ను ఎంపిక చేయాలని ఆ సమావేశంలో ఖమేనీ కోరారు. మొజ్తాబా ఖమేనీనే వారసుడుగా ఆనాడు ఎంపిక చేశారు. 1969లో జన్మించిన మొజ్తాబా ఖమేనీ ఇస్లాం మతసిద్ధాంత నిపుణుడు. 1987 నుండీ ఐఆర్‌జిసిలో పనిచేస్తున్నాడు. ఇరాన్ అసెంబ్లీ మాజీ స్పీకర్ ఘొలాం అలీ హద్దాద్ ఆదెల్ కుమార్తెను ఆయన వివాహం చేసుకున్నారు.

## శరణార్థుల సంక్షోభం రాకుండా చూడండి

### ఐక్యరాజ్యసమితి విజ్ఞప్తి

**జెనీవా:** ఇరాన్‌పై జరుగుతున్న తీవ్ర యుద్ధం కారణంగా శరణార్థుల సంక్షోభం తలెత్తకుండా చూడాలని ఐక్యరాజ్యసమితి శరణార్థుల ఏజెన్సీ హైకమీషనర్ ఫిలిప్పో గ్రాండీ అన్నారు. ఇరాన్‌పై యుద్ధంలో ఇజ్రాయెల్ ఇప్పటివరకూ పైచేయి సాధిస్తున్నట్లు కనిపిస్తోందని, కానీ ఒకసారి శరణార్థుల సమస్య ప్రారంభమైతే అంతసులభంగా ఈ సమస్యను పరిష్కరించడం సాధ్యం కాదనీ ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గడచిన తొమ్మిదిరోజులుగా జరుగుతున్న యుద్ధం వల్ల ఇరాన్–ఇజ్రాయెల్ రెండు దేశాలలోనూ పౌరులు తీవ్ర ఆందోళనకు, అలజడికి గురవుతున్నారని ఆయన అన్నారు. ఇప్పటికే ప్రజలు సందిగ్ధంలో పడ్డారని, ఒకసారి వలసల వరద మొదలైతే ప్రమాదం ముంచుకొచ్చినట్లేనని, అలాంటి పరిస్థితులు రాకుండా చూడాలని కోరారు. ఇప్పటికే టెహ్రాన్‌లోని ప్రజలు పొరుగు దేశాలకు వెళ్ళడం ప్రారంభించారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. బ్రిటన్, అమెరికా, భారత్, పాకిస్థాన్ వంటి అనేక దేశాలు ఇరాన్, ఇజ్రాయెల్ నుండి తమ తమ ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాయి. దౌత్య కార్యాలలలో సిబ్బందిని కూడా వెనక్కు పిలిపించే పనిలో నిమగ్నమయ్యాయి.

---

## 10 లక్షల దరఖాస్తులు

(మొదటి పేజీ తరువాయి)

తర్వాత ఈ వ్యవస్థలో స్పష్టమైన మార్పు కనిపిస్తోందన్నారు. రెవెన్యూ వ్యవస్థలో భూ సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన రెవెన్యూ సదస్సులు ముగిసిన నేపథ్యంలో శనివార మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఎంతో గొప్పగా 2020లో తీసుకువచ్చిన ఆర్‌ఓఆర్ చట్టాన్ని తిరగరాసి పారదర్శక పాలనకు పెద్దపీట వేస్తూ రైతులు కష్టాలు తీర్చడమే ధ్యేయంగా భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని తెలిపారు. ధరణి కారణంగా గడిచిన పదేళ్లలో రైతన్నలు ఎదుర్కోను భూ సమస్యలను పరిష్కరించే దిశంగా ఇటీవల నిర్వహించిన రెవెన్యూ సదస్సులే ఇందుకు ప్రత్యక్ష నిదర్శనమన్నారు. మూడు దశల్లో దాదాపు 10లక్షలకు పైగా భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. భూ భారతి చట్టంలో అమల్లో భాగంగా మొదటి దశలో ఏప్రిల్ 17 నుంచి 30వ తేదీ వరకు 4మండలాల్లో నిర్వహించిన 72 రెవెన్యూ సదస్సుల్లో 12వేల దరఖాస్తులు , తర్వాత రెండవ దశలో మే 5వ తేదీ నుంచి 28 మండలాల్లో నిర్వహించిన 414 సదస్సుల్లో 46 వేల దరఖాస్తులు రాగా సాదా బైనామాల అంశం మినహా సుమారు 60 శాతంపైగా సమస్యలకు పరిష్కారం చూపడం జరిగిందన్నారు. ఈనెల 3వ తేదీ నుంచి 20వ తేదీ వరకు 561 మండలాల్లో 10,239 గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహించామని ఈ సదస్సుల్లో భూ సమస్యలకు సంబంధించి 8 లక్షల దరఖాస్తులు వచ్చాయని మొత్తంగా మూడు విడతల్లో 593 మండలాల్లో 10,725 రెవెన్యూ సదస్సులు నిర్వహించామని, ఇందులో 8.58 లక్షల దరఖాస్తులు వచ్చాయని వివరించారు. అత్యధికంగా ఖమ్మం జిల్లాలో 67వేలు, భద్రాద్రి కొత్తగూడెం 61వేలు, వరంగల్ 54 వేలు, యశంకర్ భూపాలపల్లి 48వేలు, నల్గొండ 42 వేల దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. రెవెన్యూ సదస్సులకు ముందురోజే ఆయా గ్రామాల్లో రైతులకు ఉచితంగా దరఖాస్తులను ఇవ్వడం జరిగిందని ఎంఆర్ఒ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక రెవెన్యూ బృందాల అధికారులే ప్రజల వద్దకు వచ్చి ఎలాంటి రుసుము లేకుండా దరఖాస్తులను స్వీకరించారని తెలిపారు. స్వీకరించిన వాటికి రశీదులను అందజేయడం జరిగిందన్నారు. వచ్చిన దరఖాస్తుల్లో ఇప్పటివరకు 3.27 లక్షల దరఖాస్తులను ఆన్‌లైన్ నమోదు చేయడం జరిగిందని, మిగిలిన వాటిని కూడా త్వరితగతిన నమోదు చేయాలని అధికారులకు సూచించారు.

## కేంద్రం ధ్వంసం

(మొదటి పేజీ తరువాయి)

ముగ్గురు ఇరానియన్ కమాండర్లు హతులయ్యారు. ఖొర్రామాబాద్‌లో ఐదుగురు ఐఆర్‌జిసి సభ్యులు మరణించినట్లు ఇరాన్ ధృవీకరించింది. ఇస్ఫహాన్ పర్వతాల సమీపంలో తెల్లారకముందే పేలుళ్ళు, భారీ పొగలు అలముకున్నాయి. ఈ అణుపరిశోధనా కేంద్రంపై దాడి ఇది రెండోసారి. 2023లో జరిగిన హమాస్ దాడుల్లో 1200 మంది ఇజ్రాయెలీ ప్రజలను కాల్చిచంపి 250 మందిని కిడ్నాప్ చేసి తీసుకుపోయేందుకు ప్రణాళిక రచించిన ఐఆర్‌జిసిలో కుడ్స్‌ఫోర్స్‌కు చెందిన పాలస్తినా దళాల ప్రధానాధిపతి సయీద్ ఇజాదీ ఇంత యుద్ధం జరగడానికి కారకుడయ్యాడని, అతగాడే హమాస్‌ను ముందుకు నడిపించాడని ఇజ్రాయెల్ రక్షణ బలగాల చీఫ్ ఆఫ్ స్టాఫ్ లెఫ్టినెంట్ ఇయాల్ జమీర్ చెప్పారు. ''ఇది ఇజ్రాయెల్ ఇంటిలిజెన్స్ నిఘాతోపాటు వైమానికదళం సాధించిన కార్యసాధక విజయం'' అని చెప్పారు. వేలాదిమంది ఇజ్రాయెలీ ప్రజలను చంపిన రక్తం మరకలతో హతుడైన సయీద్ ఇజాదీ చేతులు తడిపోయాయని ఆయన అన్నారు. అదేవిధంగా శనివారంనాడు ఇరాన్ వైమానిక కేంద్రాలపై దాడులు చేశామని, వాటి క్షిపణి ప్రయోగ ప్రమాదాన్ని తగ్గించామన్నారు. మరో వైపు ఇజ్రాయెల్‌పై ఆత్మాహుతి డ్రోన్లు, క్షిపణులతో ఇరాన్ దాడులు చేసింది. నిర్దేశిత లక్ష్యాలను ఎంచుకుని గురిచూసి క్షిపణులను ప్రయోగించింది. ఈ యుద్ధంలో ఇరాన్‌కే ఎక్కువ జననష్టం జరిగింది. ఇప్పటివరకూ 657 మంది ఇరానియన్లు మరణించారు. మరో 2000 మంది గాయపడ్డారు. ఇరాన్ చేసిన దాడుల్లో 24 మంది ఇజ్రాయెలీ ప్రజలు ఇంతవరకూ మరణించారు. 50 ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు ఇరాన్ గగనతలాన్ని ఉల్లంఘించి ఆ దేశంలోకి ప్రవేశించాయి. దురాక్రమణ చర్యలు ఆపితేనే అణుచర్యలకు తాము సుముఖత వ్యక్తం చేస్తామని ఇరాన్ సంకేతాలు ఇచ్చింది.

## రైతు భరోసా

(మొదటి పేజీ తరువాయి)

రైతుల ముందుకు రావడానికి కూడా వారిమొహం చెల్లవన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఎకరాలతో సంబంధం లేకుండా పండించే ప్రతి గుంటకు రైతుభరోసా సహాయాన్ని వర్తింప చేయడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఖర్చు చేసే ప్రతి పైసా సద్వినియోగం చేయాలన్నది తమ ప్రభుత్వ ఆలోచన అని, ఈ కార్యక్రమాన్ని మంచి ఆలోచన తో ముందుకు తీసుకెళ్తుంటే ప్రతిపక్షాలు గొంతు చించుకోవడం వారి విజ్ఞతకే వ దిలేస్తున్నా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేసిన రైతు బంధు నిధులను విడుదల చేసిన వివరాలను మంత్రి మీడియాకు వెల్లడించారు.

### గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం హయాంలో విడుదలైన రైతు బంధు వివరాలు

| సంవత్సరం | విడుదల నిధులు (కోట్లలో) | ప్రారంభ తేది | పూరైన తేది | తీసుకున్న సమయం (నెలలలో) |
|---|---|---|---|---|
| 2018 | రూ.5237.56 | మే 10 | సెప్టెంబర్ 15 | 4 నెలల 5 రోజులు |
| 2019 | రూ.6125.54 | జూన్ 4 | అక్టోబర్ 14 | 4 నెలల 10 రోజులు |
| 2020 | రూ.7288.70 | జూన్ 22 | డిసెంబర్ 8 | 5 నెలల 16 రోజులు |
| 2022 | రూ.7434.67 | జూన్ 28 | సెప్టెంబర్ | 2 నెలల 8 రోజులు |
| 2023 | రూ.7624.75 | జూన్ 26 | అక్టోబర్ 12 | 3 నెలల 20 రోజులు |

## ఆరోగ్యవంతమైన జీవనానికి యోగా

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. రాష్ట్ర ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజ నరసింహ మాట్లాడుతూ యోగా ప్రపంచానికి భారతదేశం ఇచ్చిన బహుమతి అని, 'యోగా కేవలం వ్యాయామం కాదు, ఇది శరీరం, మనస్సు మరియు ఆత్మను ఏకం చేస్తుందని, ఆరోగ్య సమస్యలకు ఇది ఉత్తమ పరిష్కారం' అని అన్నారు. యోగా చేయడానికి దృఢ సంకల్పం మరియు మంచి గురువు అవసరమని, యోగ సాధన ద్వారా తమ ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవడం తోపాటు ప్రతి ఒక్కరు దినచర్యలో భాగంగా యోగాను అలవాటు చేసుకోవాలని అన్నారు. క్రీడలు, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ ప్రపంచ దేశాలకు యోగాను పరిచయం చేసిన గడ్డ మన దేశమని, యోగాను అన్ని దేశాలకు చాటి చెప్పి వైద్యులకు పని లేకుండా ఆరోగ్యవంతులను కాపాడే సాధనమని అన్నారు. ప్రతిరోజు యోగ చేయడం ద్వారా మానసిక ఉల్లాసంతోపాటు చురుకుగా పని చేస్తారని, అదేవిధంగా యోగ ఎలాంటి వ్యాధులనైన నయం చేసే సాధనమని అన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ఎం తో ప్రాముఖ్యత అలవర్చుకోవాలని అన్నారు. జబ్బు వస్తే ఎంతో ఖర్చు పెడతారని దానికి ముందే ఆరోగ్యంగా ఉండడానికి యోగా లాంటి అలవాట్లను పా టించినట్లయితే అందరూ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎంఎల్‌సి ఏవిఎన్ రెడ్డి, ఆరోగ్యశాఖ సెక్రటరీ క్రిస్టినాజో చొంగత్, స్పోర్ట్స్ చైర్మన్ శివసేనారెడ్డి, ఆయుష్ డైరెక్టర్ శ్రీకాంత్ బాబు, జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, జిహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్. వి. కర్ణన్, యువతి యువకులు, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## మౌనం..దౌత్య వైఫల్యమే

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వంపై విమర్శనాస్త్రాలు సంధించారు. అంతులేని యుద్ధాలకు వ్యతిరేకంగా అమెరికా గొంతు విప్పిన తర్వాత, పశ్చిమాసియాలో విధ్వంసకమార్గా న్ని అనుసరిస్తున్నందుకు డొనాల్డ్ ట్రంప్‌ను కూడా సోనియాగాంధీ ఆ వ్యా సంలో విమర్శించారు. గాజాలో జరిగిన విధ్వంసం, ఇరాన్‌లో ఎలాంటి రెచ్చగొట్టబడని ఉద్రిక్తతపై న్యూఢిల్లీ మౌనం వహించడం భారత దేశ నైతిక, దౌత్యపరమైన సంప్రదాయాలను కలవరపెడుతోందన్నారు. అలాంటి మౌ నం కేవలం నష్టం మాత్రమే కాదని, విలువల త్యజింపును కూడా సూచిస్తుందని కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ 'ది హిందూ'లో తన ఆర్టికల్‌లో తూ ర్పారబట్టారు.'ఇది ఇప్పటికీ ఇంకా ఆలస్యం కాలేదు. పశ్చిమాసియాలో చర్చలు పునఃప్రారంభమయ్యేలా భారతదేశం స్పష్టంగా మాట్లాడి బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. ఉద్రిక్తతలను తగ్గించడానికి అందుబాటులో ఉన్న ప్రతీ దౌత్యపరమైన మార్గాన్ని ఉపయోగించాలి' అని సోనియాగాంధీ నొక్కిచెప్పారు. రెండు దేశాల మధ్య యుద్ధాలు సంభవించి ప్రశాంతవాతావరణానికి భంగం వాటిల్లి మానవతా విలువలు నశిస్తున్న నేపథ్యంలో సంప్రదాయంగా భారతదేశం అనుసరిస్తున్న విధానాలను నరేంద్రమోదీ ప్రభు త్వం పూర్తిగా విడనాడిందని ఆమె ధ్వజమెత్తారు. 2025 జూన్ 13న ఇజ్రాయెల్ ఇరాన్ దేశ సార్వభౌమాధికారంపై, చట్టవిరుద్ధమైన దాడిని ప్రారంభించడం వల్ల కలిగే ప్రమాదకరమైన పరిణామాలను మరోసారి ప్రపంచం చూసిందని సోనియాగాంధీ వ్యాఖ్యానించారు.ఇరాన్ గడ్డను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ బాంబుల వర్షాన్ని కురిపించడాన్ని భారత జాతీయ కాంగ్రె స్ ఖండిస్తోందని సోనియాగాంధీ చెప్పారు. ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు నేతృత్వంలోని ఇజ్రాయెల్ నాయకత్వం శాంతిని దెబ్బతీసేందుకు, ఉగ్రవాదాన్ని పెంపొందించేందుకు చాలా కాలంగా ఒక దురదృష్టకర చరిత్రను కలిగిఉందని ఆమె ఆరోపించారు. ఆ రికార్డును బట్టి చూస్తే నెతన్యా హు యుద్ధాన్ని తీవ్రతరం చేస్తారనడంలో ఆశ్చర్యమేమీలేదని స్పష్టంచేశారు. బలవంతంగా లేదా అబద్ధాలతో కాకుండా వాస్తవాలపై ఆధారపడిన దౌత్యం ద్వారా నడిచే నాయకత్వాన్ని ప్రపంచం కోరుకుంటోందని, అది అవసరమ ని సోనియాగాంధీ తెలిపారు. 2023,అక్టోబర్ 7న హమాస్‌పై అత్యంత భ యానకమైన, ఆమోదయోగ్యం కాని దాడులను కొనసాగించడాన్ని భారత జాతీయ కాంగ్రెస్ నిర్ద్వందంగా ఖండించిందని కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ తెలిపారు.ఇజ్రాయెల్ విధ్వంసం, అసమాన ప్రతిస్పందనపై మేం ఇక మౌనం వహించదల్చుకోలేదని సోనియాగాంధీ స్పష్టం చేశారు.ఇజ్రాయెల్ యుద్ధ విధ్వంసంలో 55,000 మందికిపైగా పాలస్తీనియన్లు ప్రాణాలను కో ల్పోయారు. మొత్తం కుటుంబాలు, పరిసర ప్రాంతాలు, ఆసుపత్రులు అన్నీ నిర్మూలించబడ్డాయి. గాజా కరువు అంచున ఉన్నది. అక్కడి పౌరసమాజం మాటల్లో చెప్పలేనన్ని కష్టాలను అనుభవిస్తున్నారని సోనియాగాంధీ ఆవేదన వ్యక్తం చేశారు.

## 9 ఎకరాల వరకు రైతు భరోసా పూర్తి

### 6 రోజుల్లోనే అన్నదాతల ఖాతాల్లో రూ.7770.83 కోట్లు

**ప్రజాపక్షం /హైదరాబాద్ :** రైతు భరోసా నిధుల పంపిణీలో ప్రభుత్వం మరింత వేగం పెంచింది. శనివారం 8 నుంచి 9 ఎకరాల వరకు రైతు భరోసా నిధులను రైతన్నల ఖాతాలో వేశారు. ఇందులో భాగంగా 8 ఎకరాలకు వరకు గాను 67,372 మంది రైతులకు సంబంధించి 5.93 లక్షల ఎకరాలకు గాను 265.91 కోట్లు, అదేవిధంగా 9 ఎకరాలకు గాను 39,164 మంది రైతులకు సంబంధించి 3.23లక్షల ఎకరాలను గాను 194.32 కోట్లు మొత్తం రూ.460.23 కోట్లను అన్నదాతల ఖాతాల్లో ప్రభుత్వం జమచేసింది. ఇప్పటీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం 66.19 లక్షల మంది రైతులకు సంబంధించి 126.28లక్షల ఎకరాలకు గాను రూ.7770.83 కోట్లును రైతుల ఖాతాల్లో వేసింది.

## దొంగలకు కెటిఆర్, హరీష్‌రావు మద్దతు

### కాంగ్రెస్ ఎంఎల్‌సి బల్మూరి వెంకట్

**ప్రజాపక్షం / హైదరాబాద్:** డబ్బుల దందా కేసులో హుజురాబాద్ ఎంఎల్‌ఎ పాడి కౌశిక్ రెడ్డి అరెస్టను మాజీ మంత్రులు కెటిఆర్, హరీష్‌రావ్ ఖండించడం సిగ్గుచేటని కాంగ్రెస్ ఎంఎల్‌సి బల్మూరి వెంకట్ అన్నారు. ఒక్క దొంగకు కెటిఆర్, హరీష్‌రావు సపోర్ట్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌశిక్ రెడ్డి ఏమైనా ప్రజా సమస్యలపై ఉద్యమం చేసారా అని ప్రశ్నించారు. గాంధీభవన్‌లో శనివారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్రషర్ వ్యాపారస్తులను పైసల కోసం బ్లాక్ మెయిల్ చేస్తే పోలీసులు అరెస్ట్ చేశారని, క్రషర్ వ్యాపారస్తులు కేసు పెట్టిన అనంతరం గుండెడు గ్రామ ప్రజలకు రూ.10 లక్షల చెక్కు గుడి కోసం ఇచ్చారన్నారు. కౌశిక్‌రెడ్డిది బ్లాక్ మెయిల్ చరిత్ర అని, ఉద్యోగాలు ఇప్పిస్తానని కౌశిక్ రెడ్డి పైసలు తీసుకున్నారని, ఫోన్ ట్యాపింగ్‌లో ఎలా అయితే దొంగలను ఇతర దేశాలకు పంపినట్టు కౌశిక్‌రెడ్డిని కూడా దేశం దాటించాలని చూసారని ఆరోపించారు. దొంగలకు కెటిఆర్, హరీష్‌రావు మద్దతు ఇవ్వవద్దని, వారు చేసిన దొంగతనాలు బయట పడతాయని బావ బామ్మర్ధులు బనకచర్ల విషయంలో ముందు మాట్లాడుతున్నారన్నారు.

## ఈ నెల 27న కెఆర్‌ఎంబి ప్రత్యేక సమావేశం

**ప్రజాపక్షం /హైదరాబాద్ :** కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కెఆర్‌ఎంబి) ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయనుంది. ఈ నెల 27న హైదరాబాద్ జలసౌధ ప్రాంగణంలోని కేఆర్‌ఎంబీ కార్యాలయంలో బోర్డు సభ్యులతో ఉదయం 11 గంటలకు ఈ జరగనున్న ఈ సమావేశంలో బోర్డులో పని చేస్తున్న ఇంజనీర్లు, ఉద్యోగులకు గతంలో ఇచ్చిన ప్రోత్సహకాలకు సంబంధించిన అంశంపై హైకోర్టు ఇచ్చిన తీర్పుపై చర్చించనున్నారు. ఉద్యోగుల ఇన్సెంటివ్ రద్దు చేయడంతోపాటు రికవరీ చేయాలని కృష్ణా నదీ యాజమాన్య బోర్డు తీసుకుంది. ఈ దీంతో నిర్ణయాన్ని సవాల్ చేస్తూ బోర్డు ఉద్యోగులు గతంలో హైకోర్టును ఆశ్రయించడంతో బోర్డు తీసుకున్న నిర్ణయాన్ని 2023లో హైకోర్టు నిలిపివేస్తూ ఉత్తర్వులను జారీ చేసింది. ఇదే క్రమంలో డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై చర్చించేందుకు 20వ ప్రత్యేక సమావేశాన్ని కెఆర్‌ఎంబి ఏర్పాటు చేస్తోంది.

## తక్షణం అఖిలపక్షం

(మొదటి పేజీ తరువాయి)

జలవనరులు పెరగడంతో పాటు ఎల్లంపల్లి ప్రాజెక్టులోని నీటిని మళ్ళించడానికి తక్కువ ఖర్చుతో పథకం పూర్తవుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను భారత కమ్యూనిస్టు పార్టీ ఎప్పటికప్పుడు ప్రజాపోరాటాల ద్వారా ఎండగడుతామని స్పష్టం చేశారు. ఒక వైపు కేంద్రంలోని మోడీ సర్కార్ అధికారం ఉందని ఇష్టానుసారం ప్రవర్తిస్తు ప్రజావ్యతిరేక పాలన సాగిస్తుందని , ఇటు రా ష్ట్రంలో కూడా రేవంత్ సర్కార్ చేపట్టే ప్రజావ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతామన్నారు. బిజెపి భావజాలంతో కమ్యూనిస్టులు ఉండకూడదని ఎత్తులు వేస్తుందని ఇటీవల మావోయిస్టులను ఏరివేత పేరుతో కాల్చి చంపడం సరికాదని ప్రశ్నించే వారంటే సహించడం లేదని ఆరోపించారు. మావోయిస్టులను శాంతిచర్చల పేరిట మార్చాలి గానీ బాసిస్టు భావజాలంతో చంపడం సరికాదన్నారు. ప్రపంచంలో మూడవ ఆర్థిక దేశంగా ఎదిగినట్లు చెప్పుకుంటున్న మోదీ సర్కార్ అన్నింటా వెనుకబడి ఉందని గమనించాలని ఆకలి చావులు, వైద్య విద్య రంగంలో ఇంకా అనేక విధానాలుగా వెనుకబడటంతో పాటు అప్పులు పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో కగాన్ ఆపరేషన్ పేరుతో కేంద్రం చేపట్టిన మావోయిస్టు ఏరివేతకు కేంద్రంకు రాష్ట్రం జాయింట్ ఆపరేషన్‌లో పాల్గోనడంను సిపిఐ వ్యతిరేకిస్తుందన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు కలవేన శంకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వాసిరెడ్డి సీతారామయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల దాసు, పట్టణ కార్యదర్శి కలీందర్ ఆలీఖాన్, ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి లింగం రవి తదితరులు పాల్గొన్నారు.



# జనరల్
STATE & REGIONAL NEWS

## బాబుతో చర్చలంటే..బిఆర్ఎస్ నేతలకు ఉలుకెందుకు?

తెలంగాణ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



ప్రజాపక్షం/హైదరాబాద్: సాగునీటి ప్రాజెక్టుల విషయంలో తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణ కోసం ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబుతో చర్చలు జరుపుతామని తెలంగాణ ప్రభుత్వం ప్రకటిస్తే బిఆర్ఎస్ నాయకులు ఎందుకంత ఉలికి పడుతున్నారని తెలంగాణ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రశ్నించారు. బనకచర్ల విషయంలో గత పాలకులు కెసిఆర్, హరీశ్‌రావుదే పూర్తి బాధ్యత అని, గతంలో అప్పటి సిఎం జగన్‌తో రహస్య మంతనాలు జరిపి, వారే స్వయంగా అన్ని ద్వారాలు తెరిచారని ఆయన విమర్శించారు. అసెంబ్లీ ప్రాంగణంలోని సిఎల్‌పి కార్యాలయంలో శనివారం జరిగిన మీడియా సమావేశంలో ఆది మాట్లాడారు. 'బనకచర్ల విషయంలో ఇప్పుడు మాట్లాడుతున్న బిఆర్ఎస్ నేతలు, అప్పుడు అధికారంలో ఉన్నది మీరే కదా? కెసిఆర్, హరీశ్ రావు అప్పట్లో జగన్‌తో చర్చలు జరపలేదా? అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ నేతలు ఉద్దేశపూర్వకంగా ఈ అంశాన్ని ముందుకు తెస్తున్నారన్నారు.

### న్యాయవాదుల సంక్షేమం, రక్షణ చట్టం కోసం

# సంఘటితంగా ముందుకు సాగుదాం

ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మగాని ప్రభాకర్ పిలుపు



ప్రజాపక్షం/హైదరాబాద్ : భారత రాజ్యాంగం మౌలిక లక్ష్యాలైన ప్రజాస్వామ్యం,లౌకికవాదం, సామాజిక న్యాయం, న్యాయవాదుల సంక్షేమం, రక్షణ చట్టం కోసం సంఘటితంగా ముందుకు సాగాలని ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మగాని ప్రభాకర్ పిలుపు నిచ్చారు. హైదరాబాద్ శనివారం ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ రాష్ట్ర సమితి సమావేశాలు బొమ్మగాని ప్రభాకర్ అధ్యక్షతన శనివారం జరిగాయి. ఈ సందర్భంగా ప్రభుత్వం న్యాయవాదులకు కార్పస్ ఫండ్ ఇవ్వాలని, కోర్టు స్టాంపు డ్యూటీలో ఒక శాతం నిధి బార్ కౌన్సిల్ కు ఇవ్వాలని న్యాయస్థానంల మౌలిక వసతులకు నిధులు కేటాయించాలి. హైకోర్టు తో సహా అన్ని న్యాయస్థానాలలో కాలిన భర్తీ చేయాలని సమావేశం ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసింది. అంతకు ముందు ఐఎల్ఓ ప్రధాన కార్యదర్శి బొమ్మగాని ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బార్ కౌన్సిల్‌కు నిధులు సమకూర్చడం ద్వారా సంక్షేమ నిధిని రూ. 100కోట్లకు పెంచడం, సీనియర్ న్యాయవాదులకు పెన్షన్, జూనియర్ న్యాయవాదులకు నెలకు రూ.10వేల స్టైఫండ్ సహా అర్హులైన వారందరికీ ఇళ్లను కేటాయింపు చేయాలని కోరారు. ఈసమావేశంలో రాష్ట్ర బార్ కౌన్సిల్ నెంబర్ దుస్స జనార్దన్, భీమనాద్ శ్రీనివాస్, వై ఉదయ భాస్కర్, మల్లెపల్లి ఆదిరెడ్డి, బొమ్మగాని శ్రీనివాస్, ఎస్.కె లతీఫ్, సికింద్రాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గుర్రం రాజశేఖర్ రెడ్డి, డీ.జయ శ్రీనివాస్, కొత్తగూడెం బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి భాగం మాధవరావు, శేషగిరిరావు, భగత్, నల్లగొండ బార్ అసోసియేషన్ కల్చరల్ సెక్రటరీ కస్తాల వెంకన్న, తుంగతుర్తి బార్ అసోసియేషన్ లైబ్రరీ కార్యదర్శి డి. రాజారామ్, మురళి, పట్టాభి, అమర్ చంద్, కె. రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.



### కార్మికుల శ్వాసగా కార్పొరేట్ శక్తులపై పోరు కొనసాగిస్తాం

# 'ఎర్రజెండాకు మరణం లేదు'

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

ప్రజాపక్షం/ మంచిర్యాల ప్రతినిధి : 'ఎర్రజెండాకు మరణం లేదు' నిత్య యవ్వనంగా పోరాట లక్షం అని, కార్మికుల శ్వాసగా కార్పొరేట్ శక్తులపై పోరు కొనసాగిస్తూ ప్రజల హక్కుల కోసం పోరాటం చేస్తామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎంఎల్‌ఎ కూనంనేని సాంబశివరావు అన్నారు. శనివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో సిపిఐ జిల్లా మహాసభలు ఉత్సాహంగా జరిగాయి. ఐబి చౌరస్తా నుండి జిల్లా పరిషత్ పాఠశాల మైదానంలోని సభా ప్రాంగణం వరకు సాగిన భారీ ప్రదర్శన ర్యాలీ పార్టీ శ్రేణులలో నూతనోత్సాహం నింపింది. సభలో ప్రజా నాట్యమండలి కళాకారుల విప్లవ గీతాలు ప్రజలను, కార్మికులను ఆకట్టుకున్నాయి. ఈ మహాసభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్, ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గత 11 ఏళ్లుగా ప్రజల హక్కులను కాలరాస్తూ, కర్షకులను ఇబ్బందులకు గురిచేస్తూ ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తోందని తీవ్రంగా విమర్శించారు. కార్మిక సంక్షేమం కోసం ఎఐటియుసి నిరంతరం పోరాడుతుందని, సింగరేణి కార్మికుల హక్కుల కోసం భవిష్యత్తులోనూ పోరాటాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి స్థానంలో పోటీ చేసి కమ్యూనిస్టులు గెలిచి తమ సత్తా చాటాలని పిలుపునిచ్చారు.కూనంనేని సాంబశివరావు తన ప్రసంగంలో కమ్యూనిస్టు సిద్ధాంతం యొక్క నిత్యనూతనత్వాన్ని, చిరస్థాయిత్వాన్ని నొక్కి చెప్పారు. కమ్యూనిస్టులు బలహీనపడుతున్నారని అనే వారికి మంచిర్యాలలో జరిగిన ప్రదర్శన చెంపపెట్టు అని ఆయన వ్యాఖ్యానించారు. పోడు భూములు, ఆటో కార్మికులు, కాంట్రాక్టు కార్మికులు, అంగన్‌వాడీ ఉద్యోగులు వంటి అన్ని వర్గాల కోసం పోరాడేది ఎర్రజెండానే అని అన్నారు. మావోయిస్టుల ఎన్‌కౌంటర్లను ప్రశ్నిస్తూ, శాంతి చర్చలకు సిద్ధంగా ఉన్నప్పుడు ప్రభుత్వం ఎందుకు ఎన్‌కౌంటర్లు చేస్తుందని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, ప్రజానాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి పల్లె నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వము
జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూ సేకరణ)
నాగర్‌కర్నూల్ జిల్లా

G2/719/2025 Dt: 02.06.2025
Gaz. No.57/2025

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19 (1) ప్రకారము

ఫారం. 6, ప్రాథమిక ప్రకటన

నాగర్‌కర్నూల్ జిల్లా తాడూర్ మండలంలోని అంతారం గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన **ఎ.1.10 గుంటల** భూమి మహాత్మాగాంధీ ఎత్తిపోతల పథకం క్రింద ప్రజా ప్రయోజనార్థం అనగా డిస్ట్రిబ్యూటరి కెనాల్ - 28 (MJR-2/MINOR-5L) నిమిత్తం సేకరించవలిసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి ఎ॥లు 1.10 గు॥ భూమి డిస్ట్రిబ్యూటరి కెనాల్ - 28 (MJR-2/MINOR-5L) నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను ప్రాథమిక ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

షెడ్యూల్

గ్రామము: అంతారం మండలం: తాడూర్ జిల్లా: నాగర్ కర్నూల్

| క్ర. సం. | సర్వే నెం./సబ్ డి. నెం. | పట్టా/గ్రామ etc., | భూమి రకము | సేకరించు విస్తీర్ణం ఎ.గుంటలు | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైన హక్కులు గల యితర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు | | నిర్మాణములు | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 109 | పట్టా | మెట్ట | 0.23 | వడ్ల ప్రణీత భర్త రమేష్ (0.02) కొమ్ము కిష్టమ్మ భర్త బస్వయ్య (0.03) జి. మమత భర్త మధుసుధన్ రెడ్డి (0.03) అడవి కళమ్మ భర్త నర్సింహ్మలు(0.03) కొమ్ము వెంకటయ్య తండ్రి బస్వయ్య(0.03) కొమ్ము శీనయ్య తండ్రి చిన్నయ్య (0.01) చాకలి శ్యామలమ్మ భర్త కృష్ణయ్య (0.02) గున్న పుష్పలత భర్త హుసేన్ (0.01) కొమ్ము బాలయ్య తండ్రి బస్వయ్య (0.03) కొమ్ము శాంతయ్య తండ్రి బాలయ్య (0.01) గువ్వల రాములు తండ్రి నర్సింహ్మ (0.01) కొమ్ము రాజు తండ్రి రాములు కొమ్ము కృష్ణయ్య తండ్రి రాములు | 118 | 108 | 112 | 102 | లేవు | లేవు | లేవు | లేవు |
| 2 | 102 | పట్టా | మెట్ట | 0.10 | గువ్వల రాములు తండ్రి నర్సింహ్మ (0.01) అడవి గుకుణమ్మ భర్త నర్సింహ్మ (0.09) అడవి మల్లమ్మ భర్త భగవంతు అడవి కృష్ణయ్య తండ్రి చిన్న హన్మంతు ఆడవి బాల్గాం తండ్రి కాశన్న ఐలమోని బాబు తండ్రి వెంకటయ్య ఐతమోని శంకర్ తండ్రి వెంకటయ్య అడవి వెంకటయ్య తండ్రి పెద్ద హన్మంతు అడవి చిట్టమ్మ భర్త కిరణ్ స్వామి | 119 | 103 | 109 | 101 | లేవు | లేవు | లేవు | లేవు |
| 3 | 101 | పట్టా | మెట్ట | 0.17 | అడవి వెంకటయ్య తండ్రి పెద్ద హన్మంతు (0.10) అడవి కృష్ణయ్య తండ్రి చిన్న హన్మంతు (0.07) గువ్వల రాములు తండ్రి నర్సింహ్మ అడవి రుకుణమ్మ భర్త నర్సింహ్మ | 11 | 43 | 102 | 100 | లేవు | లేవు | లేవు | లేవు |
| | | మొత్తం | | 1.10 | | | | | | | | | |

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19 (1)ని అనుసరించి సంబంధిత వ్యక్తులందరి దృష్టికి ఇట్టి విషయాన్ని తెస్తూ ఈ ప్రకటన జారీ చేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 12 లో గల అధికారాలను అనుసరించి జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్ గారు, ప్రత్యేక ఉపకలెక్టరు, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్ కర్నూల్, మరియు వారి సిబ్బందికి సదరు భూమిలో ప్రవేశించి సర్వే మరియు యితర పనులు చేపట్టుటకు అధికారమివ్వనైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి జిల్లా కలెక్టరు గారి అనుమతి లేకుండా షెడ్యూల్లో ప్రకటించిన భూములకు సంబంధించి క్రయ, విక్రయాలు లేదా ఏవిధమైన లావాదేవిలు జరుపరాదని తెలియచేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 15 ననుసరించి ప్రతిపాదిత భూసేకరణ పై ఏమైన ఆభ్యంతరములుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల సంబంధిత వ్యక్తులు ఈ ప్రకటన ప్రచురించబడిన తేది నుండి 60 (అరువది) దినములలోగా ప్రత్యేక ఉప కలెక్టరు, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్ గారి ఎదుట అభ్యర్థనలు దాఖలు చేసుకోనవచ్చును.

భూసేకరణ తల పెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో సీకరించబడవు.

పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్ కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

ఇట్టి ప్రతిపాదించిన భూసేకరణ తెలంగాణ ప్రభుత్వము నీటిపారుదల శాఖ G.O.Ms.No. 51, తేది.25.07.2017 ద్వారా భూసేకరణ, నష్ట పరిహారము, పునరావాస, పునరుపాధి కల్పన చట్టము, 2013 లోని అధ్యాయము- II మరియు అధ్యాయము-III అనగా సామాజిక ప్రభావిత అధ్యాయము మరియు ఆహార భద్రత నుండి మినహాయింపును ఇవ్వడము జరిగినది.

సం/- స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే), యూనిట్-1,యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్
సం/- అదనపు కలెక్టర్ నాగర్‌కర్నూల్
సం/- జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్

DIPR RO NO.262/LA/PP/Advt/Pub/2025-26

# మంత్రి అడ్లూరి బాధ్యతల స్వీకరణ



ప్రజాపక్షం/హైదరాబాద్ : అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సచివాలయంలో ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రిగా శనివారం బాధ్యతలు స్వీకరించారు. చాంబర్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన దివ్యాంగులకు స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు సంబంధించి రూ.5 కోట్లు నిధులను మంజూరు చేస్తూ తొలి ఫైల్ పై సంతకం చేశారు. అదే విధంగా రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా దివ్యాంగుల స్వయం సహాయక సంఘాలు ఏర్పాటుచేసి తద్వారా వారికి జీవనోపాధికి సహాయక యూనిట్ల స్థాపనకు గాను రూ.3.55 కోట్లు రివాల్వింగ్ ఫండ్‌ను విడుదల చేస్తూ మరో ఫైల్ పై సంతకం చేశారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుకోసం కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు

**బాలికల రెసిడెన్షియల్ స్కూల్ సందర్శన :** బాధ్యతలను స్వీకరించిన వెంటనే మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నేరుగా గౌలిదొడ్డిలోని సోషల్ వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ స్కూల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి హాస్టల్లోని బాలికలతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక సంక్షేమ శాఖ కార్యదర్శి అలుగు వర్షిణి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య వికలాంగుల సంస్థ చైర్మన్ వీరయ్య, కళాశాల ప్రిన్సిపాల్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**పలువురు అభిందనలు :** ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలను స్వీకరించిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్కతో పాటు పలువురు మంత్రులు అభినందనలు తెలిపారు. మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, పిసిసి అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ తోపాటు పలువు రు ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు.

తెలంగాణ ప్రభుత్వము
జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూ సేకరణ)
నాగర్‌కర్నూల్ జిల్లా

G2/721/2025 Dt: 02.06.2025
Gaz. No.52/2025

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19 (1) ప్రకారము

ఫారం. 6, ప్రాథమిక ప్రకటన

నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండలంలోని చెర్కూరు గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన **ఎ.0.31 గుంటలు** భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా డిస్ట్రిబ్యూటరి కెనాల్ - 82 మేజర్ 33 నిమిత్తం సేకరించవలిసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి ఎ॥లు 0.31 గు॥ భూమి డిస్ట్రిబ్యూటరి కెనాల్ - 82 మేజర్ 33 నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను ప్రాథమిక ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

షెడ్యూల్

గ్రామము: చెర్కూరు మండలం: వెల్దండ జిల్లా: నాగర్ కర్నూల్

| క్ర. సం. | సర్వే నెం./సబ్ డి. నెం. | పట్టా/గ్రామ etc., | భూమి రకము | సేకరించు విస్తీర్ణం ఎ.గుంటలు | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైన హక్కులు గల యితర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు | | నిర్మాణములు | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 552/1 | పట్టా | మెట్ట | 0.11 | మోహన్ రెడ్డి తండ్రి (0.02) ఎల్లయ్య తండ్రి పర్వతాలు (0.09) కోడేల కొండలు తండ్రి అంజయ్య కోడేల యాదమ్మ భర్త పెద్ద కొడేల నర్సింహ్మ కెంచ యల్లప్ప తండ్రి పర్వతాలు కెంచ రాములు తండ్రి పర్వతాలు కెంచ రాజు తండ్రి కెంచ్ వెంకటయ్య ద్యాప వెంకట రెడ్డి తండ్రి తిరుపతి రెడ్డి పుచ్చకాయల స్వాతి భర్త రమేష్ రెడ్డి బక్క పద్మ భర్త మోహన్ రెడ్డి ద్యాప శ్రీనివాస్ రెడ్డి తండ్రి వెంకట్రామ్ రెడ్డి ద్యాప తిరుపతిరెడ్డి తండ్రి వెంకట్రామ్‌రెడ్డి | 553 | 627 | 552/2 | 551 | లేవు | లేవు | లేవు | లేవు |
| 2 | 553 | పట్టా | మెట్ట | 0.20 | రాములు తండ్రి (0.08) వెంకటయ్య తండ్రి (0.08) శ్రీశైలం తండ్రి చిన్న నర్సింహ్మ (0.02) ఎల్లయ్య తండ్రి పర్వతాలు (0.02) కంచ యల్లప్ప తండ్రి పర్వతాలు కెంచ రాములు తండ్రి పర్వతాలు కెంచ రాజు తండ్రి కెంచ్ వెంకటయ్య నెంట జంగమ్మ భర్త బీరయ్య యం. జేంద్రప్రసాద్ తండ్రి వీరోజి యం. రాజశేఖర్ తండ్రి వీరోజి కోడేల నర్సింహ్మ తండ్రి వెంకటయ్య కోడేల శ్రీశైలం తండ్రి పెద్ద కోడేలనర్సింహ్మ కోడేల అంజయ్య తండ్రి చిన్ననర్సింహ్మ గోలి బుచ్చమ్మ భర్త రాంరెడ్డి గోలి విజేందర్ రెడ్డి తండ్రి రాంరెడ్డి | 547 | 552 | 554 | 548 | లేవు | లేవు | లేవు | లేవు |
| | | మొత్తం | | 0.31 | | | | | | | | | |

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19 (1)ని అనుసరించి సంబంధిత వ్యక్తులందరి దృష్టికి ఇట్టి విషయాన్ని తెస్తూ ఈ ప్రకటన జారీ చేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 12 లో గల అధికారాలను అనుసరించి జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్ గారు, ప్రత్యేక ఉపకలెక్టరు, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్ కర్నూల్, మరియు వారి సిబ్బందికి సదరు భూమిలో ప్రవేశించి సర్వే మరియు యితర పనులు చేపట్టుటకు అధికారమివ్వనైనది. ఇట్టి భూసేకరణకు అవసరమైన భూమిల యొక్క నక్షా సదరు కార్యాలయము నందు కార్యాలయపు పనివేళలలో పరిశీలించవచ్చును.

సదరు చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి జిల్లా కలెక్టరు గారి అనుమతి లేకుండా షెడ్యూల్లో ప్రకటించిన భూములకు సంబంధించి క్రయ, విక్రయాలు లేదా ఏవిధమైన లావాదేవిలు జరుపరాదని తెలియచేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 15 ననుసరించి ప్రతిపాదిత భూసేకరణ పై ఏమైన అభ్యంతరములుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల సంబంధిత వ్యక్తులు ఈ ప్రకటన ప్రచురించబడిన తేది నుండి 60 (అరువది) దినములలోగా ప్రత్యేక ఉప కలెక్టరు, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్ గారి ఎదుట అభ్యర్థనలు దాఖలు చేసుకోనవచ్చును.

భూసేకరణ తల పెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో సీకరించబడవు.

పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్ కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

ఇట్టి ప్రతిపాదించిన భూసేకరణ తెలంగాణ ప్రభుత్వము నీటిపారుదల శాఖ G.O.Ms.No. 51, తేది.25.07.2017 ద్వారా భూసేకరణ, నష్ట పరిహారము, పునరావాస, పునరుపాధి కల్పన చట్టము, 2013 లోని అధ్యాయము- II మరియు అధ్యాయము-III అనగా సామాజిక ప్రభావిత అధ్యాయము మరియు ఆహార భద్రత నుండి మినహాయింపును ఇవ్వడము జరిగినది.

సం/- స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే), యూనిట్-1,యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్
సం/- అదనపు కలెక్టర్ నాగర్‌కర్నూల్
సం/- జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్

DIPR RO NO.261/LA/PP/Advt/Pub/2025-26

### క్వారీ యజమానిని బెదిరించిన కేసులో

# ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అరెస్ట్



ప్రజాపక్షం/కమలాపురం :క్వారీ యజమానిని బెదిరించిన కేసులో హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని వరంగల్ సుబేదారి పోలీసులు శుక్రవారం రాత్రి అరెస్ట్ చేశారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టులో అరెస్ట్ చేసిన పోలీసులు వరంగల్‌కి తరలించారు. హనుమకొండ ఎక్సైజ్ కాలనీకి చెందిన కట్టా మనోజ్ రెడ్డికి హుజూరాబాద్ సెగ్మెంట్ పరిధిలోని కమలాపూర్ మండలం వంగపల్లి శివారులో గ్రైనేట్ క్వారీ ఉంది. తన పరిధిలో ఉండటంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తరచూ బెరదింపులకు దిగుతున్నాడని, క్వారీ నడవాలంటే రూ.50లక్షలు ఇవ్వాలని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి బెదిరిస్తున్నారని మనోజ్‌రెడ్డి భార్య కట్టా ఉమాదేవి హనుమకొండ సుబేదారి పోలీసులకు ఏప్రిల్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై 308(2), 308(4), 352 బిఎన్ఎస్ సెక్షన్ల కింద సుబేదారి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే ఈ కేసును కొట్టేయాలని పేర్కొంటూ కౌశిక్‌రెడ్డి హైకోర్టులో క్వాష్ పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌ను జస్టిస్ కె.లక్ష్మణ్ ధర్మాసనం కొట్టేసింది. తాజాగా అదే బెదిరింపు కేసులో కౌశిక్ రెడ్డి ముందస్తు బెయిల్ ఇవ్వాలని వేసిన మరో పిటిషన్‌ను సైతం హైకోర్టు నిరాకరించింది. కౌంటర్ దాఖలు చేయాలని పోలీసులకు నోటీసులు జారీచేస్తూ విచారణను ఈనెల 24కు వాయిదా వేసింది. దీంతో కౌశిక్ రెడ్డి గత రాత్రి శంషాబాద్ ఎయిర్‌పోర్టు సమీపంలో ఉన్నాడని తెలుసుకున్న సుబేదారి పోలీసులు అరెస్ట్ చేసి ఠాణాకు తరలించారు.

# గత ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్‌తో వేధించింది


### బనకచర్ల ప్రాజెక్టుకు వ్యతిరేకంగా పోరాటం: కోదండరాం



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రానికి వ్యతిరేకంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాని కి మధ్య ఉన్న సంబంధాల దృష్ట్యా బనకచర్ల ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లే ప్రయత్నాన్ని తెలంగాణ ప్రజలు ఊరుకునే ప్రసక్తే లేదని, ప్రాజెక్టు వ్యతిరేకంగా పోరాటాన్ని తీవ్రతరం చేస్తామని తెలంగాణ జన సమితి అధ్యక్షులు, ఎంఎల్‌సి ప్రొఫెసర్ కోదండరామ్ హెచ్చరించారు. ఎల్. బి.నగర్‌లో శనివారం టిజెఎస్ రంగారెడ్డి జిల్లా ప్లీనరీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. టి.జె.ఎస్. రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ పల్లె వినయ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కోదండరాం ప్రసంగి స్తూ నాడు ఉమ్మడి రాష్ట్రంలోనూ, తెలంగాణ ఏర్పడ్డ తరువాత కెసిఆర్ పాలనలోనూ రంగారెడ్డి జిల్లా తీవ్ర వివక్షకు గురైందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో రంగారెడ్డి జిల్లా కీలకపాత్ర పోషించిందని, అనేక ఉద్యమాలకు కేంద్ర బిందువుగా ఈ ప్రాంతం నిలిచిందన్నారు. 'గత పాలనలో ఫోన్ ట్యాపింగ్ చేస్తూ తమ ప్రభుత్వాన్ని విమర్శించే వారిపై నిత్యం నిఘా పెడుతూ వారిని వేధించేవారు. ఏదైనా కార్యక్రమం తలపెడితే ముందుగానే పోలీసులు ఆ విషయం తెలుసుకొని నిర్బంధించేవారు. నేడు ఆ పరిస్థితి పోయి స్వేచ్ఛా వాతావరణం ఉంది. సభలు సమావేశాలు జరుపుకోవడానికి అవకాశం ఉంది' అని కోదండరామ్ అన్నారు. కాళేశ్వరం పేరుతో లక్షల కోట్ల అప్పులు చేసి తెలంగాణను ఆర్థికంగా దెబ్బతీశారని విమర్శించారు. రైతుల భూముల విషయంలో గత ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరించిందని, 4,20,000 ఎకరాల భూమి ని భూసేకరణ పేరుతో తీసుకున్నదని, అందులో ఎక్కువగా పేదలకు ఇచ్చిన ఎసైన్డ్ భూములేనని గుర్తు చేశారు. హార్డ్ వేర్ పార్క్, ఫార్మా సిటీ రైతుల హక్కుల కోసం జన సమితి నిరంతరం ప్రభుత్వ పెద్దలతో సంప్రదింపులు జరుపుతోంది అని తెలిపారు.

**నూతన కమిటీ ఎన్నిక:** ప్లీనరీ సమావేశం అనంతరం రాష్ట్ర కమిటీ సభ్యునిగా కె.వి.రంగారెడ్డిని, రంగారెడ్డి జిల్లా నూతన అధ్యక్షుడిగా దార సత్యం, ప్రధాన కార్యదర్శిగా కొత్త రవి, ఉపాధ్యక్షులుగా ఆర్.కె. నాగని, షేక్ ఇమామ్ హుస్సేన్, పగడాల రమణ, జాయింట్ సెక్రటరీలుగా నిరంజన్, ఓబుల్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, వేణుగోపాల్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా జంగయ్య, లింగయ్య, రమేష్ యాదవ్, పెంటా రెడ్డి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ధర్మార్జున్, బైరి రమేష్, ఆశప్ప, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎం. నరసయ్య, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు లక్ష్మి, కార్యదర్శి హనుమంత్ రెడ్డి, హైదరాబాద్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు దేశపాక శ్రీనివాస్, జనగాం జిల్లా అధ్యక్షుడు అశోక్ వర్ధన్ రెడ్డి, రాష్ట్ర కార్మిక విభాగ కన్వీనర్ ఆకుల శ్రీనివాస్, శేఖర్ యాదవ్, జంగయ్య, కల్లెం శ్రీను, వినీల్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను స్వాగతిస్తున్నాం



ప్రజాపక్షం/హైదరాబాద్ : తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య నెలకొన్న జల వివాదాల పరిష్కారానికి సంబంధించి ఎపి ముఖ్యమంత్రితో చర్చించేందుకు తాము సిద్ధమని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను స్వాగతిస్తున్నామని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ అన్నారు. అభ్యంతరాలు లేకుండా ప్రాజెక్టులను కట్టుకుంటే మంచిదని, ఇందుకు ఉభయ తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూర్చొని సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. కేంద్రం తో చర్చించి సమస్యను పరిష్కరించుకుంటామని సిఎం రేవంత్ రెడ్డి చెప్పడం మంచి నిర్ణయమని పేర్కొన్నారు. ప్రాజెక్టుల నిర్మాణం కోసం కేంద్రం సహాయం తీసుకోవాలని, ఎవరికి నష్టంలేని పద్ధతిలో పరిష్కారం చేసుకుంటే మంచిదని తెలిపారు. తద్వారా ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు వెనకబడిన ప్రాంతాలకు నీరు అందే విధంగా కృషి చేయాలని కోరా రు. కొంతమంది ప్రాంతీయ ధోరణితో రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని ఇది మంచిది కాదన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కేవలం రెండు రాష్ట్రాలుగా మాత్రమే విడిపోయాయే తప్ప శత్రువులు కాదని ఆయన పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టు కంటే ముందు హంద్రీనీవా, వంశధర లాంటి ప్రాజెక్టులను పూర్తి చేయాలని నారాయణ డిమాండ్ చేశారు.

# ఆదర్శ రైతు కాశిమల్లా వెంకట రామయ్య

### రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి తో భేటీ



ప్రజాపక్షం/హైదరాబాద్: యాచారం మండలంలో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో పైలట్ ప్రాజెక్టు కింద చేపట్టిన కూరగాయల సాగుకు తగిన సూచనలు, సలహాలు ఇవ్వడంతో సహాయ సహకారాలను అందించాలని ఆదర్శ రైతు కాశిమల్లా వెంకట రామయ్య ను రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి కోరారు. హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయం, రైతు సంక్షేమ కమిషన్ కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా యాచారం మండలం చౌదరిపల్లి గ్రామమానికి చెందిన ఆదర్శ రైతు వెంకట రామయ్య శనివారం రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. యాచారం మండలంలో మూడు గ్రామాలల్లో పైలట్ ప్రాజెక్టు కింద ఉద్యానవన శాఖ కూరగాయల సాగు విస్తీర్ణం పెంచుతోంది. అందులో చౌదరపల్లి గ్రామం కూడ ఒక్కటి కావడంతో అదే గ్రామానికి చెందిన ఆదర్శ రైతు వెంకట రామయ్య కూరగాయల సాగులో ఇప్పటికే రైతులు ఆదర్శంగా నిలిచారు. ఇదే క్రమంలో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రాజేంద్రనగర్‌లో అగ్రికల్చర్ యూనివర్సిటీ ఆడిటోరియంలో రైతు నేస్తం కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి కాశిమల్లా వెంకట రామయ్య దంపతులను అభినందిస్తూ .. వారితో సిఎం ఫోటో దిగిన విషయం తెలిసిందే.. ఇదే క్రమంలో ఆయన రైతు కమిషన్ కార్యాలయానికి వచ్చి కమిషన్ చైర్మన్ కోదండరెడ్డితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు లాభసాటి కూరగాయల సాగు అంశాలపై చర్చించారు.


గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం, సర్కిల్-17, కెజెడ్, జిహెచ్ఎంసి, ఖైరతాబాద్, హైదరాబాద్.

NIQ No. 02/EE/CIRCLE-17/KZ/GHMC/2025-26 కొటేషన్ల ఆహ్వాన ప్రకటన తేది: 20.06.2025

**NIQ No.** 02, **పని పేరు:** జిహెచ్ఎంసి, కెజెడ్, సర్కిల్-17, 98-అమీర్పేట్ పరిధిలోని కుందన్‌బాగ్‌లో జిఎస్‌టి మినహాయించి కన్వేయన్స్ ఛార్జీలతో సహా ఇన్‌గ్రౌండ్ ఫిక్స్‌డ్ హైట్ బాస్కెట్ బాల్ యూనిట్ + ప్యాడింగ్ సరఫరా మరియు ఇన్‌స్టాలేషన్ కోసం కొటేషన్లు ఆహ్వానించబడ్డాయి. **ప్రారంభ తేది / డౌన్‌లోడ్ ఆఖరి తేది & సమయం:** 21.06.2025న ఉ.10.30గం.ల నుండి 24.06.2025న ఉ.10.30గం.లు మాత్రమే, **అధికారి పేరు & చిరునామా:** ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్-17, కెజెడ్, జిహెచ్ఎంసి. మరిన్ని వివరాల కోసం, దయచేసి క్రింద సంతకం చేసిన వారి కార్యాలయాన్ని సందర్శించండి.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్-17, కెజెడ్, జిహెచ్ఎంసి.

DIPR R.O. No. : 3947-PP/CL/ADVT/1/2025-26, Date: 21-06-2025



పర్యవేక్షక అభియంత కార్యాలయం,
నీటి పారుదల వలయం సంఖ్య.3, మక్తల్, నారాయణపేట జిల్లా.

ఈ-ప్రొక్యూర్‌మెంట్ నోటీసు

| క్రమ సంఖ్య | టెండర్ నోటీసు సంఖ్య | పని పేరు | పనివిలువ రూ.లక్షలు | చివరి తేదీ మరియు సమయం | చిరునామా మరియు ఫోన్ నంబర్ |
|---|---|---|---|---|---|
| 1 | 08/2025-26, Dated : 17.06.2025 | నారాయణ పేట జిల్లా, మక్తల్ మండలం, పంచదేవపాడు గ్రామము వద్ద ఉన్న స్టేజ్ -1 పంపింగ్ స్టేషన్‌లోని ఇన్‌స్ట్రుమెంటేషన్ పరికరాల మరమ్మతులు చేయుట గురించి. | 26,30,800/- | 07.07.2025 | హెచ్.టి. శ్రధర్, పర్యవేక్షకఅభియంత, నీటిపారుదల వలయం నెం.3, మక్తల్, నారాయణపేట జిల్లా. Ph. No. 8897723495 |

తదుపరి వివరాలకు 'ఈ' ప్రొక్యూర్‌మెంట్ వెబ్‌సైట్‌ను చూడగలరు www.tender.telangana.gov.in.

సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, ఇరిగేషన్ సర్కిల్ నెం.3, మక్తల్.

DIPR R.O. No. : 3941-PP/CL/ADVT/1/2025-26, Date: 21-06-2025




## కీలక ఆధారాలు.. బ్లాక్‌బాక్స్‌లు




విమాన ప్రమాదాలు జరిగిన ప్రతిసారీ 'బ్లాక్‌బాక్స్' పేరు తెరపైకి వస్తుంది. ఈనెల 12న అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా విమానం 'ఎ1171' (బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్) కుప్పకూలిన ఘటనలో బ్లాక్ బాక్స్‌ను ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఎఎఐబి) స్వాధీనం చేసుకున్న తర్వాత, ప్రమాదానికి గల కారణాలపై ఒక్కో అంశం బయటకు వస్తున్నది. ఎఎఐబి బృందం బ్లాక్‌బాక్స్‌ను క్షుణ్ణంగా పరిశీలించి, సమాచారాన్ని సేకరించి, విశ్లేషించి, తుది నివేదికను వెల్లడిస్తుంది. అప్పుడు మాత్రమే అధికారికంగా పూర్తి సమాచారం లభిస్తుంది. అంతవరకూ మీడియాలో, ప్రత్యేకించి సోషల్ మీడియాలో వస్తున్న వార్తలన్నీ ఊహాజనితమైనవే తప్ప, వాటికి ఎలాంటి అధికారికత లేదు. కాగా, ఈ దర్యాప్తులో అత్యంత కీలకంగా మారిన 'బ్లాక్స్‌బాక్స్'ను 1954లో ఆస్ట్రేలియన్ శాస్త్రవేత్త డాక్టర్ డేవిడ్ వారెన్ కనుగొన్నాడు. అన్ని విమానయాన సంస్థలు 1960 దశకంలో దీనిని తప్పనిసరి చేశాయి. సాధారణంగా విమానాల్లోని 'బ్లాక్‌బాక్స్'లు రెండు ప్రాథమిక పరికరాలతో కూడి ఉంటాయి. ఒకటి డిజిటల్ ఫ్లైట్ డేటా రికార్డర్ (డిఎఫ్‌డిఆర్).. మరొకటి కాక్‌పిట్ వాయిస్ రికార్డర్ (సివిఆర్). ఇవి విమాన సమయంలో నిరంతరం డేటాను రికార్డ్ చేస్తాయి. 'బ్లాక్‌బాక్స్' అనే పేరు నలుపు రంగును సూచిస్తున్నప్పటికీ, ఇది ప్రకాశవంతమైన నారింజ రంగులో పెయింట్ చేసి ఉంటుంది. దీర్ఘచతురస్రాకార ఆకారంలో, ప్రమాద నిరోధక పరికరాలతో దీనిని తయారు చేస్తారు. తీవ్రమైన తాకిడిని, అగ్నిని తట్టుకునే శక్తి వీటికి ఉంటుంది. ఉక్కు లేదా టైటానియం వంటి బలమైన పదార్థాలతో దీనిని తయారు చేస్తారు. దీనిని విమానం తోక చివరన అమరుస్తారు. సాధారణంగా, ఇక్కడ ప్రమాద తీవ్రత తక్కువగా ఉంటుంది. డిఎఫ్‌డిఆర్ వేగం, ఎత్తు, ఇంజిన్ పనితీరు, శీర్షిక, విమాన నియంత్రణ కదలికలు వంటి ముఖ్యమైన విమాన పారామితులను నమోదు చేస్తుంది. చివరి 25+ గంటల విమాన ప్రయాణానికి సంబంధించిన డేటాను నిల్వ చేస్తుంది. కాగా, సివిఆర్ కాక్‌పిట్ నుండి ఆడియోను రికార్డ్ చేస్తుంది, పైలట్ల మధ్య సంభాషణలు, అలారాలు, పరిసర శబ్దాలను కూడా రికార్డ్ చేస్తుంది. కనీసం 2 గంటల పాటు డేటాను నిల్వ చేస్తుంది. ప్రమాద కారణాలు తెలుసుకోవడానికి ఈ సమాచారం చాలా ఉపయుక్తంగా ఉంటుంది. అయితే, 'బ్లాక్స్ బాక్స్'లను ఎప్పటికప్పుడు తనిఖీ చేయకపోతే, అవి తుప్పుపట్టే ప్రమాదం ఉంది. మలేషియా ఎయిర్‌లైన్స్ ఫ్లైట్ ఎంహెచ్370 (2014) విషయంలో, బ్లాక్‌బాక్స్ నుండి గుర్తించదగిన సిగ్నల్స్ లేకపోవడం వల్ల దర్యాప్తు ప్రయత్నాలకు ఆటంకం కలిగించింది. అంతేకాకుండా, బ్లాక్ బాక్స్‌లకు వీడియో రికార్డింగ్ సామర్థ్యం లేదు. ఫలితంగా కాక్‌పిట్ సంఘటనలపై పూర్తి అవగాహనను పరిమితం చేస్తుంది.

## ఈ 'మే డే' వేరు!



సాధారణంగా 'మే డే' అనగానే అంతర్జాతీయ కార్మిక దినోత్సవం గుర్తుకొస్తుంది. కానీ, ఈనెల 12న గుజరాత్‌లో ఎయిర్ ఇండియా విమానం కూలిపోతున్న సమయంలో పైలట్ సుమీత్ సబర్వాల్ సాయం కోసం ఇచ్చిన సందేశంలో పేర్కొన్న 'మే డే'కు కార్మిక దినోత్సవంతో ఎలాంటి సంబంధం లేదు. అతను 'మే డే... మే డే... మే డే' అని మూడుసార్లు చెప్పినట్టు కాక్‌పిట్ వాయిస్ రికార్డ్ స్పష్టం చేస్తున్నది. ఈ పదాన్ని విమానయానం (aviation), నావికా (marine) రంగాల్లో, అత్యవసర పరిస్థితుల్లో సాయం కోసం ఉపయోగిస్తారు. ఈ పదం ఫ్రెంచ్ భాషలోని 'మెయిడెజ్' (m'aidez లేదా 'వెనెజ్ మైడెర్' (venez m'aider) నుండి ఉద్భవించింది. మెయిడెజ్ అంటే 'నాకు సహాయపడండి' అని, వెనెజ్ మైడెర్ అంటే 'రండి, నన్ను ఆదుకోండి' అని అర్థం. దీనిని ఇది ఆంగ్లంలో పలికే విధంగా, 'మే డే'గా మార్చారు. మాటల్లో తేడా ఉండకుండా స్పష్టంగా వినిపించేందుకు మూడు సార్లు చెప్పడం ప్రామాణిక ప్రక్రియ. 'మే డే'కు ప్రత్యామ్నాయంగా 'పాన్‌పాన్' (panpan) అనే పదాన్ని కూడా వాడతారు. సాధారణంగా విమానం లేదా నౌకల్లో సాంకేతిక లోపం ఏర్పడినప్పుడు 'పాన్‌పాన్' అంటూ సంబంధిత అధికారులకు సమాచారం ఇస్తారు. సహాయం అవసరమేగానీ... తక్షణ ప్రమాదం ఏమీ లేనప్పుడు ఈ పదాన్ని ఉపయోగిస్తారు. వాయిస్ రికార్డర్లు లేనికారణంలో మోర్స్ కోడ్‌లో 'ఎస్‌ఓఎస్' (SOS) అని సమాచారం పంపేవారు. మూడు చిన్న డాట్‌లు, మూడు దీర్ఘ డాష్‌లు, తిరిగి మూడు చిన్న డాట్‌లు కలిపి మోర్స్ కోడ్‌లో ఎస్‌ఓఎస్ సంకేతమవుతుంది.

**కీలక పురోగతులు...**

ఆటోమేటిక్ డిప్లాయబుల్ ఫ్లైట్ రికార్డర్లు: ఈ యూనిట్లు, టైల్ విభాగంలో ఉంటాయి. వాయిస్, డేటా రికార్డర్లను అత్యవసర లొకేటర్ ట్రాన్స్‌మీటర్ (ఇఎల్‌టి)తో కలుపుతాయి.

అవి క్రాష్ సమయంలో వాటంతట అవే ఒకచోటికి చేరి, నీటిపై తేలుతూ, స్థానాన్ని ప్రసారం చేస్తాయి. వేగవంతమైన సహాయక చర్యలకు ఉపయోగపడతాయి.

అటానమస్ డిస్ట్రెస్ ట్రాకింగ్: కొత్త తరం ఇఎల్‌టిలు ఆపద సమయంలో రియల్‌టైమ్ లొకేషన్ ట్రాకింగ్‌ను అందిస్తాయి., విమానం జాడ దొరకని ప్రమాదాన్ని తగ్గిస్తాయి.


కంబైన్డ్ వాయిస్.. డేటా రికార్డర్లు (సివిడిఆర్): వాయిస్ రికార్డింగ్‌ను 2 నుండి 25 గంటలకు పొడిగించాలనే ఐసిఎఒ ఆదేశానికి అనుగుణంగా , ఆధునిక విమానాలు ఇప్పుడు విమాన, కాక్‌పిట్ డేటాను నిల్వ చేసే సివిడిఆర్‌లను ఉపయోగిస్తున్నాయి.

## డ్రమ్స్‌పై 31 గంటలు!




ట్రినిడాడ్ అండ్ టొబాగోకు చెందిన 28 ఏళ్ల జాషువా రెగ్రెల్లో డ్రమ్స్‌ను ఏకంగా 31 గంటలు వాయించి, కొత్త గిన్నిస్ రికార్డు నెలకొల్పాడు. రెగ్రెల్లో తండ్రి ఓ సంగీతకారుడు. వాద్య బృందానికి నాయకుడు. దీనితో చిన్నతనం నుంచే రెగ్రెల్లోకు దాదాపు అన్ని మ్యూజిక్ ఇన్‌స్ట్రుమెంట్స్‌పైనా గట్టి పట్టు ఏర్పడింది. కేవలం డ్రమ్స్ మాత్రమే గాక, ఇతరత్రా వాయిద్యాలను కూడా వాయించగల అతను ఇప్పుడు పూర్తికాల సంగీతకారుడిగా అవతారం ఎత్తాడు. 'మారథాన్ డ్రమ్స్ ప్లేయింగ్'తో తనను తాను నిరూపించుకోవాలని అనుకున్నాడు. వెంటనే అన్ని ఏర్పాట్లు చేసుకున్నాడు. మొదట 30 గంటలు లక్ష్యంగా ఎంచుకున్నప్పటికీ, స్టేజ్ మేనేజర్ గాబ్రియల్లే లె జెడ్రెచాండ్లర్ మరో గంటసేపు కొనసాగించడానికి అనుమతి ఉందని చెప్పడంతో, మారథాన్ డ్రమ్స్ ప్లేయింగ్‌ను కొనసాగించాడు. గిన్నిస్ పుస్తకంలో చోటు సంపాదించాడు. పట్టుదలతో ఏదైనా సాధించవచ్చని నిరూపించాడు.

## పబ్‌కు ముంగీస షికారు



బ్రిటన్‌లో ఒక ముంగీస ఏకంగా పబ్‌కు షికారు వెళ్లింది. బలోలోని కరాగ్స్ వైల్డ్ లైఫ్ పార్క్ నుంచి తప్పించుకుపోయిన స్వర్ణ వర్ణంగల ముంగీస కోసం అధికారులు తెగవెతికారు. రోజులు గడుస్తున్నా, దాని జాడ తెలియకపోవడంతో కంగారు పడ్డారు. రెండు వారాల తర్వాత, హెరాన్ అండ్ బ్రేర్లే పబ్ వద్ద దానిని గుర్తించి, పట్టుకొని, తిరిగి వైల్డ్‌లైఫ్ పార్క్‌కు తరలించారు. గత ఏడాది నవంబర్‌లో పుట్టిన ఈ ముంగీస పేరు 'జెఫ్'. హఠాత్తుగా మాయమైన జెఫ్, అక్కడికి 15 కిలోమీటర్ల దూరానికి ఎలా వెళ్లింది? అప్పటి వరకూ ఎవరికీ కనిపించకుండా ఎలా తప్పించుకు తిరిగింది? ఎంతో రద్దీగా ఉండే పబ్‌లోకి ఎలా ప్రవేశించింది? అనే ప్రశ్నలకు, ప్రస్తుతానికి సమాధానం లేదు.

— బిఎస్ఎస్ మైత్రేయి

# ప్రధానికి కొసరే ప్రధానం

ప్రజాపక్షం 22-06-2025, ఆదివారం

కెనడాలో జి–7 శిఖరాగ్ర సదస్సు నుంచి తిరిగి వెళ్ళేటప్పుడు అమెరికాకు వచ్చిపొమ్మని ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆహ్వానాన్ని తిరస్కరించానని భారత ప్రధాన మంత్రి భువనేశ్వర్‌లో వెల్లడించారు. అందుకు పూరి జగన్నాథుడు కొలువైన చోటుకు వెళ్ళాల్సిన ముఖ్యమైన పని ఉన్నందునే రాలేనని కారణంగా చెప్పినట్లు ఉద్ఘాటించారు. తానే భారతదేశం, పాకిస్తాన్‌ల మధ్య యుద్ధాన్ని ఆపానని, అందుకు వ్యాపార ఒప్పందాలు చేసుకుంటానని హామీని ఎర వేసినట్లుగా ఇప్పటికే డజనుసార్లకుపైగా దేశ, విదేశాలలో చెప్పుకున్నారు ట్రంప్. ఆపరేషన్ సిందూర్ అర్థాంతరంగా నిలిచిపోయి నెలన్నర గడుస్తున్నా ఇప్పటికీ ఆయన మాటలను బహిరంగంగా ఖండించే ధైర్యం చేయకపోగా, కనీసం ట్రంప్ పేరెత్తడానికి కూడా ప్రధాని మోదీ సాహసించ లేదు. ఇటీవల కెనడాలో జరిగిన జి–7 శిఖరాగ్ర సదస్సులోనైనా ట్రంప్‌ను ఆ విషయమై మోదీ నిలదీస్తారని దేశ ప్రజలంతా భావించినప్పటికీ, ఆయన మధ్యలోనే వాషింగ్టన్ డిసికి వెళ్ళిపోయారు.

అయితే, ట్రంప్ అమెరికా వెళ్ళిన తరువాత మోదీకి ఫోన్ చేసి, 'ఎట్లాగో కెనడాకు వచ్చారు కదా.. వెళ్తూ వెళ్తూ అమెరికాకు వచ్చిపోదురు' అని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ తొలిసారిగా ఆయనకు ఆపరేషన్ సిందూర్ పూర్వానంతరం పరిస్థితులను వివరిస్తూ, పాకిస్తాన్ కోరిన మేరకు కాల్పుల విరమణకు సమ్మతించామని, ఇందులో మూడో పక్షం జోక్యం, ఎవరి మధ్యవర్తిత్వం లేదని చెప్పినట్లు విదేశాంగ వ్యవహారాల అధికార ప్రతినిధి వెల్లడించారు. ఇది అశ్వత్థామ హతః కుంజరః అన్నట్లుగా ఉంది. కనీసం ఫోన్‌లోనైనా తన వల్లే యుద్ధం ఆగిపోయిందని పదే పదే చేసిన ట్రంప్ వ్యాఖ్యలను మోదీ గట్టిగా ఖండించినట్లుగా లేదు. 35 నిమిషాల సంభాషణలో కేవలం పరిస్థితిని వివరించినట్లే తప్ప, కటువుగా మాట్లాడినట్లుగా అనిపించలేదు. ఇది దేశ ప్రజలను నిరాశ కలిగించింది. కనీసం ఫోన్‌లో మాట్లాడిన విషయాన్నైనా స్వయంగా ప్రధాని కాకుండా విదేశాంగ వ్యవహారాల అధికార ప్రతినిధితో మీడియాకు చెప్పించడం ఆశ్చర్యం కలిగించింది. ఇదే సందర్భంగా అమెరికాకు వచ్చిపోవాలని ట్రంప్ ఆహ్వానాన్ని ముందస్తు కార్యక్రమాల రీత్యా మోదీ అంగీకరించలేకపోయినట్లు ఆయనే వెల్లడించారు. మోదీ సంతోషం ఒక్కరోజైనా నిలవలేదు. 24 గంటలలోపే మరోసారి తానే యుద్ధం ఆపానని ట్రంప్ మీడియాతో చెప్పడంతో ఖిన్నులను చేసింది.

మోదీకి ఫోన్ చేసిన తరువాత పాకిస్తాన్ ఫీల్డ్ మార్షల్ అసీమ్ మునీర్‌కు వైట్‌హౌస్‌లో విందును ఏర్పాటు చేసిన ట్రంప్.. తిరిగి అమెరికా పాత మిత్రున్ని అక్కున చేర్చుకునేందుకు తాయిలాలు ఇస్తామని ఆశచూపినట్లు వార్తలు వస్తున్నాయి. ఇది ఇరాన్‌పై ప్రత్యక్ష యుద్ధానికి దిగితే, ఆ దేశానికి పొరుగున ఉండే పాకిస్తాన్ విమానాశ్రయాలను, అమెరికా యుద్ధ విమానాలను వాడుకునే ముందస్తు వ్యూహంలో భాగమేనని నిపుణులు అంటున్నారు. మొన్నటి ఆపరేషన్ సిందూర్ తరువాత పాకిస్తాన్ తమకు ఉక్కులాంటి మిత్రుడు (ఐరన్ క్లాడ్ ఫ్రెండ్) అని చైనా ప్రకటించిన నేపథ్యంలో, తిరిగి పాక్‌ను తనవైపునకు తిప్పుకునే ఎత్తుగడ కూడా ఇమిడి ఉంది. రెండు నెలల ముందు అప్పుల ఊబిలో కూరుకొని గందరగోళంలో ఉన్న పాకిస్తాన్‌కు ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంకుల భారీ అప్పులతో పాటు, అగ్రరాజ్యం అమెరికా జోలపాడడం ఆనందాన్నిస్తుంది.

ఈ పరిణామాలన్నీ భారత ప్రభుత్వానికి ఇబ్బంది కలిగించేవి. ఇంతటి కష్టకాలంలో భారత్‌తో కాల్పుల విరమణకు తామే ప్రతిపాదన చేశామని పాకిస్తాన్ ఉపప్రధాని ఇషాఖ్ దార్ చేసిన ప్రకటన ఉపశమనాన్ని ఇచ్చింది. రావల్పిండి, షోర్‌కోట ఎయిర్‌బేస్‌లపై భారత దాడితో అమెరికా జోక్యం చేసుకోవాలని కోరామని, ఇందుకు సౌదీ అరేబియా సాయం కూడా తీసుకున్నట్లు ఆయన పాకిస్తాన్ టివి షోలో వెల్లడించారు. దీనిని బట్టి భారతదేశం పైచేయి సాధించిందని ధ్రువీకరించినప్పటికీ, కాల్పుల విరమణకు పాకిస్తాన్ నుంచి ఏమైనా హామీ పొందామా? లేదా? అమెరికా అధ్యక్షుడు పదే పదే వల్లె వేసినట్లుగా తెరవెనుక వ్యాపార అంశాలే ఆపరేషన్ సిందూర్ తాత్కాలిక నిలిపివేతకు కారణమా? ఒకవైపు అమెరికా, పాకిస్తాన్‌ల వైపు నుంచి ప్రభుత్వాన్ని నడిపే కీలక వ్యక్తులు రెండు నెలల్లో అనేక ప్రకటనలు చేసినప్పటికీ, కీలక ప్రశ్నలపై నోరు విప్పి మాట్లాడేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎందుకు శషభిషలు పడుతున్నారు? అంత కుమించి బలమైన కారణాలేమైనా ఉన్నాయా? ఇన్ని ప్రశ్నలు భారతదేశ ప్రజల్లో ముసురుకున్నాయి. ఏదైతేనేమి, ఒడిషాలో బిజెపి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆపరేషన్ సిందూర్ నిలిపివేసిన సుమారు నెలన్నర తరువాత ప్రధాని మోదీ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పేరు తీసుకున్నారు. అప్పుడైనా అసలు సంగతి ఏమైనా చెబుతారేమోనని ఎదురు చూసిన ప్రజలకు కొసరు విషయాలే చెప్పి అసంపూర్తిగా వదిలేశారు.

# ఆర్‌టిసి యూనియన్‌ల ఐక్యత అనివార్యం

ఐకమత్యమే మహాబలం అని మనం పంచతంత్ర కథల్లో చదువుకున్నాం. పావురాలన్నీ ఐకమత్యంతో వలతో సహా పైకి ఎగిరి వేటగాడికి చుక్కలు చూపించాయి. అలాంటి ఐకమత్యం ఆర్‌టిసి యూనియన్లలో కొరవడింది. ఈ అనైక్యతే ప్రభుత్వ, యాజమాన్యాలకు బలంగా మారింది. ఆ బలంతో ఆర్‌టిసి యాజమాన్యం కార్మికులకు చుక్కలు చూపిస్తోంది. పనిభారాలు, వేధింపులతో మేనేజిమెంట్ కార్మికుల నడ్డి విరుస్తోంది. పని ఒత్తిడి తట్టుకోలేక డ్రైవర్లు స్టీరింగ్‌పై మృత్యు ఒడిలోకి ఒరిగిపోతున్నారు. కండక్టర్లు పక్షవాతం లాంటి దీర్ఘకాలిక వ్యాధులకు గురై ఉద్యోగాలు కోల్పోతున్నారు. మేనేజ్‌మెంట్ చేస్తున్న ఈ అన్యాయాన్ని భరించలేక ధర్మ స్థాపన కోసం అన్ని యూనియన్లు కలిసి యుద్ధం చేయాలని కార్మికులు ఘోషిస్తున్నారు.

ఈ బాధలు, కష్టాలు, కన్నీళ్ళు ట్రేడ్ యూనియన్ నాయకులకు తెలీదా అంటే... తెలుసు అనే సమాధానమే వస్తుంది. మరి తెలిసి కూడా ఐక్య పోరాటాల వైపు ఎందుకు రాలేకపోతున్నారు? దానికి కారణం... నాయకుల అహం అని స్పష్టంగా అర్థమవుతోంది. వారి వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాలు, సెల్ఫ్ ఫోకస్, పదవీ వ్యామోహం, వారికి నిలువెల్లా పాకింది. పరిపక్వత కలిగిన నాయకుల్లాగా ఆలోచించలేకపోతున్నారు. ఎమెచ్యూర్డ్‌గా ఆలోచించటం వల్ల ఐక్యతకు దూరంగా పోతున్నారు. కొందరు నాయకులైతే తాము చెప్పిందే జరగాలి, తమ మాటే నెగ్గాలి, తమకే అంతా తెలుసు అనుకుంటూ కార్మికుల సమస్యలను గాలికి వదిలి జడపదార్థంలా తయారయ్యారు. వీరందరినీ కలపడం కోసం కుంపటి కప్పిన గుండెలతో ఆవేదన చెందుతూ ఓ కండక్టర్ ఆత్మహత్య చేసుకుంటానని ప్రకటించాల్సి వచ్చింది అంటే వీరి స్వార్థపరత్వం ఏ స్థాయిలో ఉందో ఇట్టే అర్థమవుతుంది.

ఇక్కడ ఓ విషయం ప్రస్తావించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఓ జెఎసి సమ్మె నోటీసు ఇస్తుంది. సమ్మె తేదీ ప్రకటిస్తుంది. సమ్మెలోకి పోవడానికి సిద్ధమవుతుంది. ఈ సందర్భంలో మరో జెఎసి నాయకులు రవాణాశాఖమంత్రి వద్దకు వెళ్ళి ఆ జెఎసి సమ్మె చేస్తే తాము డ్యూటీ చేస్తామంటూ కార్మిక ద్రోహానికి పాల్పడ్డారు. ప్రభుత్వానికి, యాజమాన్యానికి వంగమాగధుల్లా మారారు. కొందరు నాయకులు విశాల ఐక్యత కావాలంటారు. ఆ విశాల ఐక్యత అర్థమేమిటో వివరించరు. ఐక్యతకు తామే బ్రాండ్ అంబాసిడర్ అంటారు. కానీ ఐక్య పోరాటాలకు రారు. మరికొందరు నాయకులు లీగల్ సమ్మె చేస్తే కలుస్తామంటారు. ఇల్లీగల్ సమ్మెలోకి రాలేమంటారు. ప్రతి ఆరు నెలలకోసారి ఆర్‌టిసిలో సమ్మెలు నిషేధమని సర్క్యులర్స్ వస్తుంటే, లీగల్ సమ్మె ఎలా జరుగుతుందనే ఆలోచన ఆ నాయకుల పుర్రెకు పుట్టదు. అది వారి దౌర్భాగ్యం. పారిశ్రామిక వివాదాల చట్టమే సమ్మె ఇల్లీగల్ అని చెప్తుంటే లీగల్ సమ్మె ఎలా జరుగుతుందో వారికి అర్థం కాకపోవడం విచారకరం. తమరివి గవర్నమెంట్ యూనియన్లు అని, సమ్మెలోకి రాలేమని అంటారు. మంచిదే. గవర్నమెంటుతోనే ఉండి కార్మిక సమస్యలు పరిష్కరించండి అంటే అదీ చేతగాదు. మరి ఇటువంటి వారికి యూనియన్లెందుకో అర్థం కాదు.

గతంలో ట్రేడ్ యూనియన్లు కులమతాలకు అతీతంగా నడిచేవి. కాని నేడు కులమతాలను ట్రేడ్ యూనియన్‌లో చొప్పించి పైశాచిక ఆనందాన్ని ప్రదర్శిస్తున్నారు నాయకులు. రాజకీయ పార్టీల్లో మాదిరిగానే కులం, మతం వీరికి ట్రంప్ కార్డు అయింది. తమరి వర్గానికి పదవి రాలేదని, ప్రాముఖ్యత ఇవ్వలేదని అంటూ గోల చేస్తారే తప్ప, కార్మికుల దీర్ఘకాలిక ప్రయోజనాలు వీరికి పట్టవు. నాయకులు పదవులను అలంకారప్రాయంగా చూస్తున్నారే తప్ప బాధ్యతగా భావించటం లేదు. నేడు ట్రేడ్ యూనియన్ల నాయకత్వం అనేది వీరికి ఒక ఆదాయ వనరుగా మారింది. ఈ నాయకుల మనస్తత్వాన్ని బాగా చదివిన యాజమాన్యం యూనియన్ల గురించి ప్రభుత్వానికి రాంగ్



ఫీడింగ్ ఇస్తోంది. యూనియన్లను ఒక బూచిగా చూపిస్తోంది. యూనియన్లు ఉంటే సంస్థకు నష్టాలు వస్తాయని ప్రభుత్వంతో మైండ్‌గేమ్ ఆడుతోంది. కేసిఆర్ యూనియన్లపై ఉక్కుపాదం మోపిన తరువాత 2019 సంవత్సరం నుండి ఆర్‌టిసిలో యూనియన్ల ఉనికి లేదు. మరి ఆర్‌టిసికి నష్టాలు ఎందుకు పెరిగాయి? దీనికి యాజమాన్యం దగ్గర సమాధానం ఉందా? వారేం చెప్తారంటే... యూనియన్లు లేవు కాబట్టి నష్టాలు తగ్గాయని పవర్ పాయింట్ ప్రెజెంటేషన్‌లో చూపిస్తున్నారు. కాని ఇది నిజం కాదు. యూనియన్ల ఉనికి కోల్పోయిన తరువాత యాజమాన్యం 8 గంటలు చేయాల్సిన డ్యూటీలను 16 గంటలు చేయిస్తున్నారు. దీని వలన లాభం ఎవరికి చేకూరుతుంది? మేనేజ్‌మెంట్ డిఎలు ఇచ్చింది. కాని ఏరియర్స్ ఇవ్వలేదు. ఈ ఆర్థికపరమైన అంశం వల్ల యాజమాన్యానికి లాభం చేకూరింది. డిఎ, ఏరియర్స్ కూడా ఇచ్చి ఉంటే సంస్థకి నష్టాలు తగ్గాయని చూపించుకోగలిగేవారా? 2017 వేతన సవరణ 2024లో చేయడం వల్ల సుమారు 7 సంవత్సరాలు పెరగాల్సిన పర్సనల్ కాస్ట్ తగ్గటం వల్ల నష్టాలు తగ్గినట్లుగా కనిపిస్తోంది. రిటైరైన ఉద్యోగులకు సెటిల్‌మెంట్స్ వెంటనే ఇవ్వకపోవటం వల్ల మరో 2 సంవత్సరాలు నష్టాలు తగ్గినట్టు కనిపిస్తున్నాయి. వేతన సవరణ బకాయిలు చెల్లించకపోవటం వల్ల నష్టాలు తగ్గినట్లు చూపించుకుంటున్నారు. 2013లో కార్మికులకు ఇచ్చినటువంటి ఫ్రింజ్ బెనిఫిట్స్, అలవెన్సులు ఇప్పటివరకు పాత వాటినే అమలు చేస్తున్నారు. కొత్త పేస్కేల్, కొత్త అలవెన్సులు అమలు చేయటం లేదు. అందువల్ల కూడా నష్టాలు తగ్గినట్లు చూపిస్తున్నారు. ఉదాహరణకు – 2013లో డ్రైవర్లకు డ్రైవింగ్ అలవెన్స్, కండక్టర్లకు స్టాండింగ్ అలవెన్స్ 480 రూపాయలుగా ఉంది. నేటికీ అదే అమలు జరుగుతోంది. 2017 కొత్త వేతన సవరణలో అలవెన్సులు పెంచకుండా పాతవాటినే మేనేజ్‌మెంట్ అమలు చేస్తూ రావటం వల్ల సంవత్సరానికి రూ.20 కోట్లు కేవలం ఈ ఒక్క అలవెన్స్ మీదనే మిగులుతోంది. మిగిలిన అలవెన్సులు కూడా పెంచి ఉన్నట్లయితే నష్టాలు తగ్గాయని చూపించుకోగలిగేవారా? ప్రజల అవసరాలకు అనుగుణంగా బస్సులు కొనకపోవడం కూడా నష్టాలు తగ్గటానికి కారణం. 11 సంవత్సరాలు రిక్రూట్‌మెంట్ లేకుండా చేయడం కూడా నష్టాలు తగ్గటానికి కారణం. కాంట్రాక్ట్ ఉద్యోగులను నియమించడం, నిర్దిష్ట కాలానికి పదోన్నతులు అమలు చేయకపోవడం కూడా నష్టాలు తగ్గటానికి కారణాలు తప్ప ట్రేడ్ యూనియన్లు లేకపోవడం కాదు. అంతేకాకుండా సిసిఎస్, పిఎఫ్ సంక్షేమ పథకాలకు ఇవ్వాల్సిన డబ్బు ఇవ్వకుండా నష్టాలు తగ్గినట్లు చూపించుకుంటున్నారు. పైన ఉదహరించిన అన్ని అంశాలపై సుమారు రూ.28 వేల కోట్లు కార్మికవర్గానికి చెల్లించకుండా నష్టాలు తగ్గినట్లు చూపించుకుంటున్నారు. దీనికి యూనియన్లను బలి చేస్తున్నారు. ఈ ధర్మసూక్ష్మాన్ని తెలుసుకోలేని కాంగ్రెస్ ప్రభుత్వం మేనేజ్‌మెంట్ ఆడుతున్న మైండ్‌గేమ్‌లో ఇరుక్కుపోయి ఆర్టీసి కార్మికుల ఓటు బ్యాంకుని దూరం చేసుకుంటోంది.

ట్రేడ్ యూనియన్ నాయకులు సంస్థలో జరుగుతున్న విషయాలన్నిటినీ గ్రహించి వారి అహం తగ్గించుకుని అవగాహన పెంచుకోవాలి. కార్మికుల విస్తృత ప్రయోజనాల కోసం నాయకులు ఓ మెట్టు దిగినా పర్వాలేదు. కార్మికులు కేంద్రంగా యూనియన్ తిరగాలే తప్ప నాయకులు కేంద్రంగా కార్మికులు వారి చుట్టూ తిరగడం సమంజసం కాదు. కార్మికుల హక్కులను కాపాడుకోవడం కోసం, కార్మిక వర్గ దీర్ఘకాలిక ప్రయోజనాల కోసం అన్ని యూనియన్లు ఐక్యం కావాలని ఆశిద్దాం.

**లాంగ్ లివ్ వర్కింగ్ క్లాస్ యూనిటీ – లాంగ్ లివ్ యూనిటీ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్**

**ఎస్.బాబు, అధ్యక్షుడు**

**టిజిఎస్ ఆర్‌టిసి ఎంప్లాయీస్ యూనియన్**

# చర్చలే పరిష్కారాన్ని చూపాలి


తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య పోలవరం – బనకచర్ల ప్రాజెక్టు పేరుతో కొత్త జల వివాదం తెరపైకి వచ్చింది. పోలవరం నుంచి గోదావరి జలాలను రాయలసీమలో కృష్ణా బేసిన్‌లో బనకచర్లకు, అక్కడి నుంచి పెన్నా బేసిన్‌లోని నెల్లూరు వరకు తరలించే ప్రాజెక్టు ఇది. దీనికి సంబంధించిన ప్రాథమిక సాధ్యాసాధ్యాల నివేదిక(పిఎఫ్ఆర్)ను కేంద్ర ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమర్పించడంతో తెలుగు రాష్ట్రాల మధ్య వివాదం ముదురుతోంది. దానిపై తెలంగాణ తీవ్ర అభ్యంతరం తెలిపింది. ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఢిల్లీకి వెళ్ళి కేంద్ర జలశక్తి మంత్రి సి.ఆర్.పాటిల్‌కు ఆ నివేదికను తిరస్కరించాలని విన్నవించారు. గోదావరి జలాలను కృష్ణా, పెన్నార్ బేసిన్‌లకు తరలించాలని అనుకుంటే తక్కువ ఖర్చుతో ఇచ్చంపల్లి – నాగార్జునసాగర్ లింక్ ద్వారా చేపట్టవచ్చనే ప్రత్యామ్నాయాన్ని కేంద్రానికి సూచించింది తెలంగాణ.

### ముందుకే వెళ్తున్న ఆంధ్రప్రదేశ్

అయితే, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వైఖరి మాత్రం ముందుకు వెళ్ళేందుకే సిద్ధమైనట్లు కనపడుతోంది. తమ పార్టీ మద్దతుతో కేంద్రంలో కొలువుదీరిన బిజెపి ప్రభుత్వం అండ ఎట్లాగో తనకే ఉంటుందనే ధీమా కావొచ్చు. ఇందుకు గత ఉదాహరణ కూడా ఉంది. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన కొద్ది మాసాల్లోనే ఖమ్మం జిల్లా నుంచి ఏడు మండలాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కలుపుతూ కేంద్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేసింది. అప్పట్లో కూడా ఎన్‌డిఎ భాగస్వామిగా ఉన్న టిడిపి పట్టుబట్టి ఆ పని సాధించుకుంది. పోలవరం ప్రాజెక్టులో మునిగిపోయే ఆ ఏడు మండలాలను ఆంధ్రప్రదేశ్‌లో కలిపితే తప్ప తాను ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనని, నాడు ప్రధాని మోదీతో గట్టిగా చెప్పడంతో, మొదటి కేబినెట్‌లోనే ఆర్డినెన్స్ వచ్చినట్లు ఇటీవల చంద్రబాబు ఆంధ్రప్రదేశ్ ఎన్‌డిఎ కూటమి ఎమ్మెల్యేల సమావేశంలో చెప్పినట్లు వార్తలు వచ్చాయి. అప్పట్లో టిడిపి అవసరం లేకుండానే ఆ ఏడు మండలాలను దక్కించుకోగలిగారు. ఇప్పుడు టిడిపి ఎంపిల మద్దతుపైనే ఆధారపడిన ప్రభుత్వం కేంద్రంలో ఉండడంతో పోలవరం–బనకచర్ల అనుసంధానం ప్రాజెక్టుకు అనుమతితో పాటు కేంద్ర సాయం సాధించుకుంటాననే ధీమా చంద్రబాబు నాయుడులో ఉన్నట్లుగా ఉంది. అందుకే ఆయన శరవేగంగా పావులు కదుపుతున్నారు.

ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలో భాగంగా జాతీయ ప్రాజెక్టుగా చేపడుతున్న పోలవరం ప్రాజెక్టును యథాతథంగా కాకుండా కొత్తగా బనకచర్లకు అనుసంధానం చేస్తూ చేపట్టడంపై తెలంగాణ ప్రధాన అభ్యంతరం. అంతే కాకుండా సముద్రంలో కలుస్తున్న వృథా జలాల పేరుతో 200 టిఎంసిల గోదావరి జలాలను ఇప్పుడు, అదనంగా 100 టిఎంసిలను తరువాత ఇతర బేసిన్‌లకు తరలించడం ద్వారా మన రాష్ట్ర రైతులపై ప్రభావం పడుతుందనే ఆందోళన. ఎందుకంటే, కృష్ణా నదీ జలాల వినియోగం ఇప్పటికీ అనేక వివాదాలు ఉన్నాయి. శ్రీశైలం కుడిగట్టు కాలువ నుంచి ఆంధ్రప్రదేశ్ ఎప్పటి నుంచో నీటిని తరలించుకొని పోతుండగా, తెలంగాణకు కృష్ణా జలాలు రావాల్సిన శ్రీశైలం ఎడమగట్టు కాలువ సొరంగ మార్గం మాత్రం ఇంకా పూర్తవ్వలేదు. ఈలోగానే ఆంధ్రప్రదేశ్ వైపు రాయలసీమ లిఫ్ట్, బనకచర్ల ప్రాజెక్టులను అనుమతులు లేకుండానే కదుపుతోంది. తెలంగాణకు రావాల్సిన నీటి వాటా ను పూర్తిగా ఎస్ఎల్‌బిసి డ్రాయింగ్ పాయింట్ వరకు రాకుండానే ఎగువన ముందే తోడేసే ప్రమాదం వాటితో ఉందనే తెలంగాణ నిపుణుల వాదన. మరోవైపు పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతలకు కూడా ఎపి అడ్డంకులు సృష్టిస్తున్నది. ఈ నేపథ్యంలో పోలవరం ప్రాజెక్టు నుండి బనకచర్లకు నీటిని తరలించడం ద్వారా భవిష్యత్తులో ఆ రాష్ట్రంలో నీటి ఇబ్బంది తలెత్తకుండా ఆంధ్రప్రదేశ్ ముందు జాగ్రత్త పడుతున్నది.





ఇది తన స్వంత నిధులతోనే కాకుండా కేంద్ర సహాయం, జాతీయ నదుల అనుసంధానం ద్వారా కేంద్ర ప్రభుత్వంతో పని చేయించేందుకు పెన్నార్ బేసిన్ వరకు కలిపినట్లు స్పష్టవుతుంది. ఎవ్వరినీ సంప్రదించకుండా ఏకపక్షంగా రూ.82వేల కోట్లు వ్యయమయ్యే ఈ ప్రాజెక్టును చేపట్టడంపై ఆంధ్రప్రదేశ్‌లోనే అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. పెండింగ్‌లో ఉన్న హంద్రీ–నీవా సుజల స్రవంతి వంటి పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలని అక్కడి రాజకీయ పార్టీలు, పలు సంఘాల నుంచి డిమాండ్‌లు కూడా వస్తున్నాయి.

### సరైన దిశలో తెలంగాణ అడుగులు

పోలవరం ప్రాజెక్టులో ఆంధ్రప్రదేశ్ మార్పులు చేస్తూ కొత్తగా ముందుకు తీసుకువచ్చిన ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వం వెంటనే మేల్కొంది. కేంద్ర ప్రభుత్వానికి అభ్యంతరం చెబుతూ లేఖలు రాసింది. అన్నిటిని మించి రాజకీయ పార్టీలకు చెందిన ఎంపిలతో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి పరిస్థితిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సాకల్యంగా వివరించడం మంచి పరిణామం. అయితే, కేవలం ఎంపిలకే పరిమితం చేయకుండా అన్ని రాజకీయ పార్టీలతో అఖిలపక్షసమావేశం పెడితే బాగుండేది. ఇప్పటికైనా మించిపోయింది లేదు... రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టుల పరిస్థితి, కొత్త ప్రాజెక్టులకు అవకాశాలు, ప్రాధాన్యతా క్రమంలో నిర్మాణం, నీటి వాటాను ఒడిసిపట్టుకోవడం తదితర అంశాలపై ఇరిగేషన్ నిపుణుల, రాజకీయ పార్టీలతో వర్క్‌షాప్ నిర్వహించి సమగ్ర జలవిధానాన్ని రూపొందించడం మంచిదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అధికారంలోకి ఎవ్వరు వచ్చినా దాని ఆధారంగా ముందుకు సాగితే క్రెడిట్ గేమ్‌కు తావుండకుండా రాష్ట్ర ప్రయోజనాలే ముందుంటాయి.

### నిర్ణయాలు అమలైతేనే చర్చలకు సార్థకత

ఇటీవల ముఖ్యమంత్రిగా మరోటర్మ్‌లో ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ఒక ఛానల్‌కు చంద్రబాబు నాయుడు ఇచ్చిన ఇంటర్వ్యూలో త్వరలో తెలంగాణలో కూడా టిడిపి పార్టీ పటిష్ఠతపై దృష్టి సారించాలన్న తన మనోగతాన్ని పంచుకున్నారు. అదే సమయంలో రెండు రాష్ట్రాలపై ప్రభావం చూపే పోలవరం–బనకచర్ల ప్రాజెక్టుపై ముందుకుసాగుతుండడం వైరుధ్యం. తెలంగాణ ప్రభుత్వంతో మాట్లాడేందుకు సిద్ధమని, వారి ప్రశ్నలకు సమాధానం ఇస్తానని చంద్రబాబు చెప్పిన మాటలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సైతం స్పందిస్తూ అవసరమైతే మూడు నాలుగు రోజులైనా చర్చించేందుకు సిద్ధమని సానుకూలత వ్యక్తం చేశారు. కాగా, కేంద్ర జలశక్తి మంత్రి ఆధ్వర్యంలో ఇరువురు ముఖ్యమంత్రులు సభ్యులుగా ఉండే అపెక్స్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేస్తానని కేంద్ర జలశక్తి మంత్రి సి.ఆర్.పాటిల్ హామీ ఇచ్చినట్లు మంత్రి ఉత్తమ్‌కుమారెడ్డి ఆయనతో సమావేశమైన తరువాత ఢిల్లీలో చెప్పారు. అంతకు ముందు ఉభయ రాష్ట్రాల ముఖ్యమంత్రుల మధ్య సమావేశంపై జూన్ 23న జరిగే తెలంగాణ క్యాబినెట్ సమావేశంలో చర్చించి నిర్ణయిస్తామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. వారిరువురి మధ్య ముఖ్యమంత్రుల హోదాలో గత ఏడాది జులై 6న ప్రజాభవన్‌లో సమావేశం జరిగినా, అందులో అనుకున్న అంశాలపై పెద్దగా ముందడుగు పడలేదు. ఇప్పుడు కూడా ఎంతవరకు చర్చలు ఫలిస్తాయో చూడాలి. ఏసమస్యకైనా చర్చల ద్వారానే పరిష్కారమని నానుడి. చర్చలే కాదు.. వాటిలో తీసుకున్న నిర్ణయాలను కూడా దక్షతతో అమలు చేస్తేనే సార్థకత. అది జరగాలని అందరి ఆకాంక్ష. లేదంటే ఉభయ రాష్ట్రాల మధ్య ఇదొక రాజకీయ వివాదంగా మారి తెలుగు ప్రజల మధ్య ఎడాన్ని పెంచుతుందనడంలో సందేహం లేదు.



# జాతీయం
NATIONAL & GENERAL NEWS

## హైకోర్టులు రెవెన్యూ శాఖకు 'కస్టోడియన్' కాదు

### బాంబే హైకోర్టు ఆదేశాలపై 'సుప్రీం' స్టే

**న్యూఢిల్లీ :** హైకోర్టులు రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌కు కస్టోడియన్ కాదని సుప్రీం కోర్టు తలంటింది. ఒక సంస్థకు రూ.256.45 కోట్లు వాపసు చేయాలని జారీ చేసిన ట్రిబ్యునల్ ఆదేశాలపై బాంబే హైకోర్టు స్టే విధించడాన్ని సవాల్ చేస్తూ దాఖలు చేసిన పిటిషన్ విచారణ సందర్భంగా అత్యున్నత న్యాయస్థానం ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. బెలాపూర్ కమిషనరేట్‌లోని సెంట్రల్ ఎక్సైజ్, సిజిఎస్‌టి కమిషనర్ దాఖలు చేసిన అప్పీల్ నిర్వహించదగినది కాదని తేల్చిన తర్వాత, హైకోర్ట్ ఆ ఉత్తర్వుపై స్టే ఇవ్వలేదని న్యాయమూర్తులు జస్టిస్ ఉజ్జల్ భుయాన్, జస్టిస్ మన్‌మోహన్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ప్రాథమికంగా గుర్తించింది. హైకోర్టు రెవెన్యూకు కస్టోడియన్ ఏమీ కాదని అత్యున్నత న్యాయస్థానం జూన్ 12న హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుపై స్టే విధించిన సందర్భంగా వ్యాఖ్యానించింది.హైకోర్టు ఆర్డర్‌ను సవాల్‌చేస్తూ ఒక సంస్థ దాఖలు చేసిన వ్యాజ్యంపై విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం ఈ ఆదేశాన్ని జారీ చేసింది. పిటిషన్‌పై ఆరువారాలలో రెవెన్యూ శాఖ స్పందనను కోరుతూ బెంచ్ నోటీసులు జారీ చేసింది.

# మంచు శిఖరం నుంచి లంగరు వేసిన నౌకల దాకా...

### దేశమంతా యోగాసనాలు

### ఎపిలోని విశాఖలో వేడుకలకు ప్రధాని మోదీ నాయకత్వం



**న్యూఢిల్లీ :** పదకొండవ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని భారతదేశం అంతటా లక్షలాది మంది తమ యోగా మ్యాట్లను పరిచి ధ్యానం చేశారు. సియాచిన్ హిమానీనదం మంచు శిఖరాల నుండి విశాఖపట్నంలో లంగరు వేసిన నావికా నౌకల వరకు, భారత సాయుధ దళాలు దేశవ్యాప్తంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని కూడా జరుపుకున్నాయి. క్రమశిక్షణ, అంతర్గత శక్తి పట్ల వారి నిబద్ధతను పునరుద్ఘాటించాయి. అనేక మంది కేంద్ర మంత్రులు, గవర్నర్లు, ముఖ్యమంత్రులు దేశంలోని వివిధ మూలల్లో యోగా ఆసనాలు వేశారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆంధ్రప్రదేశ్‌లోని తీరప్రాంత నగరం విశాఖపట్నం నుండి వేడుకలకు నాయకత్వం వహించారు. తెల్లని దుస్తులు ధరించిన మోదీ విశాఖపట్నంలోని ఆర్‌కె బీచ్‌లో సామూహిక యోగా ప్రదర్శనకు నాయకత్వం వహించారు. ప్రపంచం మొత్తం ఏదో ఒక రకమైన ఉద్రిక్తతలను ఎదుర్కొంటున్న సమయంలో యోగా శాంతి దిశను చూపుతుందని, ఏకత్వాన్ని తెస్తుందని చెప్పారు. యోగా అనేది మానవాళి శ్వాస తీసుకోవడానికి, సమతుల్యం కావడానికి, మళ్ళీ సంపూర్ణంగా మారడానికి అవసరమైన విరామ బటన్' అని ఆయన అన్నారు. ఈ సంవత్సరం అంతర్జాతీయ యోగా దినోత్సవ ఇతివృత్తం 'ఒకే భూమి, ఒకే ఆరోగ్యం' కోసం యోగా అని ఆయన అన్నారు. ఇది భూమిపై ఉన్న ప్రతి జీవి ఆరోగ్యం పరస్పరం అనుసంధానించబడిందనే లోతైన సత్యాన్ని ప్రతిబింబిస్తుందన్నారు. మానవ శ్రేయస్సు ఆహారాన్ని పండించే నేలస్థితిపై, నీటిని ఇచ్చే నదులపై, పర్యావరణ వ్యవస్థను పంచుకునే జంతువుల ఆరోగ్యంపై, పోషించే మొక్కలపై ఆధారపడి ఉంటుందని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కాగా, ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌లోని పోలీస్ లైన్స్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పాల్గొన్నారు. యోగాను భారతదేశ మృదువైన శక్తికి ఒక ప్రకాశవంతమైన ఉదాహరణగా ఆమె అభివర్ణించారు.అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఉపరాష్ట్రపతి సందేశానిస్తూ యోగా కాలాతీత జ్ఞానాన్ని ఇస్తుందని, మానవాళిని ఆరోగ్యం, సామరస్యంతో ఏకం చేయడానికి సరిహద్దులను దాటిస్తుందన్నారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ జమ్ముకశ్మీర్ ఉధంపూర్‌లోని ఆర్మీ నార్తర్న్ కమాండ్ దళాలతో యోగా సెషన్‌లో చేరారు. ఆర్మీ స్టాఫ్ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది కూడా ఈ సెషన్‌లో పాల్గొన్నారు. యోగాను సాధువులు, రుషులకే పరిమితం అని భావించేవారు. కానీ నేడు, న్యూయార్క్ టైమ్స్ స్క్వేర్ నుండి ఐఫిల్ టవర్ సమీపంలోని పచ్చిక బయళ్ల వరకు ప్రజలు చాపలపై 'సూర్య నమస్కారం' చేస్తున్నారు. ఇది ఒక అద్భుతం కంటే తక్కువా?' అని రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు ఢిల్లీలోని కర్తవ్య పథ్‌లో యోగా దినోత్సవ వేడుకలకు కేంద్ర ఆరోగ్య మంత్రి జెపి నడ్డా నాయకత్వం వహించగా, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్, వివిధ దేశాల రాయబారులు, దౌత్య దళాల ఇతర సభ్యులతో కలిసి రాజధాని నెహ్రూ పార్క్‌లో యోగా ఆసనాలు వేశారు. ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా యమునా నది ఒడ్డున ఆసనాలు వేశారు. ఉత్తరప్రదేశ్‌లో, గవర్నర్ ఆనందిబెన్ పటేల్ రాజ్ భవన్‌లో జరిగిన యోగా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ గోరఖ్‌పూర్‌లో జరిగిన వేడుకలకు నాయకత్వం వహించారు. హర్యానాలో, కురుక్షేత్రలోని బ్రహ్మ సరోవర్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో ముఖ్యమంత్రి నయాబ్ సింగ్ సైనీతో పాటు యోగా గురువు రామ్‌దేవ్ కూడా పాల్గొన్నారు. యోగా కేవలం వ్యాయామ రూపం మాత్రమే కాదు, ఆరోగ్యంగా జీవించడానికి ఒక ముఖ్యమైన శాస్త్రం కూడా అని సైనీ అన్నారు. బాస్కా జిల్లాలోని సల్బరిలో జరిగిన యోగా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ మాట్లాడుతూ 'యోగా ఒక వ్యక్తి శారీరక, మానసిక, ఆధ్యాత్మిక అంశాలను అనుసంధానిస్తుంది. సంతృప్తికరమైన జీవితాన్ని గడపడానికి సహాయపడుతుంది' అని చెప్పారు.

గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ పాఠశాల ఉపాధ్యాయులకు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండటానికి ప్రతిరోజూ 15 నిమిషాలు విద్యార్థులతో యోగా సాధన చేయాలని విజ్ఞప్తి చేశారు. బీహార్‌లో, గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ రాజ్ భవన్‌లోని దర్బార్ హాల్‌లో ఏర్పాటు చేసిన శిబిరంలో యోగా సాధన చేశారు. డిసెంబర్ 2014లో, ఐక్యరాజ్యసమితి జూన్ 21ని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించింది. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని స్థాపించే ముసాయిదా ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ తీర్మానాన్ని భారతదేశం ప్రతిపాదించింది. రికార్డు స్థాయిలో 175 సభ్య దేశాలు ఆమోదించాయి.

# ఓటర్ల గోప్యతకు భంగం

### పోలింగ్ స్టేషన్ల వెబ్ కాస్టింగ్ ఫుటేజీని బహిర్గతం డిమాండ్లపై ఇసి వెల్లడి




**న్యూఢిల్లీ :** పోలింగ్ స్టేషన్ల వెబ్ కాస్టింగ్ ఫుటేజీని బహిరంగపర్చాలన్న డిమాండ్లపై కేంద్ర ఎన్నికల సంఘం స్పందించింది. పోలింగ్ స్టేషన్ల వీడియో ఫుటేజీని షేర్ చేయడం అంటే ఓటర్ల గోప్యత, భద్రతను ఉల్లంఘించడమే అవుతుందని అభిప్రాయపడింది. ఫుటేజీని విడుదల చేయాలనే డిమాండ్లు ప్రజాస్వామ్య ప్రక్రియను కాపాడేలా, పారదర్శకతను ప్రోత్సహించేలా కనిపిస్తున్నప్పటికీ అవి వాస్తవానికి ప్రతికూల ప్రభావం చూపుతాయని పేర్కొంది. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ సిసి టివి ఫుటేజీలు బహిరంగపర్చాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో ఇసి అధికారులు ఈ తరహా వ్యాఖ్యలు చేశారు.

**'అలా చేయడం చట్ట విరుద్ధం'**

పోలింగ్ స్టేషన్లలోని వీడియో ఫుటేజీని బహిరంగపర్చడం ప్రజా ప్రాతినిధ్య చట్టం 1950, 1951 ప్రకారం, అలాగే గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల ప్రకారం పూర్తిగా చట్టం విరుద్ధమని ఇసి అధికారులు పేర్కొన్నారు. పోలింగ్ ప్రక్రియ ఫుటేజీని షేర్ చేయడం వల్ల ఎవరు ఓటు వేశారో లేదా గైర్హాజరయ్యారో గుర్తించడం సులభతరం అవుతుందని తెలిపారు. అప్పుడూ ఓటు వేసినవారు, వేయనవారు సమాజ వ్యతిరేక శక్తుల నుంచి ఒత్తిడి, వివక్ష, బెదిరింపులకు గురవుతారని అభిప్రాయపడ్డారు. 'ఒక నిర్దిష్ట బూత్‌లో ఏదైనా రాజకీయ పార్టీకి తక్కువ ఓట్లు వస్తే, సిసిటివి ఫుటేజ్ ద్వారా ఏ ఓటరు తమకు ఓటు వేశారో? ఏ ఓటరు ఓటు వేయలేదో? సులభంగా గుర్తించవచ్చు. ఆ తర్వాత రాజకీయ పార్టీలు వారిని వేధించవచ్చు. బెదిరింపులకు పాల్పడవచ్చు. కచ్చితంగా చెప్పాలంటే ఇసి సిసిటివి ఫుటేజ్‌ను 45 రోజుల పాటు ఉంచుతుంది. సిసిటివి ఫుటేజ్‌లు, వెబ్ కాస్టింగ్ ఇసి అంతర్గత పర్యవేక్షణ యంత్రాంగాలు. ఎన్నికల ప్రక్రియలో చట్టబద్ధంగా తప్పనిసరి కాదు. ఎన్నికల ఫలితంపై 45 రోజుల్లోగా ఎలాంటి ఫిర్యాదులు రాకపోతే ఆ ప్రక్రియకు సంబంధించిన సిసిటివి కెమెరా రికార్డింగ్‌లు, వెబ్ కాస్టింగ్, వీడియో ఫుటేజీలను తొలగిస్తాం. అయితే, ఇటీవల ఈ రికార్డులను దుర్వినియోగం చేసి కొందరు సోషల్ మీడియాలో తప్పుడు సమాచారం, కథనాలను వ్యాప్తి చేస్తున్నారు. 45 రోజుల్లోపు ఎన్నికల ఫలితంపై పిటిషన్ దాఖలు చేస్తే సిసిటివి ఫుటేజ్‌ను తొలగించము. ఓటరు గోప్యత విషయంలో ఎప్పుడూ రాజీ పడబోం' అని ఇసి అధికారులు పేర్కొన్నారు.

**ఎన్నికల వీడియోలు– 45 రోజుల తర్వాత తొలగించండి : ఇసి**

ఎన్నికల సరళికి సంబంధించిన వీడియోలను దుర్వినియోగం చేసి తప్పుడు కథనాలు సృష్టించే ప్రమాదం ఉన్న నేపథ్యంలో ఇటీవల కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్నికల ఫలితంపై 45 రోజుల్లోగా ఎలాంటి ఫిర్యాదులు రాకపోతే ఆ ప్రక్రియకు సంబంధించిన సిసిటివి కెమెరా రికార్డింగ్‌లు, వెబ్ కాస్టింగ్, వీడియో ఫుటేజ్‌లను తొలగించాలని రాష్ట్ర ఎన్నికల అధికారులను ఆదేశించింది. దీనికి సంబంధించి రాష్ట్రాల ఎన్నికల ప్రధాన అధికారులకు మే 30న లేఖలు పంపగా ఆ విషయం తాజాగా బయటపడింది. అయితే, ఇటీవల పోలింగ్ స్టేషన్ల వీడియో ఫుటేజీలను దుర్వినియోగం చేసి కొందరు సోషల్ మీడియాలో తప్పుడు సమాచారం, కథనాలను వ్యాప్తి చేస్తున్నట్లు ఎన్నికల సంఘం దృష్టికి వచ్చింది. ఈ నేపథ్యంలో ఎన్నికల అధికారులకు ఇసి పలు ఆదేశాలు జారీ చేసింది.

# ముగ్గురు అధికారులను తొలగించండి

### ఎయిరిండియాకు డిజిసిఎ షోకాజ్ నోటీసు

**న్యూఢిల్లీ :** అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటన నేపథ్యంలో ఎయిరిండియాకు చెందిన ముగ్గురు అధికారులపై వేటు పడింది. డివిజనల్ ఉపాధ్యక్షుడు సహా ముగ్గురు సీనియర్ అధికారులను తొలగించాలని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డిజిసిఎ) ఎయిరిండియాను ఆదేశించింది. సిబ్బంది షెడ్యూలింగ్, రోస్టర్ బాధ్యతల నుంచి ఆ ముగ్గుర్ని తప్పించాలని సూచించింది. వారిపై అంతర్గత క్రమశిక్షణకు సంబంధించి విచారణ జరిపి పది రోజుల్లో నివేదిక సమర్పించాలని డిజిసిఎ సూచించింది. డిజిసిఎ రోస్టరింగ్ బృందంలోని ముగ్గురు ఎయిర్ ఇండియా అధికారులను విధుల నుంచి తొలగించాలని ఎయిర్ ఇండియాను ఆదేశించింది. వారు పదేపదే నిబంధనలను ఉల్లంఘించారని పేర్కొం ది. భవిష్యత్ ఆడిట్/ తనిఖీల్లో ఏమైనా ఉల్లంఘటనలు జరిగినట్లు గుర్తి స్తే కచ్చితంగా కఠిన చర్యలు తీసుకుంటామని, జరిమానాలు, లైసెన్స్ సస్పెన్షన్, ఆపరేటర్ అనుమతుల ఉపసంహరణ లాంటి కఠిన చర్య లు తప్పవని నోటీసులో పేర్కొంది.

**డిజిసిఎ ఆదేశాలను పాటిస్తాం: ఎయిర్ ఇండియా**

డిజిసిఎ ఆదేశాలను అమలు చేసినట్లు ఎయిర్ ఇండియా ప్రకటించింది. సదరు అధికారులపై చర్యలు తీసుకున్నట్లు తెలిపింది. 'ఇకపై ఐఒసిసి ప్రత్యేక పర్యవేక్షణ చేస్తారు. భద్రత ప్రోటోకాల్‌లను కచ్చితంగా పాటిస్తాం' అని పేర్కొంది. విమాన ప్రయాణ సమయ నియమాలను ఉల్లంఘించినందుకు డిజిసిఎ ఎయిర్ ఇండియా అకౌంటబుల్ మేనేజర్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. 'స్పాట్ చెక్ సమయంలో, ఎ యిర్ ఇండియా అ కౌంటబుల్ మేనేజర్ మే 16, 17 తేదీల్లో బెంగళూరు నుంచి లండన్‌కు రెండు వి మానాలు నడిపారని గుర్తించాం. ఈ రెండూ నిర్దేశిత 10 గంటల సమయ పరిమితి కంటే మించిపోయాయి.


తెలంగాణ ప్రభుత్వము
జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూ సేకరణ)
నాగర్‌కర్నూల్ జిల్లా

G2/714/2025 Dt: 02.06.2025
Gaz. No.54/2025

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19 (1) ప్రకారము

ఫారం. 6, ప్రాథమిక ప్రకటన

నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండలంలోని వెల్దండ గ్రామం వద్ద ప్యాకేజి నెం.29 డిస్ట్రిబ్యూటరి-82 యొక్క మేజర్ 30 కెనాల్ గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన **ఎ.0.30 గుంటలు /సెంట్లు** భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా డిస్ట్రిబ్యూటరి-82 యొక్క మేజర్ 30 కెనాల్ నిమిత్తం సేకరించవలసిన అవసరం ఉన్నదని ప్రత్యేక ఉప కలెక్టర్ (భూసేకరణ) యం.జి.ఎల్.ఐ.యస్.పి నాగర్‌కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి ఎ॥లు 0.30 గు॥ భూమి డిస్ట్రిబ్యూటరి-82 యొక్క మేజర్ 30 కెనాల్ నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను ప్రాథమిక ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

షెడ్యూల్

గ్రామము: వెల్దండ మండలం: వెల్దండ జిల్లా: నాగర్ కర్నూల్

| క్ర. సం. | సర్వే నం./సబ్ డి. నం. | పట్టా/ఇనాం etc., | భూమి రకం | సేకరించు విస్తీర్ణం | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైనా హక్కులు గల యితర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు | | నిర్మాణములు | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 51/1 | పట్టా | మెట్ట | 0.30 | కృష్ణారెడ్డి తండ్రి పుల్లారెడ్డి (0.20) వెంకట్ రెడ్డి తండ్రి (0.10) గోపిరెడ్డి వెజయేందర్ తండ్రి మోహన్ రెడ్డి సాదు నర్సింహ్మారెడ్డి తండ్రి జంగారెడ్డి బొక్క జంగారెడ్డి తండ్రి శివారెడ్డి కె. వెంకట రెడ్డి తండ్రి పుల్లారెడ్డి | 50 | 53 | 297 | 52 | లేవు | లేవు | లేవు | లేవు |
| | | మొత్తం | | 0.30 | | | | | | | | | |

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19 (1)ని అనుసరించి సంబంధిత వ్యక్తులందరి దృష్టికి ఇట్టి విషయాన్ని తెస్తూ ఈ ప్రకటన జారీ చేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 12 లో గల అధికారాలను అనుసరించి జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్ గారు, ప్రత్యేక ఉపకలెక్టరు, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్ కర్నూల్, మరియు వారి సిబ్బందికి సదరు భూమిలో ప్రవేశించి సర్వే మరియు యితర పనులు చేపట్టుటకు అధికారమివ్వనైనది. ఇట్టి భూసేకరణకు అవసరమైన భూమిల యొక్క నక్షా సదరు కార్యాలయము నందు కార్యాలయపు పనివేళలలో పరిశీలించవచ్చును.

సదరు చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి జిల్లా కలెక్టరు గారి అనుమతి లేకుండా షెడ్యూల్లో ప్రకటించిన భూములకు సంబంధించి క్రయ, విక్రయాలు లేదా ఏవిధమైన లావాదేవిలు జరుపరాదని తెలియచేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 15 ననుసరించి ప్రతిపాదిత భూసేకరణ పై ఏమైన అభ్యంతరములుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల సంబంధిత వ్యక్తులు ఈ ప్రకటన ప్రచురించబడిన తేది నుండి 60 (అరువది) దినములలోగా ప్రత్యేక ఉప కలెక్టరు, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్ గారి ఎదుట అభ్యర్థనలు దాఖలు చేసుకోనవచ్చును.

భూసేకరణ తల పెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో సీకరించబడవు.

పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్ కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

ఇట్టి ప్రతిపాదించిన భూసేకరణ తెలంగాణ ప్రభుత్వము నీటిపారుదల శాఖ G.O.Ms.No. 51, తేది.25.07.2017 ద్వారా భూసేకరణ, నష్ట పరిహారము, పునరావాస, పునరుపాధి కల్పన చట్టము, 2013 లోని అధ్యాయము- II మరియు అధ్యాయము-III అనగా సామాజిక ప్రభావిత అధ్యాయము మరియు ఆహార భద్రత నుండి మినహాయింపును ఇవ్వడము జరిగినది.

సం/- స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే), యూనిట్-1,యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్
సం/- అదనపు కలెక్టర్ నాగర్‌కర్నూల్
సం/- జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్

DIPR RO NO.260/LA/PP/Advt/Pub/2025-26



తెలంగాణా ప్రభుత్వము
కలెక్టర్ కార్యాలయం, హనుమకొండ
రెవెన్యూ (భూ సేకరణ ) శాఖ

ఫారం - VII
నోటిఫికేషన్

(చట్టం-30/2013 లోని సెక్షన్ 11(1) లోని సబ్ రూల్ -1, రూల్ 19 ప్రకారం)

కలెక్టర్ ఫైల్ నెం.జి /1341/2017-7 తేది: 10.06.2025
ఆర్.డి.ఓ. ఫైల్ నెం. జి2/638/2024 తేది: 05.05.2025
గెజిట్ నెం. 35/HNK/2025 తేది: 16.05.2025

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలము మల్లారం గ్రామ పరిధిలో ఈ దిగువ షెడ్యులు నందు చూపబడిన భూమి విస్తీర్ణము (0.21) గుంటలు ప్రజా ప్రయోజనార్థమై అనగా Minor 1L of Distributory- 6 on Gouravelly Right Side Main Canal of Gouravelly Canal Project from 0.000 to 0.175km అవసరమున్నదని తెలంగాణా ప్రభుత్వము/ జిల్లా కలెక్టర్ హనుమకొండ గారు భావిస్తున్నారు. కావున ఇట్టి ప్రకటన జారిచేయనైనది.

ఇట్టి ప్రతిపాదించిన భూసేకరణను 2013 భూసేకరణ చట్టంలోని Chapter-II & Chapter-III అనగా సామాజిక ప్రభావిత అధ్యయనము మరియు ఆహార భద్రత నుండి భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత & హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు, 2013, (తెలంగాణా సవరణ) చట్టము 2016 లోని సెక్షన్ 10 (ఎ) ద్వార మినహా యింపు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేయనైనది.

షెడ్యులు

| క్రమ సంఖ్య | సర్వే నంబరు | భూమి రకం (ఖుష్కి / తరి) | పట్టా / అసైన్డ్ / ప్రభుత్వ | సేకరించు విస్తీర్ణం (ఎ.గుం.) | పట్టాదారు(ల) పేరు(లు) తండ్రి/భర్త పేరుతో సహా | అనుభవదారు (ల) పేరు(లు) తండ్రి / భర్త పేరుతో సహా / ప్రస్తుతము మొఖ ఉన్నవారు | సేకరించు విస్తీర్ణం | ఇతర వివరములు |
|---|---|---|---|---|---|---|---|---|
| గ్రామం: మల్లారం మండలం: భీమదేవరపల్లి జిల్లా: హనుమకొండ | | | | | | | | |
| 1 | 944 | ఖుష్కి | పట్టా | 0-10.5 | మహ్మద్ హాజిమియా S/o యాకుబ్ Md సలిమా W/o హాజిమియా | Md. హాజిమియా S/o యాకుబ్ | 0-10.5 | |
| 2 | 943 | ఖుష్కి | పట్టా | 0-10.5 | బోనగాని మొగిలి S/o వెంకటయ్య బోనగాని మొగిలి S/o వెంకటయ్య బోనగాని వెంకటయ్య S/o కొంరయ్య పాతపెల్లి పెద్దాపురం S/o మల్లయ్య మాడిశెట్టి రవీందర్ S/o వెంకట్ నారాయణ | బోనగాని సమయ్య; రోడ్డు; పాతపెల్లి యాదగిరి S/o కనకయ్య | 0-08; 0-01.5; 0-01 | |
| మొత్తం విస్తీర్ణం | | | | 0.21 గుంటలు | | మొత్తం విస్తీర్ణం | 0.21 గుంటలు | |

ఇట్టి ప్రకటన భూ సేకరణలో సముచిత పరిహారము మరియు పారదర్శకత, పునరావాస, పునరాశ్రయ హక్కు చట్టం-2013 (నెం.30/2013) లోని నియమంలోని సెక్షన్-11(1) ప్రకారం సంబంధిత యజమానులకు సరియైన భూ నష్ట పరిహారం చెల్లించుటకుగాను ఇట్టి ప్రకటన జారీచేయనైనది.

భూమి యొక్క ప్లాన్ మరియు వివరములు జిల్లా కలెక్టర్, హనుమకొండ మరియు రెవెన్యూ డివిజనల్ అధికారి, హనుమకొండ గారి కార్యాలయములో లభ్యము గలదు. సంబంధిత వ్యక్తులు ఏదైనా పనిదినములలో కార్యాలయ సమయములో తనిఖీ చేసుకోవచ్చును, జిల్లా కలెక్టర్, హనుమకొండ గారు భూ సేకరణ అధికారి & రెవెన్యూ డివిజనల్ అధికారి, హనుమకొండ గారిని మరియు వారి సిబ్బందిని ఇట్టి భూ సేకరణకు సంభందించి సెక్షన్-12 ప్రకారం పైన తెలిపిన భూములలో ఏదైనా ప్రదేశములో ప్రవేశించి సర్వే భూమి కొలతలు తీసుకొనుటకు మరియు ఇత్యాది పనులు చేపట్టడానికి అనుమతించనైనది.

సదరు చట్టములోని సెక్షన్ 11 (4) ననుసరించి, సేకరణకు ప్రతిపాదించిన భూములందు జిల్లా కలెక్టర్, హనుమకొండ గారి అనుమతి లేకుండా, ఇట్టి ప్రాథమిక ప్రకటన జారీ చేసిన తేది నుండి జాబితాలో ప్రకటించిన భూములకు సంబందించి క్రయ విక్రయాలు లేదా ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని తెలియజేయనైనది.

ప్రతిపాదిత భూసేకరణపై ఏమైనా అభ్యంతరములు గాని ఆక్షేపణలు గాని ఉన్న యెడల పరిష్కారము కొరకు ప్రభావితమైన/ప్రయోజనము గల వ్యక్తులందరూ, సదరు చట్టములోని సెక్షన్ (15) ననుసరించి. ఇట్టి ప్రకటన ప్రచురించబడిన తేది నుండి (60) దినములలోగా జిల్లా కలెక్టర్, హనుమకొండ గారికి / అధీకృత అధికారి గారికి లిఖిత పూర్వకంగా దాఖలు చేసుకోవచ్చును.

సం/- భూసేకరణ అధికారి మరియు రెవెన్యూ డివిజనల్ అధికారి హనుమకొండ
సం/- అదనపు కలెక్టర్ హనుమకొండ
సం/- జిల్లా కలెక్టర్ హనుమకొండ

DIPR RO NO.265/LA/PP/Advt/Pub/2025-26



తెలంగాణ ప్రభుత్వం
వనపర్తి జిల్లా గెజిట్
అథారిటీ ద్వారా అసాధారణ ప్రచురణ

ఫారం-VII
రూఢి ప్రకటన

(భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనాలో పారదర్శకత మరియు హేతు బద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టము 2013 (కేంద్రం చట్టం 30/2013) యొక్క సేక్షన్ 19 (1) మరియు రాష్ట్ర రూల్ 25 (1) నుసరించి)

No. 10/2025 తేది: 05.06.2025
No: G/144/2025 తేది: 05.06.2025

ఈ దిగువ నిర్దిష్ట పరిచిన వనపర్తి జిల్లా శ్రీరంగాపూర్ మండలం నాగరాల గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యుల్‌లో ఉదహరించిన **499.37Sq. Mts** భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా 'Acquisition of Lands of (2) plots submerged under Rangasamudram Balancing Reservoir' అవసర నిమిత్తం భూమి సేకరించనైనది.

కావున వనపర్తి జిల్లా శ్రీరంగాపూర్ మండలంలోని నాగరాల గ్రామములో వున్న భూమి విస్తీర్ణము **499.37 Sq. Mts** గల భూమి ఈ క్రింది అనుబంధంలో చూపిన వానిని పైన చూపిన ప్రాజెక్టు నిర్మాణంనకు అవసరమైనందున భూమిని సేకరించుటకు ప్రకటన (డిక్లరేషన్) జారీ చేయనైనది.

షెడ్యూల్

| క్ర.సం. | సర్వే నెం. | భూ సేకరణ భూమి | | | అనుభవ దారుడు | సరిహద్దులు | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | | | 4 | 5 | 6 | 7 | 8 |
| 1 | 453 | 0 | 300.57 | 300.57 | టి.దేవిరెడ్డి తండ్రి కృష్ణరెడ్డి | - | - | - | - |
| | | 0 | 198.80 | 198.80 | | | | | |
| మొత్తం | | | 499.37 | 499.37 | | | | | |

సెక్షన్ 15 (కేంద్ర చట్టం 30 / 2013) క్రింద భూసేకరణ పై వచ్చిన అభ్యంతరాలను పరిశీలించిన పిదప ఇట్టి ప్రకటన (డిక్లరేషిన్) జారీ చేయునైనది.

భూసేకరణ తలపెట్టిన భూమిలో, బొగ్గు, ఇనుము, స్లెట్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూమిలలో లేదా కొంత భాగములో అభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్ట్ కు నిర్మాణములకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును లేనిచో స్వీకరించబడవు.


పైన చూపిన భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైన పని దినములలో మరియు కార్యాలయము పని వేళలలో భూసేకరణ ప్రత్యేక ఉప కలెక్టర్ భీమా ప్రాజెక్ట్, ఆర్.ఎల్.ఐ.ఎస్.పి.-2 పెబ్బేర్ గారి కార్యాలయములో పరిశీలించుకొను నిమిత్తము అందుబాటులో ఉండును .

సం/- ప్రత్యేక ఉప కలెక్టర్ భూసేకరణ ఆర్.ఎల్.ఐ.ఎస్.పి., యూనిట్-2 పెబ్బేర్
సం/- అదనపు కలెక్టర్, వనపర్తి
సం/- జిల్లా కలెక్టర్, వనపర్తి.

DIPR RO NO.248/LA/PP/Advt/Pub/2025-26


# ఇది పూర్తిగా మ్యాచ్ ఫిక్సింగ్

### సమాధానాలు చెప్పాల్సింది పోయి ఎన్నికల సంఘం ఆధారాలు తొలగిస్తదా? : రాహుల్‌గాంధీ



**న్యూఢిల్లీ :** ఎన్నికలు జరిగిన 45 రోజుల తర్వాత ఎన్నికల సిసిటివి, వెబ్‌కాస్టింగ్, వీడియో ఫుటేజ్‌లను తొలగించాలని ఎన్నికల సంఘం అధికారులను ఆదేశించడంపై ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సమాధానాలు చె ప్పాల్సి ఉన్నప్పటికీ ఆధారాలను తొలగించడమేంటని నిలదీశారు.

ఓటరు జాబితా మెషిన్‌రీడబుల్ ఫార్మాట్ ఇవ్వదా అని ప్రశ్నిస్తూ చట్టాన్ని మార్పుస్తూ సిసిటివి ఫుటేజ్‌ని దాచి పెడుతున్నారనా అని నిలదీశారు. ఎన్నికల ఫోటోలు, వీడియోలు ఒక సంవత్సరం కాకుండా, 45 రోజులకే తొలగిస్తారా అని అన్నారు. సమాధానాలు చెప్పాల్సిన వారే... ఆధారాలు ధ్వంసం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ మేరకు శనివారం రాహుల్‌గాంధీ ఎక్స్‌లో పోస్టు చేశారు. దీంతో 'మ్యాచ్ ఫిక్స్ అయిందని స్పష్టంగా తెలుస్తుంది. స్థిర ఎన్నిక ప్రజాస్వామ్యానికి విషం అని లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు హిందీలో పోస్ట్ చేశారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ గాంధీ ఎన్నికల కమిషన్ నుండి ఓటర్ల జాబితాలు, పోల్ డేటా, వీడియో ఫుటేజ్‌లను డిమాండ్ చేస్తున్నారు. మే 30న రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారులకు రాసిన లేఖలో, ఎన్నికల ప్రక్రియ సమయంలో ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ, సిసిటివి, వెబ్‌కాస్టింగ్ వంటి బహుళ రికార్డింగ్ పరికరాల ద్వారా ఎన్నికల ప్రక్రియ వివిధ దశలను రికార్డ్ చేయడానికి సూచనలు జారీ చేసినట్లు ఇసి తెలిపింది. ఎన్నికల చట్టాలు అటువంటి రికార్డింగ్‌లను తప్పనిసరి చేయనప్పటికీ, ఎన్నికల ప్రక్రియ యొక్క వివిధ దశలలో కమిషన్ వాటిని అంతర్గత నిర్వహణ సాధనంగా ఉపయోగిస్తుంది. అయితే, పోటీదారులు కానివారు ఇటీవల ఈ కంటెంట్‌ను సోషల్ మీడియాలో తప్పుడు సమాచారం, హానికరమైన కథనాలను వ్యాప్తి చేయడానికి దుర్వినియోగం చేయడం వల్ల ఎటువంటి చట్టపరమైన ఫలితానికి దారితీయదని, ఇది సమీక్షకు దారితీసింది' అని అది తెలిపింది. వివిధ దశలలో ఎన్నికల ప్రక్రియల సిసిటివి డేటా, వెబ్‌కాస్టింగ్ డేటా, ఫోటోగ్రఫీని 45 రోజుల పాటు భద్రపరుస్తామని రాష్ట్ర ఎన్నికల ముఖ్యులకు తెలిపింది. 'ఒక నిర్దిష్ట నియోజకవర్గానికి సంబంధించి ఎన్నికల పిటిషన్ దాఖలు చేయకపోతే, ఆ డేటాను నాశనం చేయవచ్చు' అని ఆదేశించింది. ఏ వ్యక్తి అయినా 45 రోజుల్లోపు సంబంధిత హైకోర్టులో ఎన్నికల తీర్పును సవాలు చేస్తూ 'ఎన్నికల పిటిషన్' దాఖలు చేయవచ్చు.

# బిహార్‌లో వృద్ధాప్య, వితంతు పెన్షన్లు పెంపు

### ఎన్నికల వేళ మూడింతలు పెంచిన నితీశ్ ప్రభుత్వం

**పాట్నా :** బిహార్ సిఎం నీతీశ్ కుమార్ కీలక నిర్ణ యం తీసుకున్నారు. మరికొద్ది నెలల్లో రాష్ట్రంలో అ సెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో సామాజిక భద్రతా పింఛన్‌ను భారీగా పెంచారు. ప్రస్తుతం ఇస్తు న్న రూ.400 పింఛను మొత్తాన్ని దాదాపు ట్రిపుల్ చేసి రూ.1,100లకు పెంపు చేశారు. ఈ మేరకు నీతీ శ్ కుమార్ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. కాగా, బిహార్ సర్కార్ పింఛన్ పెంపు నిర్ణయంతో రాష్ట్రంలోని వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు లబ్ధి చేకూరనుంది. పెరిగిన పింఛన్ మొత్తాన్ని జులై 1 నుంచి పంపిణీ చేస్తామని నీతీశ్ కుమార్ పేర్కొన్నారు. ఈ నిర్ణయం రాష్ట్రవ్యాప్తంగా కోటి మందికిపైగా లబ్ధిదారులకు ఉపశమనం కలిగిస్తుందన్నారు. 'సామాజిక భద్రతా పింఛన్ పథకం కింద వితంతువులు, వృద్ధు లు, దివ్యాంగులకు ప్రతి నెలా రూ. 400 పింఛను బదులుగా రూ. 1100 పింఛన్ లభిస్తుందని మీకు తెలియజేయడానికి నేను సంతోషంగా ఉన్నాను. జు లై ఒకటి నుంచి పెరిగిన పింఛన్లను పంపిణీ చేయనున్నాం. జులై 10 నాటికి లబ్ధిదారులందరీ బ్యాంకు ఖాతాల్లో పింఛన్‌ను జమ చేస్తాం అని నీతీశ్ కుమార్ ఎక్స్ పోస్ట్ లో పేర్కొన్నారు. కాగా వృద్ధులు, వితంతువులు, దివ్యాంగుల పింఛన్ పెంపుపై బిజెపి నేత, బిహార్ డిప్యూటీ సిఎం సామ్రాట్ చౌదరీ హర్షం వ్యక్తం చేశారు.


**శ్రీ ఆంజనేయ మ్యాన్ పవర్ ఏజెన్సీస్, నిర్మల్.**

ఉద్యోగ దరఖాస్తుల ఆహ్వానం

అంజనేయ మ్యాన్ పవర్ ఏజెన్సీస్ అధ్వర్యంలో నిర్మల్ జిల్లాలో తెలంగాణ మైనారిటీ సంక్షేమ గురుకులాలలో విధులు నిర్వహించుటకై నిర్మల్ జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి గారి లేఖ నం. Lr. No. 136/TGMREIS/NRMI/Three Men/2024, Dated: 20-06-2025 TGMREIS, Ref. 1. The Secretary, TGMREIS, Hydrabad, Circular Proc. No.A-1/10924/TMREIS/ 2025. 1 dt: 17-06-2025 ప్రకారం ఈ క్రింద వివరించబడిన ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలకు అర్హులైన నిర్మల్ జిల్లా అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

ఉద్యోగ వివరాలు & అట్టి ఉద్యోగమునకు అర్హతలు ఈ క్రింద వివరించబడినవి

| Sl. No. | District | Name of the TMR School/Jr.college | Name of the Vacant Post Sanctioned | No of Vacancies | Remarks with Reasons |
|---|---|---|---|---|---|
| 1 | Nirmal | TMRS & JC Nirmal Boys-1 | Dy Warden | 01 | Any Graduation & B.Ed |
| 2 | | | PET | 01 | Any Graduation & B.Ed |
| 3 | | TMRJC Nirmal Girls-1 | JL Chemistry (Female) | 01 | M.Sc. Chemistry & B. Ed |
| 4 | | TMRS & JC Khanapir Boys -1 | JL Botany | 01 | M.Sc., Botany&B.Ed |
| 5 | | | JL Physics | 01 | M.Sc., (Physics)& B. Ed |
| 6 | | TMRS Mudhole Girls-1 | TGT English (Female) | 01 | M.A., (English) or BA, Honours & B.Ed |

**Note: 1)Teaching Experience Minimum 3 Years**
**2)Age: 21-44 for Teaching and 21-34 for Dy.Warden**

కావున ఆసక్తి గల అభ్యర్థులు వారి దరఖాస్తు / బయోడేటతో పాటు అర్హత ధ్రువీకరణ పత్రములు జిరాక్స్ ప్రతులు మరియు 2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, **తేదీ :25.06.2025 సాయంత్రం 4గంటల లోపు** మా కార్యాలయం **శ్రీ ఆంజనేయ మ్యాన్ పవర్ ఏజెన్సీస్, నిర్మల్,** ఇ.నం. 7-2-65/4-బి2ఎ, సరస్వతి శిశుమందిర్ రోడ్, పద్మశాలి సంఘ భవన్ వెనుక, బాగులవాడ, నిర్మల్ సమర్పించుటకై తెలుపనైనది.

**గమనిక :** ఇట్టి ఉద్యోగ ప్రకటనలో సవరణలు లేదా రద్దు పర్చుటకై **శ్రీ ఆంజనేయ మ్యాన్ పవర్ ఏజెన్సీస్** గారికి సంపూర్ణ అధికారం కలదు.

మరిన్ని వివరాలకు ఫోన్ : 9490848511, 8688890313, 08734-359474



# జనరల్
STATE & REGIONAL NEWS

## రెండు రోజులు బలమైన ఈదురుగాలులతో వర్షాలు



ప్రజాపక్షం/హైదరాబాద్ : రాష్ట్రంలో రాగల రెండు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేశారు. ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తూ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. శనివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురుస్తాయన్నారు.

## స్వేచ్ఛా కవిత్వంలో సాహితీ అనుభవ రచయిత ఆచార్య మాదిరాజు రంగారావు



ప్రజాపక్షం /హైదరాబాద్: ప్రముఖ రచయిత ఆచార్య మాదిరాజు రంగారావు శనివారం ఉదయం తుది శ్వాస విడిచారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్యలను అభ్యసించి, ఉస్మానియా, కాకతీయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖలలో ఆచార్యులుగా పనిచేసి పదవీ విరమణ పొందారు. స్వేచ్ఛా కవిత్వంలో సుదీర్ఘమైన సాహితీ అనుభవం ఆయన సొంతం. ఆచార్య మాదిరాజు రంగారావు వయస్సు 90 ఏళ్లు, ఆయనకు ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

ఆచార్య మాదిరాజు రంగారావు 1935 డిసెంబర్ 7న ఖమ్మం పట్టణానికి పదిమైళ్ల సమీపంలో పండితాపురం గ్రామంలో జన్మించారు. ఖమ్మంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం, తదుపరి నిజాం కాలేజి, ఆర్ట్స్ కాలేజి, ఉస్మానియా విశ్వ విద్యాలయంలో 1960లో ఎంఎ (సంస్కృతం), 1962లో ఎంఎ (తెలుగు), 196264లో పి.హెచ్‌డి(తెలుగు) పట్టాలు పొందారు. యుజిసి రిసెర్చ్ స్కాలర్‌గానూ చేశారు. తెలుగు మహాభాగవతం పరిష్కరణ సమితిలో, తెలుగు మహాభారతం పరిష్కరణ సమితిలో సభ్యులుగా ఉన్నారు. 1964లో ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖలో అధ్యాపకునిగా ప్రవేశించారు. కాకతీయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖలో బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్‌గా, తెలుగు విభాగం డీన్‌గా ఆయన పనిచేశారు. పదవీ విరమణం తరువాత యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ రిసెర్చ్ ప్రాజెక్టుల (199598, 19992002) ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్‌గా, తరువాత హ్యూమన్ రిసోర్సెస్ డెవలప్‌మెంట్ (న్యూఢిల్లీ) రిసెర్చ్ సీనియర్ ఫెలో (20032006)గానూ బాధ్యతలు నిర్వర్తించారు. సాహిత్య క్షేత్రంలో 1953 నుండి స్వతంత్ర, భారతి, స్రవంతి, నవత, జయంతి, మూసీ, విశాలాక్షి, ఆకాశిక్, వాఙ్మయి, ఆంధ్రపత్రిక, ఆంధ్రప్రభ, ఆంధ్రభూమి, ఆంధ్రజ్యోతిలో ఆచార్య రంగారావు కవితలు, సాహిత్య వ్యాసాలు ప్రచురితమయ్యాయి. స్వేచ్ఛా కవిత్వం (99), పరిశోధనసమాలోచనం(20) కృతులు మొత్తం 119 ప్రచురితమయ్యాయి. 1970నుండి రసధుని సాహితీ పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షులుగా కొనసాగారు.




## రూ.6లక్షల ఎక్స్‌గ్రేషియా చెక్కు అందజేసిన మేయర్

ప్రజాపక్షం/హైదరాబాద్ : అగ్ని ప్రమాదంలో మరణించిన బాధిత కుటుంబ సభ్యులకు రూ. 6లక్షల ఎక్స్ గ్రేషియా చెక్కును శనివారం నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అందజేశారు. 16 ఏప్రిల్ 2023న కుషాయిగూడ కట్టెల మండిలో అగ్నిప్రమాదం జరిగి, సాయి నగర్ కాలనీలో పెద్ద ఎత్తున మంటలు ఎగసి పక్కనే నివాసం ఉంటున్న రేట్నేని నరేష్ తన భార్య రేట్నేని సుమ, కుమారుడు రేట్నేని జోషిత్ మరణించారు. బాధిత కుటుంబానికి రూ.6లక్షల నష్టపరిహారం మంజూరైన నేపథ్యంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తన పుట్టిన రోజు సందర్భంగా జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులు రేట్నేని చెన్నయ్యకు రూ. 6 లక్షల విలువైన చెక్కును అందజేశారు.

## తగ్గిన ప్రత్యక్ష పన్నుల నికర వసూళ్ళు

న్యూఢిల్లీ :ప్రస్తుతఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకూ నికర ప్రత్యక్ష పన్నుల వసూళ్ళు 1.39 శాతం మేరకు తగ్గాయి. ఈ వసూళ్ళు మొత్తం ఈ ఏడాది జూన్ 19వ తేదీనికి రూ.4.59లక్షల కోట్లుగా నమోదయ్యాయి. 2024 ఆర్థిక సం.లో వసూలైన రూ.4.65 లక్షలకోట్ల కంటే ఈ వసూళ్ళు తగ్గాయి. ప్రభుత్వం రాబడుల ప్రవాహాన్ని కొనసాగించేందుకు, ఏడాది చివరిలో పన్నుచెల్లింపు దారులకు అధిక పన్నుభారం పడకుండా ఉండటంకోసం ముందుగానే వసూలు చేసే పన్నుల రాబడి ఇప్పటివరకూ మందగమనంలో సాగిందని శనివారంనాడు విడుదల చేసిన గణాంకాలు పేర్కొన్నాయి.

## జిహెచ్‌ఎంసి టౌన్‌ప్లానింగ్‌లో భారీగా బదిలీలు

ప్రజాపక్షం/హైదరాబాద్ : మహానగర పాలక సంస్థ(జిహెచ్‌ఎంసి) పట్టణ ప్రణాళిక (టౌన్ ప్లానింగ్) విభాగంలో భారీగా బదిలీలు అయ్యాయి. జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్ టౌన్ ప్లానింగ్ విభాగంలో ఒకేసారి భారీ సంఖ్యలో అధికారులను బదిలీ చేస్తూ కమిషనర్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. డిటిసిపి నుంచి డిప్యూటేషన్‌పై కొంతమంది అధికారులు రావడంతో పాటు సెంక్షన్ అధికారులుగా ఉన్నవారికి పదోన్నతులు లభించాయి. వీరందరికి కమిషనర్ పోస్టింగ్‌లు ఇవ్వడంతో పాటు కొంతమందికి స్థాన చలనం కల్పించారు.

**బదిలీ అయ్యింది వీరే..**

మెహిదీపట్నం ఏసిపిగా ఉన్న కృష్ణమూర్తి ఉప్పల్‌కు బదిలీ అయ్యారు.
గాజుల రామారం ఏసిపిగా సుమిత్ర పోస్టింగ్
అల్వాల్ ఏసిపిగా శ్రీనివాస్ రెడ్డి
కర్వాన్ నుంచి సికింద్రాబాద్ ఏసిపిగా పావని
హయత్ నగర్ ఏసిపిగా విజయలక్ష్మి
హెడ్ ఆఫీస్‌కు ఏపిసిగా నరేష్‌కు పోస్టింగ్
సెక్షన్ నుంచి ఏసిపిగా సుధాకర్‌కు పదోన్నతి, చంద్రయాణగుట్ట పోస్టింగ్
రమేష్ కుమార్‌కు కూకట్‌పల్లి నుంచి గోషామహల్ ఏసిపిగా
తాండూరు నుంచి ఏసిపిగా శేరిలింగంపల్లి జోన్‌కు లాలప్ప
జీషన్‌ను సెక్షన్ ఆఫీసర్ నుంచి ఏసిపిగా పదోన్నతి కూకట్‌పల్లి ఏసిపిగా బదిలీ
భానుచందర్ ఏసిపి చంద్రయాణగుట్ట నుంచి సంతోష్ నగర్‌కు
మంజుల సింగ్ ఏసిపి గోషామహల్ నుంచి కులీకుతుబ్‌షా ఏసిపిగా
ఏసిపి స్వామి సంతోష్ నగర్ నుంచి మెహదీపట్నంకు
పి. రమేష్ సెక్షన్ ఆఫీసర్ కుత్బుల్లాపూర్ నుంచి చందానగర్
ఎం.డి. అగ్బర్ అహ్మద్ సెక్షన్ ఆఫీసర్ హయత్ నగర్ నుంచి శేరిలింగంపల్లి
ఎస్.కె. సురేష్ కుమార్ సెక్షన్ ఆఫీసర్ ఉప్పల్ నుంచి జూబ్లీహిల్స్
మహేందర్ సెక్షన్ ఆఫీసర్ ఫలక్‌నుమా నుంచి గోషామహల్
జె.కె. నరేష్ సెక్షన్ ఆఫీసర్ గోషామహల్ నుంచి చార్మినార్
సోమేశ్వర్ కూకట్‌పల్లి నుంచి హయత్ నగర్ సర్కిల్
తుల్జాసింగ్ సెక్షన్ ఆఫీసర్ గాజులరామారం నుంచి ఉప్పల్ సర్కిల్
నరేష్ సెక్షన్ ఆఫీసర్ యూసఫ్‌గూడ నుంచి ఫలక్‌నుమా
మధు సెక్షన్ ఆఫీసర్ పటాన్‌చెరు నుంచి కూకట్‌పల్లి
బి.వి. ప్రకాష్ సెక్షన్ ఆఫీసర్ కార్వాన్ నుంచి మెహిదీపట్నం
రోహన్ ఠాకూర్ సెక్షన్ ఆఫీసర్ చందానగర్ పోస్టింగ్
రామచందర్ సెక్షన్ ఆఫీసర్ సరూర్ నగర్ నుంచి ఫలక్‌నుమా
ముకేష్ సింగ్ సెక్షన్ ఆఫీసర్ చార్మినార్ నుంచి గాజులరామారం
ప్రభావతి కార్వాన్ సెక్షన్ ఆఫీసర్‌గా పోస్టింగ్ ఇచ్చారు.

# నగరవ్యాప్తంగా ఇష్టారాజ్యంగా సెల్లార్ల తవ్వకాలు

☞ప్రమాదకరంగా సెల్లార్ల తవ్వకాలు ☞జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆదేశాలు బేఖాతర్
☞పట్టించుకోని క్షేత్రస్థాయి టౌన్‌ప్లానింగ్ యంత్రాంగం

ప్రజాపక్షం/హైదరాబాద్:ఐదు నెలల కిందటే ఎల్.బి. నగర్‌లోని ఒక నిర్మాణ స్థలంలో సెల్లార్ కూలి ముగ్గురు కార్మికులు మరణించిన సంఘటనను ఘనత వహించిన బల్దియా అధికారులు అప్పుడే మరిచిపోయినట్లు ఉన్నారు. ప్రతి సంవత్సరం వర్షాకాలంలో సెల్లార్ ప్రమాదాలు జరుగుతాయని తెలిసినా.. ఉదాసీన వైఖరి అవలంభించడం బల్దియా టౌన్‌ప్లానింగ్ అధికారులకు పరిపాటిగా మారిపోయింది. నగరవ్యాప్తంగా ఇష్టారాజ్యంగా సెల్లార్ల తవ్వకాలు జరుగుతున్నా బల్దియా యంత్రాంగం మాత్రం చూసీచూడనట్లు వ్యవహరిస్తోంది. వర్షాకాలం ముగిసేవరకు భవన నిర్మాణాలకు సంబంధించిన సెల్లార్ల తవ్వకాన్ని మహానగర పాలక సంస్థ(జిహెచ్ ఎంసి)నిషేధించింది. ఇందుకు సంబంధించి మే 30వ తేదీన జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అయితే కమిషనర్ ఆదేశాలను క్షేత్ర స్థాయి అధికారులు, సిబ్బంది బేఖాతర్ చేస్తున్నారు. సెల్లార్ల త్వకాలను ఆపేందుకు ఎటువంటి ప్రయత్నం చేయడం లేదు. నగరఉవ్యాప్తంగా నిర్మాణదారులు ఇష్టారాజ్యంగా సెల్లార్లు తవ్వుతున్నా పట్టించుకునేవారే లేకుండా పోయారు.నగరంలో అనధికార సెల్లార్ తవ్వకాలు అప్రతిహతంగా జరుగుతున్నాయి. కమిషనర్ ఆదేశాలను టౌన్ ప్లానింగ్ అధికారులు పూర్తిగా విస్మరించారు. ఈ సెల్లార్లలో చాలా సెల్లార్లు ప్రమాదకరంగా తవ్వుతున్నారు. ఇరుగుపొరుగు భవనాలకు ప్రమాదకరంగా తవ్వుతున్నారనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

విస్తారంగా వర్షాలు కురిస్తే భవనాల కింద నుండి నేల కోత కు గురయ్యే ప్రమాదం ఉంటుంది. ఇది వాటి నిర్మాణ బలాన్ని బలహీనం చేస్తుంది. రిటైనింగ్ గోడలు నిర్మించ డం లేదు. చాలా ప్రాంతాల్లో ఎటువంటి భద్రతా చర్యలు తీసుకున్న దఖాలాలు కనిపించడం లేదు. మా కాలనీలో రెండు చోట్ల సెల్లార్ తవ్వకాలు జరుగుతున్నాయి, కానీ అధికారులు ఎటువంటి చర్య తీసుకోలేదు. సింగిల్ సెల్లార్ కు అనుమతులు తీసుకొని, డబుల్ సెల్లార్ తవ్వుతున్నారని చెప్పారు.

ఇటీవలి వర్షాల సమయంలో, దోమలు వృద్ధి చెందుతున్న సెల్లార్‌లో నీరు నిలిచిపోయింది, అని సరూర్‌నగర్‌లోని వాసవి కాలనీ నివాసి సంతోష్ కుమార్ ఫిర్యాదు చేశారు. ఆర్.కె. పురం డివిజన్‌లో జరిగిన మరో రెండు సెల్లార్ తవ్వకాలు జరుగుతున్నాయి.







సెల్లార్ల తవ్వకాలను నియంత్రించాల్సిన సర్కిల్ స్థాయి అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. మాదాపూర్‌లోని సైబర్ టవర్స్ వెనుక ఉన్న పత్రికా నగర్‌లో భద్రతా చర్యలు లేని ఓపెన్ సెల్లార్‌ను తవ్వారు. రాంనగర్ ప్రాంతంలో కూడా ఇష్టారాజ్యంగా సెల్లార్ల తవ్వాకాలు చేపట్టారు. రంనగర్ గుండు ప్రధాన రహదారిలో యధేచ్ఛగా సెల్లార్ తవ్వకాలు చేపట్టారు. మట్టిని రిటైనింగ్ వాల్ లేకుండానే జెసిబితో ఉపయోగించి సెల్లార్ తవ్వకం జరుగుతోంది. ప్రక్కనే ఉన్న భవనానికి ప్రమాదకరంగా తవ్వకాలు చేపట్టారనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

రాంనగర్ అల్లం చాయ్ హోటల్ వద్ద నిబంధనలకు విరుద్ధంగా సెల్లార్ తవ్వుతున్నారు. రాంనగర్ గుండు ప్రధాన రహదారిలో, రాంనగర్ అల్లం చాయ్ హోటల్ వద్ద జరుపుతున్న సెల్లార్ తవ్వకాలకు అనుమతులు లేవు. అనధికారికంగా సెల్లార్ తవ్వాకాలు చేపట్టిన ముషీరాబాద్ సర్కిల్ టౌన్‌ప్లానింగ్ అధికారులు నిమ్మకు నీరేత్తినట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. సూచనల ప్రకారం, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు తమ అధికార పరిధిలోని తవ్వకాల అన్ని ప్రదేశాలను సందర్శించాల్సి ఉం టుంది.

మంజూరు చేసిన ప్లాన్ ప్రకారం సెల్లార్ సెట్‌బ్యాక్‌లు ఉన్నాయా? లేదా? నిర్ధారించుకోవాల్సి ఉంటుంది. చుట్టు పక్కల నిర్మాణాల భద్రతను తనిఖీ చేయాలి. అవాంఛనీయ సంఘటనలను చోటు చేసుకోకుండా ఉండేందుకు అవసరమైన అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కమిషనర్ స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. సెల్లార్‌లో నీరు నిలిచిపోకుండా చూసుకోవాల్సి ఉంటుంది. మట్టి జారకుండా, రిటైనింగ్ గోడలు, బారికేడింగ్ వంటి అవసరమైన ప్రామాణిక భద్రతా చర్యలు తీసుకోకపోతే నోటీసు జారీ చేయాల్సి ఉంటుంది. నిబంధనలు పాటించకపోతే, పనిని ఆపడానికి, బిల్డర్ అనుమతి, లైసెన్స్‌ను రద్దు చేయడానికి, బిల్డర్‌పై క్రిమినల్ కేసు నమోదు చేయడానికి చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది.

తవ్విన భాగాన్ని నిర్మాణ శిధిలాలను ఉపయోగించి ఏకకాలంలో పూడ్చేయాల్సి ఉంటుంది. వాలుగా ఉన్న ప్రాంతాలలో తవ్వకాలపై, రాతి కోత జరుగుతు న్న చోట, భూమి జారిపోకుండా నిరోధించడానికి ప్రత్యేక శ్రద్ధ వహించాల్సి ఉంటుంది. కానీ క్షేత్ర స్థాయిలో ఎక్కడ అమలు కానీ పరిస్థితులు నెలకొన్నాయి. సాక్షత్తు కమిషనర్, టౌన్‌ప్లానింగ్ ఉన్నతాధికారులు ఆదేశాలు ఇచ్చినా, టెలికాన్ఫరెన్స్‌లలో హెచ్చరికలు జారీ చేస్తున్న క్షేత్ర స్థాయి యంత్రాంగత చోద్యం చూస్తోంది.

## ''పట్టణ ప్రగతి పథకం''లో భారీ కుంభకోణం

### తాండూరు మున్సిపల్ కమిషనర్‌తో పాటు అధికారులపై కేసు నమోదు




ప్రజాపక్షం/హైదరాబాద్:బిఆర్‌ఎస్ ప్రభుత్వంలో ''పట్టణ ప్రగతి పథకం'' లో భారీ కుంభకోణం జరిగింది. తాండూరు మున్సిపల్ కమిషనర్ కంకటి శ్రీనివాస్‌రెడ్డి అధికారులతో కుమ్మకై నిధులను పక్కదారి పట్టించారని అవినీతి నిరోధక శాఖ (ఎసిబి) కేసు నమోదు చేసింది. ఇందులో కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డితో పాటు తాండూ రు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మహ్మ ద్ యూసుఫ్, అసిస్టెంట్ ఇంజనీర్ గోపాల మహేష్‌లను నిందితులుగా ఎసిబి పేర్కొంది.తాండూరు మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వర్ల శ్రీనివాస్‌రెడ్డి కమిషనర్ అక్రమాలపై ఎసిబికి, విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేశారు. కమిషనర్, డి.ఇ.ఇ, అసిస్టెంట్ ఇంజనీర్‌తో కుమ్మక్కయ్యారని, తప్పుడు రికార్డులు సృష్టించడం ద్వారా అక్రమ ప్రయోజనాలను పొందారని తన ఫిర్యాదులో ఆరోపించారు. ఈ ముగ్గురు ప్రభుత్వ డబ్బును దొంగిలిస్తున్నారని ఆరోపించారు. ఈ ముగ్గురు నాయకులతో కుమ్మకై ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేయడం ద్వారా అక్రమ లాభం పొందారని ఆరోపించారు. ఇందుకు సంబంధించిన కొన్ని ఆధారాలను కూడా ఫిర్యాదు దారుడు అధికారులకు ఇచ్చాడు. ఈ ఆరోపణలపై ఎసిబి అధికారులు, విజిలెన్స్ అధికారులు విచారణ జరిపింది. రంగంలోకి దిగిన ఎసిబి తాండూరు మున్సిపల్ పరిధిలో నిధుల దుర్వినియోగంపై ఆరా తీశారు. విచారణలో ఎసిబి అధికారులకు దిమ్మతిరిగే వాస్తవాలు వెలుగు చూశాయి. 2వ దశ 'పట్టణ ప్రగతి పథకం' లో డి.ఇ. యూసుఫ్ ఆదేశాల మేరకు, 20 గంటల పాటు ఇటాచి ప్రొక్లెనర్‌ను ఉపయోగించి చిలకవాగులో మిగిలిన పనులను పూర్తి చేశారు. వారు తప్పుడు బిల్లులు సృష్టించి, 144 గంటలు ఉపయోగించినట్లు చూపిస్తూ రూ.5,00,000/లు క్లెయిమ్ చేశారని విచారణలో తేలింది. పనులు చేయకుండానే చేసినట్లు రాసుకుని పెద్ద ఎత్తున నిధుల ను దోచుకున్నారని తేలింది. కమిషనర్ కంకటి శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మొహమ్మద్ యూనస్, అసిస్టెంట్ ఇంజనీర్ గోపాల మహేష్‌లు ఒకరితో ఒకరు కుమ్మక్కయ్యారు, తాండూర్ మునిసిపాలిటీ కింద చేయని పనులకు తప్పుడు బిల్లులు క్లెయిమ్ చేసుకున్నారని తేలింది. మొత్తం ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేశారని తేలింది. దీంతో త్వరలో నిందితులపై ఎసిబి అధికారులు చర్యలు తీసుకునే అవకాశాలు ఉన్నాయి. తప్పుడు బిల్లులు పెట్టి మున్సిపాలిటి నుంచి సుమారు రూ.కోటివరకు నిధులు దుర్వినియోగం చేసినట్లు తెలిసింది.

## సికింద్రాబాద్ నుంచి కాజీపేట్ వరకు విండో తనిఖీ



ప్రజాపక్షం/హైదరాబాద్:రైల్వే భద్రత లో భాగంగా సికింద్రాబాద్ నుంచి కాజీపేట్ వరకు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ శనివారం ''విండో తనిఖీ'' నిర్వహించారు. ఆ తరువాత కాజీపేట రైల్వే స్టేషన్‌లో కొత్తగా ఏర్పాటు చేసిన జనరల్ మేనేజర్ కొత్త క్రూ రన్నింగ్ రూమ్, పవర్ కంట్రో ల్ రూమ్, కొత్త డైనింగ్ హాల్‌ను ఆయన ప్రారంభించారు సికింద్రాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ భరతేష్ కుమా ర్ జైన్‌తో కలిసి ఆయన కాజిపేట రైల్వే స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భం గా అరుణ్‌కుమార్ జైన్ మాట్లాడుతూ.. విండో తనిఖీలో భాగంగా రైల్వే ట్రాక్, వంతెనలు, సిగ్నలింగ్ వ్యవస్థల నిర్వహణకు సంబంధించిన భద్రతా అంశాల ను పరిశీలించడం జరిగిందన్నారు. రైలు ప్రయాణంలో ఉన్నప్పుడు లోకో సిబ్బంది విధులు, అప్రమత్తతను కూడా పరిశీలించడం జరిగిందన్నారు. సిబ్బంది లోటుపాట్లను కూడా గమనించానని తెలిపారు. జనరల్ మేనేజర్ ఇతర అధికారులతో కలిసి వాతావరణాన్ని ప్రోత్సహించడానికి ఆయన మొక్కలు నాటారు.

## ఉగ్రవాదంపైనే ప్రధాన దృష్టి

### బ్రిక్స్ దేశాల దౌత్యవేత్తల ఉద్ఘాటన

న్యూఢిల్లీ : ఉగ్రవాదంపై పోరాటం చేయడంపైనే 'బ్రిక్స్' ప్రధానంగా దృష్టి సారించాల్సిన అవసరం ఉందని 'బ్రిక్స్'లోని ప్రధాన సభ్యదేశాల దౌత్యవేత్తలు ఉద్ఘాటించారు. వచ్చేనెలలో రియో డీ జనెరోలో బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు ప్రారంభం కానున్న సందర్భంలో, గ్లోబల్ సౌత్ (ఆర్థిక,పారిశ్రామిక అభివృద్ధిలో వెనుకబడిన దేశాలు లేదా అభివృద్ధి చెందుతున్న దేశాలు) ఆశయాలను, ప్రయోజనాలను ప్రధానస్రవంతి ఎజెండాలోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని ఈ విషయంలో గురుతరమైన బాధ్యతతో విశాలప్రాతిపదికపై సహకారాన్ని కొనసాగించేందుకు దృష్టి కేంద్రీకరించాల్సిన అవసరం ఉందని ముఖ్య సభ్యదేశాల దౌత్యవేత్తలు పిలుపు ఇచ్చారు. ''బ్రిక్స్ ఇన్ రియో'' అనే పేరుతో శుక్రవారంసాయంత్రం న్యూఢిల్లీలో నిర్వహించిన సదస్సులో దౌత్యవేత్తలు మాట్లాడారు. మనదేశంలోని బ్రెజిల్ దౌత్యకార్యాల యం, పేరొందిన బుద్ధిజీవుల విభాగం సిజిఐఐ (ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న భారతదేశ ప్రాధాన్యతా కేంద్రం)ల సహభాగస్వామ్యంతో ఈ కార్యక్ర మం జరిగిం ది.

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న కలహశీల, దౌర్జన్యపూరితమైన టారిఫ్‌లవల్ల వివిధ దేశాలలో, ఆర్థిక వ్యవస్థలో డాలరు తన ప్రాభవ, వైభవాలను, ప్రభావాన్ని కోల్పోయేదిశగా అతర్జాతీయ ధోరణులు ప్రబలుతున్నాయని, ట్రంప్ వైఖరి ఆ దిశగానే ఉందని పేర్కొన్నారు. వ్యాపార లావాదేవీల వినియోగానికి జాతీ య కరెన్సీలను కూడా ప్రోత్సహించేందుకు, విస్తరించేందుకు వారు పూర్తి మద్దతు ఇచ్చారు. బ్రిక్స్ దేశాలమధ్య వాణిజ్య కార్యకలాపాలకు జాతీయ కరెన్సీలను వినియోగించేందుకు ప్రాధా న్యం ఇవ్వడాన్ని విస్తరించాలని వారు ఉద్ఘాటించారు. ఈ విషయంలో ఆర్థిక అంశాలకు సంబంధించి లోతైన సహాయ సహకారాలను పెంపొందించుకోవాల్సిన ఆవశ్యకతను వారు చెప్పారు. గ్లోబల్ సౌత్ దేశాలను ఆర్థికంగా సమ్మిళితం చేసేందుకు, అంతర్జాతీయ వాణిజ్యంలో జాతీయ కరెన్సీలను విస్తారంగా వినియోగించేందుకు వీలుగా పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా పనితీరులోనూ, ఉత్పత్తి ధరల పెరుగుదలలోనూ ఎలాంటి క్షీణత రాకుండా కీలక ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరాన్ని భారతదేశం పునరుద్ఘాటించింది. వచ్చేనెల బ్రిక్స్ సదస్సులో పాల్గొనేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ బ్రెజిల్‌కు వెళతారు. బ్రిక్స్‌లో బ్రెజిల్, రష్యా, భారత్, చైనా, దక్షిణాఫ్రికా దేశాలు కీలకపాత్ర వహిస్తున్నాయి.

''బ్రిక్స్ ఉమ్మడిగా తన ఆశయాలను నెరవేర్చవలసి ఉంటుంది. గ్లోబల్ సౌత్ సమస్యలకు పరిష్కారాలు సాధించాల్సిన అవసరం ఉంది. ఈ లక్ష్యాలను చేరుకోవాలంటే చిత్తశుద్ధి, బాధ్యతాయుతమైన పని తీరు ఉండాలి, అంతకుమించినస్థాయిలో ఎంతో కష్టపడి పనిచేయాల్సిన అవస రం ఉంది, ఈ సమస్యల లో..లోతుల్లోకి వెళ్ళి పరిశీలించి పరిష్కారాలు సాధించేందుకు భవిష్యత్‌లోకి తొంగిచూసేందుకు తగిన కృషి ఉండాలి'' అని బ్రిక్స్ వ్యవహారాలలో ఆరితేరిన నిపుణుడు, భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖలో ఆర్థిక సంబంధాల కార్యదర్శి దమ్ము రవి బ్రిక్స్ సదస్సులో చెప్పారు. బ్రిక్స్‌ను ఒక అభివృద్ధి చెందిన వేదికగా, ఒక భౌగోళిక రాజకీయ శక్తిగా తీర్చిదిద్దడంలో భారత్‌పై పెరుగుతున్న బాధ్యతలను, ఈ గ్రూపుపై పెరుగుతున్న ఆశలు, పెరుగుతున్న బాధ్యతలను ఆయన ప్రధానంగా చెప్పారు.

## ఉన్నతాధికారులను మిస్‌గైడ్ చేశారా?

### ప్రభాకర్‌రావుపై నమ్మకంతో రివ్యూ కమిటీ అనుమతులు

ప్రజాపక్షం/హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసులో రోజుకో కొత్త విషయాలు వెలుగు చేస్తున్నాయి. సిట్ అధికారుల తాజా విచారణలో ఫోన్ ట్యాపింగ్ రివ్యూ కమిటి (పిటిఆర్‌సి)ని నిందితులు తప్పుదారి పట్టించారని విశ్వసనీయంగా తెలిసింది.పిటిఆర్‌సి లొసుగులను ప్రధాన నిందితుడు ఎస్‌ఐబి మాజీ చీఫ్ టి.ప్రభాకర్‌రావు తన తెలివితో అనుకూలంగా మల్చుకుని ఫోన్ ట్యాపింగ్ కుట్రను అమలు చేశాడని ఇప్పటి వరకు జరిగిన విచారణ అంశాలు వెల్లడిస్తున్నాయి. మోకెమె ఫైదా ఉటాయా అనే సామేతను ప్రభాకర్‌రావు సొంతం చేసుకున్నట్లు తెలుస్తుంది. తనకు తాను తప్పించుకునే క్రమంలో రివ్యూ కమిటి ( ప్రస్తుత డిజిపి జితేందర్, మాజీ డిజిపి మహేందర్‌రెడ్డి, సిఎస్ శాంతికుమార్, సోమేష్‌కుమార్) ఆదేశాల మేరకే ఫోన్ ట్యాపింగ్ చేశామని ప్రభాకర్‌రావు విచారణలో పదే పదే చెబుతున్నాడు. ఎస్‌ఐబి అధికారులు సాధారణంగా మావోయిస్టులు, ఉగ్రవాదుల కేసులలో వారి కుటుంబ సభ్యులు, సానుభూతి పరులు, అనుమానస్పద వ్యక్తు ఫోన్‌ల ట్యాపింగ్ చేయడం సర్వసాధారణం. ఇందుకోసం ఎస్‌ఐబి అధికారులు పిటిఆర్‌సికి దరఖాస్తు పెట్టుకుని అనుమతి తీసుకుంటారు. ఈ దరఖాస్తులను రివ్యూ కమిటి లోతుగా పరిశీలించకుండా నమ్మకంతో ఎస్‌ఐబి పంపిన ఫైల్‌పై సంతకం చేస్తుంటారు.పై అధికారుల నమ్మకంతో పెట్టే సంతకమే ప్రభాకర్‌రావుకు ఆయుధంగా మారింది. దీంతో నక్సల్ పేరుతో రాజకీయ నేతలు, జడ్జిలు, సినీ ప్రముఖులు, జర్నలిస్టులు, వ్యాపారుల ఫోన్‌లను ట్యాప్ చేశారని తెలుస్తుంది. ఐదు సార్లు ప్రభాకర్‌రావును సిట్ అధికారులు విచారించారు. ప్రతి విచారణలో రివ్యూ కమిటి సిఫారసు మేరకే ఫోన్ ట్యాపింగ్ జరిగిందని ప్రభాకర్‌రావు చెబుతున్నాడు.

**ప్రభాకర్‌రావులోగుట్టు కనిపెట్టలేక పోయాం?: రివ్యూ కమిటి సభ్యుడు**

ఈ క్రమంలోనే రివ్యూ కమిటిలో ఉన్న ప్రస్తుత డిజిపి జితేందర్ (అప్పటి హోంశాఖ ముఖ్య కార్యదర్శి)ను ఇటీవలే సిట్ అధికారులు విచారించారు. విచారణలో ఎస్‌ఐబి పంపే ప్రతి ఫైల్‌ను తాము ఆమోదిస్తామని, ఐజి స్థాయి అధికారి పంపిన ఫైల్‌ను క్రాస్ చెక్ చేసుకోకపోవడం వల్లనే ఇదంత జరిగిందని.. అయితే ఎస్‌ఐబి చీఫ్‌గా ఉన్న ప్రభాకర్‌రావు కుట్ర తమకు తెలియదని, ఇదే అదనుగా ప్రభాకర్‌రావు తన కుట్రకు తెరలేపాడని జితేందర్ వెల్లడించినట్లు తెలిసింది.అలాగే మాజీ డిజిపి మహేందర్‌రెడ్డి పేరు కూడా ప్రభాకర్‌రావు చెప్పినట్లు తెలిసింది. అయితే రాజకీయ నేతల ఫోన్‌లను ట్యాప్ చేస్తున్న విషయం వీరికి తెలియకనే, ప్రభాకర్‌రావు పంపిన ఫైల్‌ను ఒకె చేసి పంపించారు. అసలు విషయం తెలుసుకుని తాము ఆశ్చర్యపోయామని రివ్యూ కమిటి సభ్యులు మదన పడుతున్నట్లు తెలిసింది.

**అయితే ప్రభాకర్‌రావుకు దిశనిర్ధేశం చేసింది ఎవరు..?**

ఫోన్ ట్యాపింగ్ ద్వారా చివరికి లబ్ది పొందింది బిఆర్‌ఎస్ పెద్దలు. వారి కోసమే ఈ ఫోన్ ట్యాపింగ్ కుట్రను ప్రభాకర్‌రావు అమలు చేశాడు. ఇంత వరకు బాగానే ఉంది అయితే ఫోన్ ట్యాపింగ్ చేయమని ప్రభాకర్‌రావుకు దిశానిర్ధేశ్యం చేసింది ఎవరు అనే విషయంపైనే సిట్ అధికారులు ఆరా తీస్తున్నారు.

ప్రభాకర్‌రావు రివ్యూ కమిటివైపు వేలు చూపిస్తున్నాడు. రివ్యూ కమిటి మాత్రం కుట్ర గురించి అస్సలు తెలియదంటుందని తెలిసింది. దీంతో ప్రభాకర్‌రావును మరోసారి సిట్ అధికారులు విచారించాలని నిర్ణయించారు. ఈ క్రమంలోనే ఇదే ఎస్‌ఐబిలో డిఎస్‌పి హోదాలో ఉన్న మరో నిందితుడు ప్రణీత్‌రావును శుక్రవారం విచారించారు. ఈ విషయంలో ప్రణీత్‌రావు కీలక సమాచారం ఇచ్చాడు. రివ్యూ కమిటిని ప్రభాకర్‌రావు మిస్‌గైడ్ చేశాడని వెల్లడించినట్లు తెలిసింది. అయితే ప్రభాకర్‌రావు బిఆర్‌ఎస్ నేతల ఆదేశాల వల్లనే ఫోన్ ట్యాపింగ్‌ను భుజాలపై వేసుకున్నాడని ప్రణీత్‌రావు వెల్లడించినట్లు సమాచారం. ఈ సమాచారాన్ని క్రోడీకరించుకునేందుకు ప్రభాకర్‌రావును త్వరలో లోతుగా సిట్ అధికారులు విచారించనున్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్‌తో కార్పొరేట్ వైద్యం

టిపిసిసి ఉపాధ్యక్షుడు వజ్రేష్‌యాదవ్

**ప్రజాపక్షం/శామీర్‌పేట :** ముఖ్యమంత్రి సహాయనిధితో పేదలకు కార్పొరేట్ వైద్యం అందిస్తామని టిపిసిసి ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్‌యాదవ్ అన్నారు. శనివారం టిపిసిసి ఉపాధ్యక్షుడు వజ్రేష్‌యాదవ్ నివాసంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహయాదవ్‌తో కలిసి మాధవికి రూ.60 వేల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో రమేష్, విశ్వేశ్వర్, రాములు, శంకర్, కీసరి భానుచందర్, కొమురయ్య, రాజుయాదవ్, నాగరాజు, రామస్వామి, వెంకటేష్ పాల్గొన్నారు.



# త్వరగా పెన్షన్ మంజూరు చేయాలి : రాచకొండ సిపి



**ప్రజాపక్షం/మల్కాజిగిరి :** ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఆలేరు పోలీస్ స్టేషన్ ఎఎస్ఐ నర్సింగరావు కుటుంబానికి శాఖాపరంగా రావాల్సిన పెన్షన్ త్వరలో మంజూరు చేయాలని రాచకొండ పోలీస్ కమిషనర్ జి.సుధీర్‌బాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం నర్సింగరావు కుటుంబ సభ్యులైన భార్య విజయలక్ష్మికి రూ.5లక్షల 9వేల 290, కుమార్తె వరలక్ష్మికి రూ.2 లక్షల చెక్కులను భద్రత నుండి ఆయన తన కార్యాలయంలో అందచేసారు. కమిషనరేట్ అడ్మిన్ డిసిపి శివకుమార్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు భద్రారెడ్డిలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# మహిళల ఆర్థిక ప్రగతికి ఇందిరమ్మ మహిళా పథకం

**ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి /నాగారం:** మహిళల ఆర్థిక ప్రగతి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ మహిళా పథకం ఎంతగానో తోడ్పడుతుందని మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, జిల్లా రీజనల్ ట్రాన్స్‌పోర్టు అథారిటీ సభ్యుడు బి.జైపాల్‌రెడ్డి, జిల్లా మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్‌లు తెలిపారు. నాగారంలోని ప్రభుత్వ మైనార్టీ బాలికల పాఠశాలలో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మైనార్టీ మహిళలకు 200 ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, కోట కృష్ణయాదవ్, సింగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, శ్రీకాంత్, ముత్యాలు యాదవ్, శంకర్‌గౌడ్, ఘట్‌కేసర్ మాజీ మున్సిపల్ చైర్మన్ పావని, మల్లేష్ పాల్గొన్నారు.

# అన్ని డివిజన్ల అభివృద్ధికి సహకరిస్తా

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ప్రజాపక్షం/కాప్రా :** నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల అభివృద్ధికి సహకరిస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. శనివారం మల్లాపూర్, హెచ్‌బి కాలనీల కార్పొరేటర్లు పన్నాల దేవేందర్‌రెడ్డి, ప్రభుదాస్‌లతో కల్సి మల్లాపూర్ డివిజన్ వార్డు కార్యాలయంలో నిర్మాణం పూర్తయిన సమావేశ మందిరం ప్రారంభం, కెఎల్ రెడ్డి నగర్ కాలనీలో రూ.14 లక్షల వ్యయంతో సిసి రోడ్డు పనులు, రూ.9.25 లక్షల వ్యయంతో చేపట్టిన భూగర్భ డ్రైనేజి పనులకు శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కాలనీ సంక్షేమ సంఘాలు, కుల సంఘాలు అవసరమైన సందర్భాల్లో సమావేశాలు నిర్వహించేందుకు వార్డు కార్యాలయ మీటింగ్ హాలు ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్‌ఎంసి కాప్రా సర్కిల్ డిఈ రూపా, ఏఈ స్రవంతి, జలమండలి మేనేజర్ సిరాజుద్దీన్ పాల్గొన్నారు.

# ఆరోగ్యకర జీవితం కోసం యోగా




డిహెచ్‌ఎంఓ ఉమాగౌరి

**ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి :** ఆరోగ్యకర జీవితం కోసం జీవనశైలి మార్చుకోవాల్సి ఉంటుందని, దీని కోసం తరతరాల నుండి వస్తున్న మన యోగాను అంతర్భాగంగా స్వీకరించాల్సిన అవసరం ఉందని జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డా.ఉమాగౌరి అన్నారు. జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శారీరక, మానసిక శ్రేయస్సు కోసం యోగా అభ్యాసం మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డిహెచ్‌ఎంఓ డా.శోభ, సత్యవతి, జిల్లా ప్రోగ్రాం అధికారులు డా.శ్రీదేవి, డా.మల్లేశ్వరి, డాక్టర్లు గీతా ప్రసాద్, చంద్రకళ, వినోద్, మంజుల. జంగయ్య, యోగా శిక్షకులు జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



**ప్రజాపక్షం/నాగారం:** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నాగారం మున్సిపాలిటీ పరిధిలోని ఓ ఫంక్షన్ హాలులో మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి ఆధ్వర్యంలో యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగాతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ప్రతి రోజు యోగాను క్రమం తప్పకుండా చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్‌గౌడ్, నక్క కిషోర్ గౌడ్, జూపల్లి నరేష్, కృష్ణవేణి, భువనేశ్వరీ, దయాకర్, రవీందర్‌రెడ్డి, వెంకటేశ్వరరావు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో నిత్యం మానసికోల్లాసం




**ప్రజాపక్షం/చర్లపల్లి:** యోగాతో సంపూర్ణ ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని తెలంగాణ జైళ్ల శాఖ డిజి డాక్టర్ సౌమ్యమిశ్రా అన్నారు. శనివారం చర్లపల్లి కేంద్ర కారాగారంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి యోగా కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ యోగాపై చైతన్యవంతులు కావాలని, నిత్యం యోగాసనాలు వేయడం ద్వారా మానసిక ఒత్తిడి తగ్గి ఉల్లాసంగా ఉంటారని అన్నారు. కార్యక్రమంలో డిఐజిలు డాక్టర్ శ్రీనివాస్, సంపత్, పర్యవేక్షణాధికారులు శివకుమార్‌గౌడ్, డిప్యూటీ పర్యవేక్షణాధికారులు కాళిదాస్, శశికాంత్, రామయ్య, జైలర్లు యోగా సభ్యులు కె.సునీత సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుల ఖాతాల్లో రూ.4.23 కోట్లు జమ

**ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి :** రైతు భరోసా పథకం ద్వారా అన్నదాతకు అండగా ఉండే లక్ష్యంగా ప్రభుత్వం ఆర్థికంగా చేయూతను అందిస్తోందని జిల్లా కలెక్టర్ మనుచౌదరి తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా పథకం కింద జిల్లాలో 4859 మందికి రైతుల ఖాతాల్లో రూ.3.76 కోట్లు జమ చేయటం జరిగిందని, విడతల వారీగా వారికి నేరుగా బ్యాంకు ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేస్తుంటామన్నారు.

# యోగా శారీరక వ్యాయామమే కాదు.. ఒక జీవన విధానం

స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

**ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి/బంట్వారం/ధారూర్ :** యోగా శారీరక వ్యాయామమే కాదు.. ఒక జీవన విధానం అని శాసనసభ స్పీకర్ ప్రసాద్ కుమార్ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం వికారాబాద్ పట్టణంలో బ్లాక్ గ్రౌండ్‌లో యోగా డే కార్యక్రమంలో కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్‌పి నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్లు లింగ్యానాయక్, సుధీర్, విద్యార్థులతో పాల్గొని ఆసనాలు వేశారు. స్పీకర్ మాట్లాడుతూ యోగా వల్ల కలిగే శారీరక మానసిక, ఆధ్యాత్మిక, ఆరోగ్యప్రయోజనాల గురించి ప్రతి ఒక్కరు తెలుసుకొని ఆచరించాలన్నారు. ఐక్యరాజ్యసమితి యోగా ప్రాముఖ్యాన్ని గుర్తించి ప్రతి సంవత్సరం జున్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించిందని పేర్కొన్నారు. యోగాను మీ దైనందిన జీవితంలో ఒక భాగంగా చేసుకుంటే సంపూర్ణ ఆరోగ్యంగా మానసికంగా ప్రశాంతంగా జీవిస్తారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా స్పీకర్ ప్రజలందరికీ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, అబ్దుల్ సత్తర్, యాదగిరి అయుష్, సునీత, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పాలనలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు**

కాంగ్రెస్ పాలనలో ప్రతి కుటుంబానికి రాజకీయాలకతీతంగా, పేద ప్రజలకు సొంతింటి కల నేరవేరుతుందని, శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ శనివారం అన్నారు. మండల పార్టీ అధ్యక్షులు ఆధ్వర్యంలో పోచారం వెంకటేశం బంట్వారం మండలానికి మంజూరై ఇందిరమ్మ ఇళ్ళకు సంబంధించిన మంజూరు పత్రాలను, కళ్యాణలక్ష్మీ , షాదీ ముబారక్ చెక్కలను పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మండలానికి సంబంధించిన 129 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ళ మంజూరు పత్రాలు, కళ్యాణలక్ష్మీ , షాదీ ముబారక్ చెక్కులను ఎనిమిది చెక్కులను గడ్డం ప్రసాద్‌కుమార్ అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎసి మార్కెట్ కమిటీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, మండల ఇంచార్జి కమలాకర్ రెడ్డి, స్థానిక ఎంపిడిఓ రాములు, నయబ్ తహసీల్దార్ మహేష్ కుమార్, ఎంఎఎసి డైరెక్టర్ పోచారం యాదగిరి, శాకం నర్సింహులు, సిర్ర ఇసాక్, పిఎసిఎఎస్ ఉపాధ్యక్షులు సుధాకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు సంతోష రాజు, మండల వర్కింట్ కమిటీ అధ్యక్షులు సుదర్శన్, సుల్తాన్‌పూర్ మాజీ సర్పంచ్ నర్సింహులు, మోహన్‌రెడ్డి, ఎన్.నర్సింహులు, శ్రీనివాస్, రాములు, మున్నాబాయి, వెంకటయ్య, హరీశ్వర్ రెడ్డి, తౌఫిక్ పాష, సిర్రా అరున్, బండి మహేస్, గౌస్, క్రిష్ణ తదితరులు ఉన్నారు.

**పేదలకు అండగా ప్రజా ప్రభుత్వం**

పేద ప్రజలకు అండగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని శాసన సభాధిపతి గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. శనివారం వికారాబాద్ నియోజక వర్గంలోని




కోట్‌పల్లి మండలంలో స్థానిక ఎమ్మెల్యే బి.మనోహర్‌రెడ్డితో బంట్వారం, ధారూర్ మండలాల్లో ఆయా మండల నాయకులతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ధారూర్ మండల కేంద్రం శుభం ఫంక్షన్‌హాల్‌లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల సమావేశంలో మాట్లాడుతూ.. బంట్వారం మండలంలో 131 మంది, కోట్‌పల్లి మండలంలో 296 మంది, ధారూర్ మండలంలో 356 మందితో మొత్తం 783 ఇండ్లు మంజూరు చేశామని అన్నారు. ప్రజా ప్రభుత్వం జిల్లాలోనే పెద్ద సాగునీటి ప్రాజెక్టు కోట్‌పల్లి ఆధునీకరణకు రూ.90 కోట్లు మంజూరు చేశామన్నారు. అనంతగిరి అభివృద్ధికి వెయ్యికోట్లతో పర్యాటక అభివృద్ధికి మెగా సంస్థతో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుందని అన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా 3 వేల మందికి ఉపాధి లభిస్తుందని తెలిపారు. వికారాబాద్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో ముందుకు సాగుదాం

జర్నలిజం విలువలు పెంపొందించేందుకు కృషి చేద్దాం : టియుడబ్ల్యుజె (ఐజెయు) మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాల్‌రాజుగౌడ్



**ప్రజాపక్షం/బోడుప్పల్ :** నేడు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా జర్నలిజం విలువలను పెంపొందించేందుకు గాను జర్నలిస్టులు సమన్వయంతో ముందుకు సాగాలని టియుడబ్ల్యుజె (ఐజెయు) మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమిది బాల్ రాజు గౌడ్ అన్నారు. శనివారం మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండల ప్రింట్ మీడియా ప్రెస్‌క్లబ్ నూతన కమిటీ ఎన్నికల సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి డీ.వెంకట్రాంరెడ్డితో పాటు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు సమాజిక మాధ్యమాలు విపరీతంగా పెరిగిన దృష్ట్యా జర్నలిస్టులుగా మన కర్తవ్యాలను నిస్సందేహంగా ప్రజల్లోకి తీసుకువెళ్ళేలా మన పాత్ర ఉండాలని అన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం సమిష్టిగా ముందుకు సాగాలని తెలిపారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్ రాం రెడ్డి మాట్లాడుతూ నేడు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా జర్నలిస్టులుగా మన వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకునేందుకు దృష్టి సారించాలని పేర్కొన్నారు. ఈ ఎన్నికలకు సమన్వయ కర్తలుగా వీఎస్‌ఎన్ రెడ్డి, కల్కూరి ఎల్లయ్యలు వ్యవహరించగా, నూతన కమి టీ అధ్యక్షుడిగా చిర్ర శ్రీధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా వడ్డెమాను సుందర్, కోశాధికారిగా మరాటి మల్లేష్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కోశాధికారి ఎన్.రాములు యాదవ్, మేడిపల్లి మండల జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# యోగాతో అన్ని రకాలుగా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు

ఎమ్మెల్యే కెపి వివేకానంద

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** ధనం, ఐశ్వర్యం, ఆనందాల కంటే ముఖ్యమైనది ఆరోగ్యమని, యోగాతో అన్ని రకాలుగా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని బిఆర్‌ఎస్ పార్టీ శాసనసభ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి వివేకానంద అన్నారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని జీడిమెట్ల డివిజన్ సుచిత్రలోని స్టాలియన్ స్ట్రీమ్ ఫిట్నెస్ అండ్ డెకథ్లాన్, నవయుగ్ డిజిటల్స్ సంయుక్తంగా అంతర్యాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే కెపి వివేక్ విచ్చేసి మాట్లాడుతూ ప్రపంచానికి మంచి ఆరోగ్య, అలవాట్లను అందించింది భారతదేశమేనని, యోగా అభ్యాసనతో ఫిజికల్లీ, మెంటల్సీ, ఎమోషనల్లీ, సైకలాజికల్‌గా ఫిట్‌గా ఉంటామని తద్వారా చేసే ప్రతి పనిలో విజయం చేకూరుతుందని అన్నారు. కార్యక్రమంలో ఉపకమిషనర్ నరసింహ, స్టాలియన్ ఫిట్నెస్ నిర్వాహకులు సురేశ్, అభిషేక్, నవయుగ్ డిజిటల్ నిర్వాహకులు హర్ష, బిజిత్ పాల్గొన్నారు.




**షాపూర్‌నగర్‌లో...** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని సూరారం డివిజన్ షాపూర్‌నగర్‌లోని ఎంజెఎం గార్డెన్స్‌లో శివశక్తి యోగా కేంద్రం ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కెపి వివేక్ పాల్గొని యోగాసనాలు చేశారు. ఈ సందర్భంగా వివేక్ మాట్లాడుతూ ప్రతిఒక్కరు దైనందిక జీవనంలో యోగాను అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో శివశక్తి యోగా కేంద్రం ఆచార్యులు మల్లేశ్, పూర్ణ, విజయ్, కార్పొరేటర్‌లు సత్యానారాయణ, జగన్, హేమలత సురేశ్ రెడ్డి, మహమ్మద్ రషీదా రఫీ, నాయకులు సోమేశ్ కుమార్, రుద్ర అశోక్ పాల్గొన్నారు.

# ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు


**ప్రజాపక్షం/ నిజాంపేట్ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఘనంగా అంతర్జాతీయ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. నిజాంపేట్‌లో రిటైర్డ్ జడ్జీ జనార్థన్ ఆధ్వర్యంలో పతాంజలి యోగ వారు ఏర్పాటు చేసిన యోగా దినోత్సవంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి పాల్గొని యోగాసనాలు చేశారు. బాచుపల్లిలోని మమత అకాడమి ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, డిపార్ట్మెంట్ ఆఫ్ మైక్రోబయాలజీ, కమ్యూనిటీ మెడిసిన్ సంయుక్తంగా అంతర్జాతీయ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మమతా ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ పువ్వాడ అజయ్ కుమార్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పువ్వాడ నయన్ రాజ్, కళాశాల డీన్ పి.హరికృష్ణ, సూపరిండెంట్ బ్రిగేడియర్ డాక్టర్ సురేశ్ కుమార్, డిప్యూటీ మెడకల్ సూపరిండెంట్ డాక్టర్ ప్రణీత్ కుమార్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ నవీన్ కుమార్‌లు పాల్గొని యోగాసనాలు చేశారు. బాచుపల్లి కౌసల్య కాలనీలో బిజెపి ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను నిర్వహించారు, యోగా గురువు నరసింహ హాజరై యోగ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కార్యదర్శి కొల్లి మాధవి, బాచుపల్లి శాఖ బిజెపి అధ్యక్షులు ప్రసాద్ రాజు పాల్గొని యోగాసనాలు చేశారు.



**చింతల్ త్రివేణి స్కూల్‌లో...**

చింతల్‌లోని త్రివేణి స్కూల్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. యోగా గురువు ముకుంద రావు పర్యవేక్షణలో పాఠశాల సీఎస్ఓ సుబ్బారావు, ప్రిన్సిపల్ శివ కీర్తనల ఆధ్వర్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు యోగాసనాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగా అనేది వ్యాయామం కాదని, మన జీవిత విధానం అని చెప్పారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ నళిని, సీఆర్ఓ వెంకట్రావ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్‌టిసి 8వ రాష్ట్ర మహాసభను విజయవంతం



**ప్రజాపక్షం/దుండిగల్ :** ఆర్టీసి బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం భారీ సభ విజయవంతం చేయాలని జీడిమెట్ల డిపో అధ్యక్షులు పరుష శ్రీశైలం యాదవ్ అధ్యక్షులు కోలా రాజు గౌడ్ అన్నారు. అనంతరం మాట్లాడుతూ... తెలంగాణ ఆర్టీసిలో బిసి ఉద్యోగులు నూటికి 50 పైగా ఉన్నారని కానీ ఆర్టీసిలో బిసి ఉద్యోగులకు అడుగడుగునా అన్యాయం, వివక్షత కొనసాగుతుందని ఆర్టీసిలో కిలోమీటర్స్ పెంచి ఓటి డ్యూటీల పేరుతో ఉద్యోగులపై విపరీతమైన పనిభారం పెంచడం. మహాలక్ష్మి పథకాన్ని ఆర్టీసిలో విజయవంతంగా అమలు చేశామని కానీ మహాలక్ష్మి పథకం వలన ఆర్టీసి ఉద్యోగులపై మరింత పనిభారం పెరిగిందని అన్నారు. ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు గతంలో బస్ భవన్ స్థాయిలో హెచ్‌ఆర్‌డితో జాయింట్ మీటింగ్, రీజియన్ స్థాయిలో జాయింట్ మీటింగులు బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం జరపడం వలన సమస్యలు పరిష్కారమయ్యేవని తెలిపారు. 2021పేస్కేల్ చేసి ఉద్యోగులని ప్రభుత్వంలో విలీనం చేయాలనేదే సంఘం యొక్క ఎజెండా అని బిసి ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా డిపో స్థాయిలో, రీజియన్ స్థాయిలో ఇడి స్థాయిలో, బస్ భవన్ స్థాయిలో జాయింట్ మీటింగ్స్ జరిగే విధంగా సర్క్యులర్స్ జారీ చేయాలని అన్నారు. కావున టిజిఎస్‌ఆర్‌టిసి బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం 8వ రాష్ట్ర మహాసభకు బిసి/ఎస్సీ/ఎస్టీ/మైనార్టీ ఉద్యోగులు పెద్ద ఎత్తున కదిలివచ్చి సభను విజయవంతం చేయాలని మన సమస్యలు పరిష్కరించుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ ఎం.మహేష్ యాదవ్, ఉమాదేవి కృష్ణ కవిత తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ అడుగు జాడల్లో నడుద్దాం



**ప్రజాపక్షం/మల్కాజిగిరి :** తెలంగాణ సిద్ధాంత కర్త, ఉద్యమ స్ఫూర్తి ప్రధాత ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాల కోసం ఆయన అడుగు జాడల్లో ముందుకు వెళతామంటూ తెలంగాణ ఉద్యమ నేతలు, బిఆర్‌ఎస్ నేతలు తెలిపారు, మౌలాలి చౌరాస్తాలో శనివారం జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ శ్రేణులు మహ్మద్ ఉస్మాన్, అమీనుద్దీన్, వంశీ ముదిరాజ్, శ్రీనివాస్, మారుతి ప్రసాద్, నర్సింగరావు, సంతోష్ గుప్తా, నగేష్, కాశీ యాదవ్, గణేష్, రాజు గౌడ్ పాల్గొన్నారు.

# ప్రహరీ గోడ నిర్మాణ పనులు ప్రారంభం

**ప్రజాపక్షం/మల్కాజిగిరి :** గౌతంనగర్ డివిజన్ పరిధిలోని మిర్జాలగూడ చిన్మయ స్కూల్ పక్కన ఉన్నమార్క్ పార్కుకు రూ.14 లక్షల వ్యయంతో ప్రహరీ గోడ నిర్మాణ పనులను శనివారం స్థానిక సంక్షేమ సంఘ ప్రతినిధులు ప్రారంభించుకొన్నారు. పార్కు స్థలాన్ని కబ్జా అవుతున్న విషయాన్ని తెలియచేయటంతో స్పందించిన మాజీ ఎమ్మెల్యే అధికారులతో సంప్రదించి నిధులు మంజూరు చేయించారని ఈ సందర్భంగా కాలనీ సంక్షేమ సంఘ అధ్యక్షుడు సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు పెరుమాళ్, డానియేల్, రామ్‌నాథ్, కమిటి సభ్యులు రమేష్, శ్రీనివాస్,బాలోజి, శ్రీరామ్ యాదవ్, అఖిల్, మల్లికార్జున నగర్, మోహిత్ కాలనీ వాసులు మాధవి, చిన్ని తదితరులు పాల్గొన్నారు.

# జయశంకర్ సేవలు చిరస్మరణీయం



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** ఆచార్య జయశంకర్ సేవలు చిరస్మరణీయమని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ అన్నారు. నిజాంపేట్ రాజీవ్ గృహకల్పలో తెలంగాణ సిద్ధాంత కర్త ఆచార్య జయశంకర్ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎంసీ బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ పాల్గొని జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జయశంకర్ చేసిన పోరాటం, కృషి ఎనలేనిదని అన్నారు. ఆయన చూపిన బాటలో ప్రతిఒక్కరు పయనించాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు సాంబశివరెడ్డి, కుమార్ రెడ్డి, స్టాలిన్‌రెడ్డి,భిక్షపతి,ముత్యాలు, స్వర్ణకుమారి,లక్ష్మి ,వెంకట్,శివ పాల్గొన్నారు.

# యోగా చేసి ఆరోగ్యాన్ని కాపాడుకుందాం



**ప్రజాపక్షం/ఘట్‌కేసర్ :** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని ఔషపూర్ సెయింట్ పాల్స్ హైస్కూల్‌లో యోగాడే కార్యక్రమంలో భాగంగా యోగాసనాలు వేసిన విద్యార్థులు పాఠశాల డైరెక్టర్లు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సుశీల సింగ్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో ఆరోగ్యం ప్రధానమని దానికి యోగా ఎంతగానో దోహదపడుతుందని ప్రతి ఒక్కరు రోజు వారి జీవితంలో యోగాని అలవాటు చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు విజయ్ చంద్ర, కిషోర్, వరప్రసాద్,లక్ష్మి నారాయణ,శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# నిస్పక్షపాతంగా రైతు భరోసా నిధులందించాలి



**ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి :** రైతు భరోసా నిధుల పంపిణీలో ప్రభుత్వం కక్ష సాధింపు ధోరణితో వ్యవహరిస్తోందంటూ బిజెపి జిల్లా అర్బన్ అధ్యక్షుడు ఎస్, మల్లారెడ్డి మండి పడ్డారు. జిల్లాలోని రైతులను మోసం చేసే రీతిలో కేవలం మూడుచింతలపల్లి మండలానికి మాత్రమే రైతు భరోసా నిధులు పంపిణీ చేస్తున్నారని ప్రశ్నించారు. జిల్లాలోని అన్ని మండలాలకు చెందిన వ్యవసాయదారులందరికి నిస్పక్షపాతంగా రైతు భరోసా నిధులందించి వ్యవసాయానికి తోడ్పడాలని కోరారు.

# తెలంగాణ సమాజం గుండెల్లో చిరస్మరణీయుడు

**ప్రజాపక్షం/కూకట్‌పల్లి :** స్వరాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు, తెలంగాణ సిద్ధాంత కర్త, స్ఫూర్తి ప్రదాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా మూసాపేట్‌లోని ఆంజనేయ నగర్ చౌరస్తాలో బిసి వికాస సమితి రాష్ట్ర అధ్యక్షులు భాశెట్టి నర్సింగ్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరై జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన టిపిసిసి అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, తెలంగాణ ఓబీసీ సెల్ వైస్ చైర్మన్ తూము వినయ్ కుమార్, టిపిసిసి లేబర్ సెల్ నాయకులు సప్పిడి భాస్కర్, బిసి ఐక్యవేదిక నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఒగ్గు కిశోర్‌కు సన్మానం



**ప్రజాపక్షం/షాద్‌నగర్:** దస్తావేజు లేఖరుల అసోజియేషన్ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన ఒగ్గు కిశోర్‌ను ఘనంగా సత్కరించారు. శనివారం షాద్‌నగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షునిగా ఎన్నికైన ఒగ్గు కిశోర్‌ను గ్రంథాలయ అభివృద్ధి కమిటి సభ్యుడు అందె జంగరాజు, పణీ కుమార్‌లు పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. గత మూడు పర్యాయాలుగా దస్తావేజు లేఖరుల అసోసియేషన్ తరుపున నిర్వీరామంగా అధ్యక్షుడిగా ఒగ్గు కిశోర్ ఎన్నిక కావడం ఎంతో అభినందనీయమని అన్నారు. భవిష్యత్‌లో మరిన్ని ఉన్నతమైన పదవులు పొందేందుకు కృషి చే యాలని ఆకాంక్షించారు. ఓవైపు రాజకీయ నాయకుడిగా..మరోవైపు న్యా యవాద వృత్తి సాగిస్తూ డాక్యుమెంట్ రైటర్‌గా పేరు ప్రతిష్టలు సాధించుకున్న కిశోర్ భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి చేరుకునేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు.

## తెలంగాణ జాతిపిత జయశంకర్‌కు ఘన నివాళి



**ప్రజాపక్షం/ఎల్‌బి నగర్ :** తెలంగాణ సిద్ధాంతకర్త, స్ఫూర్తి ప్రధాత, తెలంగాణ జాతిపిత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఘన నివాళి అర్పించారు. శనివారం చింతల కుంట వద్ద జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళార్పించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, ఎల్‌బి నగర్ నియోజకవర్గ కార్యదర్శి సామిడి శేఖర్‌రెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్ర ఏర్పాటుఆకాంక్షను నెరవేర్చడంలో జయశంకర్ సార్ కృషి మరువలేమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ మండల కార్యదర్శి శేషరాజుపల్లి శ్రీదేవి, సరూర్ నగర్ మండల సహాయ కార్యదర్శి కందుల సుధాకర్, నాయకులు

## యోగాతో క్రమశిక్షణ

ఎస్ఆర్‌డిజి స్కూల్ ప్రిన్సిపాల్ శిరీష



**హైదరాబాద్:** యోగాకు మతం రంగును పూయడం సరైనది కాదని, దానిని ఒక శాస్త్రీయ ప్రక్రియగా చూడాలని బోడుప్పల్‌లోని ఎస్ఆర్‌డిజి పాఠశాల ప్రిన్సిపాల్ బిఎన్ఎల్ శిరీష వ్యాఖ్యానించారు. పాఠశాలలో శనివారం 11వ అంతర్జాతీయో యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆహుతులు, విద్యార్థులను ఉద్ధేశించి ఆమె మాట్లాడుతూ, యోగా సాధన వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని, క్రమశిక్షణ అలవడుతుందన్నారు. విద్యా సంస్థల్లో యోగాను ఒక ప్రత్యేక పాఠ్యాంశంగా ప్రవేశపెట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. అనంతరం జరిగిన యోగా ప్రదర్శనల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దివ్యజ్యోతి హైస్కూల్‌లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



**ప్రజాపక్షం/ఖైరతాబాద్ :** అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు నారాయణగూడలోని దివ్యజ్యోతి హైస్కూల్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా టీచర్ గీత ఆధ్వర్యంలో జరిగిన రెండు గంటల యోగా సెషన్‌లో ఒకటి నుంచి పదోతరగతులకు చెందిన 85 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ జె.మమతారెడ్డి యోగా ప్రాధాన్యం గురించి వివరించారు. 'యోగా సనాతన (శాశ్వతమైన), పురాతన్ (పురాతన),నిట్ నూతన్ (ఎప్పుడూ కొత్తది) అంటూ వర్ణించారు. యోగాతో శరీరం ఫిట్‌నెస్‌తోపాటు మనస్సుకు ప్రశాంతత చేకూరుతుందని, దీంతో మనిషి ఆరోగ్యంగా ఉంటారన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ ఈ ప్రాచీన జ్ఞానాన్ని ప్రతి ఇంటికి వ్యాప్తి చేస్తానని ప్రతిజ్ఞ చేయాలని ఆమె సూచించారు. అనంతరం యోగాసనాల్లో పాల్గొన్న విద్యార్థులను యాజమాన్యం ఘనంగా సత్కరించి, అభినందించింది. కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం, సిబ్బంది పాల్గొన్నారు.

### 'ఆక్స్‌ఫర్డ్'లో ముగిసిన యోగా వేడుకలు




సమాజ ఆరోగాన్ని కాంక్షిస్తూ ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ హైస్కూల్ (ఒజిహెచ్ఎస్) వారం రోజుల పాటు యోగా దినోత్సవాన్ని నిర్వహించింది. మూడువేల మందికిపైగా విద్యార్థులు, తల్లిదండ్రులు, అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ఒక భూమి, ఒక ఆరోగ్యం కోసం యోగా' అనే థీమ్ ద్వారా యోగసనాలు శనివారం ప్రదర్శించారు. యోగా బోధకులు రంజిత్, సాత్విక ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రాథమిక ఆసనాలు, శ్వాస వ్యాయమాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. సామాజిక సమ్మిళిత కార్యక్రమంలో భాగంగా యోగా వేడుకలు ఘనంగా ముగిశాయి. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ప్రార్థన మణికొండ, కరస్పాండెంట్ ప్రభాకర్, డీన్ రమణజుల, సిబిఎస్ఇ ప్రిన్సిపాల్ రేఖారావు, ప్రీ ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపాల్ ఫాతిమా ఖాజీమ్, ఒజిహెచ్ఎస్ స్వచ్ఛంద సేవకులు అర్చన, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌బినగర్ నియోజకవర్గంలో సమస్యలు పరిష్కరించాలని సిపిఐ వినతి



**ప్రజాపక్షం/ఎల్‌బి నగర్ :** ఎల్‌బి నగర్ నియోజకవర్గంలోని 11 డివిజన్లలో అనేక సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, డ్రైనేజీ, వరద ప్రభావం కాలనీలు ఉన్నాయని వాటిపై చర్యలు తీసుకుని సమస్యలకు పరిష్కారం చూపాలని ఎల్‌బి నగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్‌ను సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, సామిడి శేఖర్‌రెడ్డి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్ బి నగర్ నియోజకవర్గంలో లోతట్టు ప్రాంతాలను గుర్తించి ముందస్తుగా రక్షణ చర్యలు చేపట్టాలని, ఆటో నగర్, హరిణి వనస్థ, పుల్లారెడ్డి స్వీట్ హౌస్‌తో పాటు బిఎన్‌రెడ్డి, బిడి రెడ్డి గార్డెన్‌లో చినుకుపడితే చెరువులకు తలపించేలా ఉందని, తక్షణ చర్యలు తీసుకోని ప్రజల సమస్యలను పరిష్కారించాలన్నారు. నియోజకవర్గంలో కొంత మంది ఎలాంటి అనుమతులు లేకుండా సెల్లార్ త్వాకాలు జరుగుతున్నాయని వాటిపై చర్యలు తీసుకోవాలని కమిషనర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ మండల కార్యదర్శి శేషురాజు పల్లి శ్రీదేవి, సరూర్ నగర్ మండల సహాయ కార్యదర్శి కందుల సుధాకర్, మున్సిపల్ రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మద్దిలేటి, ఏఐటియుసి హయత్ నగర్ మండల కార్యదర్శి నాగరాజు, సురేందర్, చేంది సుమతి తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తులకు 25 రోజుల్లో పరిష్కారం



**ప్రజా పక్షం/ గండిపేట:** శంషాబాద్ మండల పరిధిలో ఉన్న 45 గ్రామాల్లో గ్రామ గ్రామాన నిర్వహించిన రెవెన్యూ సదస్సులు జయప్రదం అయ్యాయని ఈ రెవెన్యూ సదస్సుల్లో 890 దరఖాస్తులు అందాయని శంషాబాద్ మండల తహసిల్దార్ రవీందర్ దత్తు అన్నారు. శనివారం ఆయన మండల కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ మండల పరిధిలోని రెండు టీములుగా ఏర్పాటు చేసి నిర్వహించిన రెవెన్యూ సదస్సులు అందిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో ఎంట్రీ చేయించి విచారణ చేపడతామన్నారు. రెవెన్యూ సదస్సుల్లో అందిన 890 దరఖాస్తులను మరో 25 రోజుల్లో పరిష్కరిస్తామన్నారు. ఈ దరఖాస్తుల్లో ప్రధానంగా మిస్సింగ్ సర్వే నంబర్ల పరిష్కారంకై 339 దరఖాస్తులు, పెండింగ్ మోటివేషన్ దరఖాస్తులు 145, డిఎస్ పెండింగ్ 104 దరఖాస్తులు, ఎక్స్టెండ్ కరెక్షన్ కొరకు 35 దరఖాస్తులు, ల్యాండ్ నేచర్ దరఖాస్తులు 18, పట్టాదారు పేరు ఐదు దరఖాస్తులు, పి ఓ బి ట్రిబుల్ వన్ దరఖాస్తులు 111, వాట్ సీ కింద ఎనిమిది దరఖాస్తులు అందగా, 38 బి కింద ఒక దరఖాస్తు, వారసత్వం దరఖాస్తులు 111, ఇతర సమస్యల పరిష్కారం కై 30 దరఖాస్తులు తాసిల్దార్ రవీందర్ దత్తు తెలిపారు. త్వరితగతిన ఈ దరఖాస్తులను విచారణ జరిపి పరిష్కరిస్తామని ఆయన తెలిపారు.

## బోధన, ఉపకారవేతనాలు, బకాయిలు తక్షణమే విడుదల చేయాలి

ఎఐవైఎఫ్ డిమాండ్



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న రూ. 8వేల కోట్ల విద్యార్థుల బోధన, ఉపకారవేతన ఫీజు బకాయిలను తక్షణమే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య (ఎఐవైఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్ర, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు, ఆర్. బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి నెర్లకంటి శ్రీకాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థులు పెండింగ్ పీజు రియింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో హిమాయత్ నగర్ లోని సత్యనారాయణ రెడ్డి భవన్ వద్ద శనివారం సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కె.ధర్మేంద్ర, ఆర్.బాలకృష్ణ, నెర్లకంటి శ్రీకాంత్ లు మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ప్రారంభించి, అమలు చేసిన నాటి కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు అదే ప్రభుత్వం ఈ పథకానికి తూట్లు పొడుస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థుల పట్ల నిర్లక్ష్య వైఖరి విడనాడి తక్షణమే బకాయిలనువిడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉన్నత విద్యారంగాన్ని అభివృద్ధి పరచి, మేధో సంపత్తిని పెంచాల్సిన పాలకులు వారి బాధ్యతలను విస్మరించడం శోచనీయమన్నారు. విద్యార్థులను ఓట్లతో ముడిపెట్టకుండా రాష్ట్ర ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కార దిశగా అడుగులు వేయాలని వారు కోరారు. బోధన రుసుములు, ఉపకార వేతనాల కోసం రాష్ట్రంలో ఏటా 12.50 లక్షల మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకుని వీటి ఆధారంగా తమ చదువులను కొనసాగిస్తున్నారని, ఈ నేపథ్యంలో ఇప్పటికే కోర్సులు పూర్తి చేసిన ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ, ఇబిసి విద్యార్థులకు ఉపకారవేతనాలు, బోధన ఫీజులు అందకపోవడంతో ఆయా కళాశాలలను సర్టిఫికెట్లు ఇవ్వని పరిస్థితి నెలకొందన్నారు. తక్షణమే పెండింగ్ ఫీజు రియాంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేసి విద్యార్థులనుఆదుకోవాలని కోరారు. లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలను ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు మాజీద్ అలీఖాన్, హేమంత్, మహమూద్, విశాల్, నితిన్,కీర్తన, మృణాళిని, సీమ, రమ్య, నళిని, నదీమ్, కిషోర్ లతో పాటు 50మంది బాధిత విద్యార్థులు పాల్గొన్నారు.

## తిరిగి తెరుచుకున్న మాంగళ్య షాపింగ్ మాల్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** 'అపహాస్యమౌతున్న ఆక్యూపెన్సీ సరిఫికెట్ నిబంధన' శిర్షికతో 'ప్రజాపక్షం'లో ఈనెల 10వ తేదీన ప్రచురితమైన వార్తకు మహానగర పాలక సంస్థ(జిహెచ్ఎంసి) ఉన్నతాధికారులు స్పందించిన విషయం తెల్సిందే. ముషీరాబాద్ చిక్కడపల్లి ఆర్‌టిసి క్రాస్ రోడ్స్‌లో ఆక్యూపెన్సీ సర్టిఫికెట్ లేకుండా మంగళ్య షాపింగ్ మాల్‌ను ప్రారంభించారు. భవన నిర్మాణం ఒకవైపు కొనసాగుతుండగానే మరోవైపు షాపింగ్ మాల్‌ను నిర్వహిస్తున్నారు. ఈ విషయాన్ని 'ప్రజాపక్షం' వెగులులోకి తీసుకొచ్చింది. వార్తకు స్పందించిన జిహెచ్ఎంసి పట్టణ ప్రణాళిక(టౌన్‌ప్లానింగ్) విభాగం అధికారులు షాపింగ్ మాల్‌ను సీజ్ చేశారు. అయితే శుక్రవారం సాయంత్రం తిరిగి మంగళ్య షాపింగ్ మాల్‌ను తెరించారు. భవన యజమానులు మరోసారి ఆక్యూపెన్సీ సర్టిఫికేట్ కోసం జిహెచ్ఎంసికి దరఖాస్తు చేసుకున్నారు. భవనానికి సంబంధించి రెండింతలు తాకట్టు(మార్టిగేజ్) చేసుకొని పార్శల్ ఆక్యూపెన్సీని జిహెచ్ఎంసి ఉన్నతాధికారులు జారీ చేశారు. జిహెచ్ఎంసి ముషీరాబాద్ డిప్యూటీ కమిషనర్ మంగళ్య షాపింగ్ మాల్‌ను సీజ్ చేశారు. నిబంధనల ప్రకారం సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ సీల్‌ను శుక్రవారం తొలగించారు. దీంతో మంగళ్య షాపింగ్ మాల్ యజమాన్యం యథావిధిగా వ్యాపార కార్యాకలాపాలు ప్రారంభించింది. అయితే భవనం ముందు ఇంకా సెంట్రింగ్ రాడ్స్ అలాగే ఉన్నా తాత్కాలిక ఆక్యూపెన్సీ జారీ చేయడం గమనార్హం.



## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:** గ్రామీణా ప్రాంతాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. శనివారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ముకునూర్,రాయపోల్,పోల్కంపల్లి గ్రామం అనుబంధ గ్రామమైన మాన్య గూడ గ్రామలలో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథులుగా హజరై సుమారు 2కోట్ల రుపాయల నిధులతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలతో పాటు,శంకుస్థాపనలు, ప్రాంభోత్సవాలు చేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణా ప్రాంతాలలో పేద ప్రజల జీవన ప్రమనాలు మెరుగుపర్చటానికి,అస్థవ్యస్థంగా ఉన్న గ్రామాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేయటానికి ప్రభుత్వం ద్వార ప్రత్యేక నిధులు తీసుకొచ్చామన్నారు.నియోజక వర్గానికి సుమారు 4వేల ఇందిరమ్మ ఇళ్ళ మంజూరిలో బాగంగా ఇబ్రహీంపట్నానికి 500ల ఇళ్ళను నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ళను మంజూరి చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని తెలిపారు.పది సంత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం పరిపాలించిన ఏనాడు పేద ప్రజల సమస్యలు పటించుకోలేదని విమర్శించారు.గత ప్రభుత్వం 7లక్షల



కోట్ల రుపాయలు అప్పులు ప్రభుత్వం నెత్తిన పెట్టితే వాటికి మిత్తిలు చెల్లిస్తున్నామని అన్నారు. మున్సిపాలిటీలను అభివృద్ధి చేయటానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వంద కోట్ల రుపాయలు మంజూరి చేశారని,అలాగే గ్రామీణ ప్రాంతాలలో కూడ పిఆర్,ఆర్ అండ్ బి రోడ్లను,ప్రజల మౌలిక సదుపాయలను అభివృద్ధి చేయటానికి మరో వంద కోట్ల రుపాయలు ప్రత్యేక నిధులు మంజూరి చేయించి సమస్యలు లేని నియోజక వర్గంగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో సిడిపిఓ వినితాదేవి,వివిధ శాఖల అధికారులు,మాజీ ప్రజాప్రతినిధులు,అంగన్ వాడీ వర్కర్లు పాల్గోన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన మధుయాష్కీ



**ప్రజాపక్షం/ఎల్‌బినగర్ :** సిఎం రిలీఫ్ ఫండ్ పొం దడం ద్వారా ఎంతో మంది పేదలు ఆర్థికం గా ఉపశమనం పొందగలుతున్నారని, ప్రైవేటు ఆ సుపత్రులలో చికిత్స పొందుతున్న సామాన్యులకు వైద్యభారం తగ్గుతుందని టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపి మధుయాష్కీ గౌడ్ పేర్కొన్నా రు. వివిధ అనారోగ్య కారణాలతో ప్రైటు ఆసుపత్రులలో చికిత్స పొందిన ఎల్‌బి నగర్ నియోజకవర్గానికి చెందిన పలువురు మధుయాష్కీ గౌడ్ సంప్రదించగా... స్పందించిన ఆయన సిఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించారు. సదరు సిఎం ఫండ్ చె క్కులను వనస్థలిపురం లోని పార్టీ కార్యాలయంలో శనివారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ పేదల పక్షమేనని వారి సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. ఎంతో మంది సిఎం రిలీఫ్ ఫండ్ పొందడం ద్వారా ఆర్థిక ఉశమనం పొందగలగుతున్నారని తెలిపారు. హయత్ నగర్‌కు చెందిన కళ్లెం నరోత్తం రెడ్డి (రూ. 60 వేలు), హస్తినాపురంకు చెందిన కిరణ్ కుమార్ (రూ. 60వేలు), కొలువుల మల్లేష్ (రూ. 60 వేలు) సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి, హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అశోక్ గౌడ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమ కిరీటం జయశంకర్

షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**ప్రజాపక్షం/షాద్‌నగర్:** తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఒక ఉద్యమ కిరీటంగా నిలిచిపోయారని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వివరించారు. శనివారం ఫరూఖ్‌నగర్ ఎంపిడిఓ కార్యాలయం ముందు ఉన్న ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి జెఎసి, ఉద్యమకారులతో కలిసి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 1952 నుంచి తెలంగాణ ఉద్యమ భావజాలాన్ని తెలంగాణ సమాజంలో అవగాహన కల్పించడంతోపాటు మలిదశ ఉద్యమానికి సిద్ధాంతకర్తగా రాజకీయ పక్షాలన్నింటిని ఒప్పించడంలో కీలక భూమిక ప్రొఫెసర్ జయశంకర్ సార్ పోషించారని వివరించారు. ఎలాంటి స్వార్థం లేకుండా నిస్వార్థంగా తెలంగాణ ప్రజల కోసం ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. అందుకే తెలంగాణ ప్రజలు జయశంకర్ సార్‌ను తెలంగాణ జాతిపతి అని పిలుస్తారని వివరించారు. అనాడు ప్రతిపక్ష పార్టీలను ఒప్పించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత సోనియాగాంధీకే దక్కిందని పేర్కొన్నారు. తెలంగాణ సమాజం ఎన్నటికి మరువ లేదని ఉద్యమకారులు ప్రొఫెసర్ జయశంకర్ జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. సార్ అశయాలను కొనసాగించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ బాబర్‌ఖాన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చెన్నయ్య, నేతలు మహ్మద్ ఇబ్రహీం, రఘు నాయక్, బాలునాయక్, మాజీ జడ్పిటిసి వెంకట్ రాంరెడ్డి, కృష్ణారెడి తదితరులు పాల్గొన్నారు.

**తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త జయశంకర్ సార్**

తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని, తొలిదశ ఉద్యమం నుండి మలిదశ ఉద్యమం వరకు నిర్వీరామంగా పని చేశారని కేశంపేట మాజీ ఎంపిపి వై. రవీందర్ యాదవ్ వివరించారు. శనివారం పట్టణంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో జయశంకర్ వర్ధంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతానికి జరుగుతన్న అన్యాయాన్ని గమనించి ప్రత్యేకంగా రాష్ట్రం కావాలని ఉద్యమాలు చేయడం మొదలు పెట్టారని వివరించారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ సూచనతో కెసిఆర్ సారధ్యంలో జెఏసిని ఏర్పాటు చేసి రాష్ట్రాన్ని సాధించేందుకు కృషి చేశారని వివరించారు. తెలంగాణ ప్రాంతం ఉన్నంత కాలం ప్రొఫెసర్ జయశంకర్ సార్ పేరు ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పి వైస్ చైర్మెన్ ఈట గణేష్, మాజీ మున్సిపల్ చైర్మెన్ నరేందర్, మాజీ వైస్ చైర్మెన్ నటరాజన్ తదితరులుపాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలి

గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు టి.నర్సింహ్మారెడ్డి

**ప్రజాపక్షం/కొత్తూరు:** గ్రామ పంచాయతీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు టంగుటూరి నర్సింహ్మారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం రాష్ట్ర పంచాయతీ రాజ్ డిప్యూటీ డైరెక్టర్ సుధాకర్‌కు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టి.నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులకు నిర్ణీత కాలంలో జీవితాలు చెల్లించకపోవడంతో కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ప్రతి నెల కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లిస్తే వారి సమస్యలకు చెక్ పడే అవకాశాలు ఉంటాయని తెలిపారు. ఇందుకు డిప్యూటీ డైరెక్టర్ సుధాకర్ స్పందిస్తూ రెండు, మూడు రోజుల్లో గ్రామ పంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఇప్పటికే ట్రెజరర్‌కు ఫైల్ పంపించడం జరిగిందని, త్వరలోనే గ్రీన్ ఛానల్ ద్వారా జీతా లు చెల్లించుటకు, ఆర్థికపరమైన పర్మిషన్ కోసం ఫైల్ పంపించడం జరిగిందని తెలిపినట్లు రాష్ట్ర అధ్యక్షుడు నర్సింహ్మారెడ్డి తెలిపారు. పిఎఫ్, ఇఎస్ఐ వంటి అన్ని రకాల సమస్యలపై అధికారులతో చర్చించడం జరిగిందని, వాటన్నింటిపై వినతి పత్రం ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటరాజ్యం ఉప ప్రధాన కార్యదర్శి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.




## యోగాతోనే సంపూర్ణమైన ఆరోగ్యం



**ప్రజాపక్షం/ఎల్‌బినగర్ :** యోగతోనే ప్రజలకు సంపూర్ణమైన ఆరోగ్యం లభిస్తుందని వనస్థలిపురం ఎసిపి పి.కాశిరెడ్డి, బిఎన్‌రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డిలు అన్నారు. శనివారం అంతర్జాతీయ యోగ దినోత్సవంను సచివాలయం నగర్ కాలనీ సంక్షేమ సంఘం భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగాతో శారీరక, మానసిక, ఆధ్యాత్మిక, ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని, యోగ అంటే కేవలం శారీరక శ్రమ మాత్రమే కాదని, శ్వాస వ్యాయామాలతో కూడుకుని మనుషులలో ఉన్నటువంటి ఒత్తిడిని, ఆందోళనను తగ్గించి, వారిని నిరాశ ,నిస్పృహల నుండి బయటకు తీసుకురావడానికి ఉపయోగపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జాగృతి అభ్యుదయ సంఘం అధ్యక్షులు భావన శ్రీనివాస్, తెలంగాణ ప్రభుత్వ ఆయుష్ శాఖ డాక్టర్. రాధ, రమేష్, యోగా శిక్షకుడు వాడపల్లి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

### యోగాతోనే మనిషికి ప్రశాంతత : సుధీర్‌రెడ్డి



యోగా చేయడం ద్వారా ప్రజలకు ఒత్తిడి నుంచి ప్రశాంతతాతో పాటు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని ఎల్‌బి నగర్ నియోజకవర్గ శాసన సభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. శనివారం నవస్థలిపురంలోని రైతు బజార్ వెనుక బాంబు ట్రీ పార్క్ నందు పలు యోగాసనాలు చేశారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం మాజీ కార్పొరేటర్ జిట్ట రాజశేఖర్‌రెడ్డి, డివిజన అధ్యక్షులు చింతల రవికుమార్ గుప్తా, శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### యాచారం మండల పరిధిలో




యోగా సంపూర్ణ ఆరోగ్యానికి ఎంతగానో దోహదం చేస్తుందని హైద్రాబాద్ గ్రీన్ ఫార్మాసిటి సిఐ లిక్కి కృష్ణంరాజు అన్నారు. శనివారం యాచారం మండల పరిధిలోని మేడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ యోగా దినోత్సవాన్ని పోలీస్ సిబ్బంది,విద్యార్థులతో కలి సి యోగాసానాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది తదతరులుపాల్గోన్నారు.

**యాచారంలో..**

మండల కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో యోగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. యోగాసనాలు చేసి అందరిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కొప్పు బాష, మరిపల్లి అంజయ్యయదవ్, కొండాపురం వెంకటేశ్,బిజెపి మండల అధ్యక్షులు జరుపుల విజయ్‌నాయక్ తదితరులు పాల్గోన్నారు.

### సరూర్‌నగర్ డివిజన్‌లో



శరీరం, మనస్సు, ఆత్మ.. ఈ మూడింటిని కలిపే విధానమే యోగా అని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివా రం సరూర్‌నగర్ డివిజన్‌లోని విక్టోరియా మెమోరియల్ హోం మైదానంలో కార్పొరేటర్ ఆకుల శ్రీవాణిఅంజన్ ఆ ధ్వర్యంలో అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని నిర్వహించిన కార్యక్రమానికి ఎంపీ కొండావిశ్వేశ్వర్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములుయాదవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆకుల అంజన్, డివిజన్ అధ్యక్షులు మిట్టపల్లి నర్సింహారెడ్డి, పున్నా గోవర్ధన్, సంధ్యారాణి, కబీర్‌దాస్, జైన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

### పిఅండ్‌టికాలనీలో...



మానసిక ఒత్తిడి నుండి విముక్తి పొందడానికి యోగా ఎంతో ఉపయోగపడుతుందని గడ్డిఅన్నారం డివిజన్ కార్పోరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం పిఅండ్‌టికాలనీలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ యోగా దినోత్సవ కా ర్యక్రమంలో కార్పోరేటర్ బద్దం ప్రేమ్ పాల్గొని విద్యార్థులతో కలిసి యోగా చేసి ప్రాముఖ్యతను తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు దాసరి జయప్రకాష్, స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

### షాద్‌నగర్‌లో....



**ప్రజాపక్షం/షాద్‌నగర్:** ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకునేందుకు యోగా ఎంతో అమూల్యమైందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మెన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం షాద్‌నగర్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని పతంజలి యోగా సమితి ఆధ్వర్యంలో యోగా దినోత్సవంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. యోగా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక అసనాలు చేశారు. ఈ కార్యక్రమంలో నేతలు అందె బాబయ్య, నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి, పట్టణ సిఐ విజయ్‌కుయార్, పట్టణ అధ్యక్షుడు చెన్నయ్య, బస్వం, పానుగంటి శశిధర్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు. యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

### కొత్తూరులో...

యోగాతోనే సంపూర్ణమైన ఆరోగ్యం పొందవచ్చునని, ప్రి ఒక్కరు యోగా చేసి ఆరోగ్యం కాపాడుకోవచ్చునని కొత్తూరు మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్యదేవేందర్ యాదవ్ సూచించారు. శనివారం కొత్తూరు మున్సిపల్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఎంఈఓ అంగుర్‌నాయక్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రవీందర్‌రెడ్డి, కౌన్సిలర్ బ్యాగరిప్రసన్నలత యాదవయ్య పాల్గొన్నారు.

# క్రీడ

## భారత్ 471 ఆలౌట్

### వర్షంతో ఆటకు బ్రేక్..



ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్టు మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో టీమిండియా 471 పరుగులకు ఆలౌట్ అయ్యింది. యశస్వి జైస్వాల్, శుభ్మాన్ గిల్, రిషబ్ పంత్ తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీలు సాధించగా, కేఎల్ రాహుల్ 42 పరుగులు చేశాడు. నలుగురు మినహా మరే బ్యాట్స్‌మెన్ ఆకట్టుకోలేకపోయారు. ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్, జోష్ టంక్ చెరో నాలుగు వికెట్లతో రాణించారు. బ్రైడన్ కార్స్, షోయబ్ బషీర్ చెరో వికెట్ దక్కింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి ఇంగ్లాండ్ మొదట బౌలింగ్ చేయాలని నిర్ణయించింది. గిల్, యశస్వి, పంత్ సెంచరీలు చేసి స్కోర్‌ను 450 దాటించారు. భారత జట్టు తరఫున రాహుల్, యశస్వి జోడీ శుభారంభం అందించింది. తొలి వికెట్‌కు 91 పరుగుల భాగస్వామ్యం నమోదు చేశారు. ఈ మ్యాచ్‌లో టెస్టుల్లో అరంగేట్రం చేసిన సాయి సుదర్శన్, ఎనిమిదేళ్ల తర్వాత మళ్లీ టెస్టులు ఆడిన కరుణ్ నాయర్‌తో పాటు జస్ప్రీత్ బుమ్రా సైతం ఖాతా తెరువకుండానే పెవిలియన్‌కు చేరారు. జడేజా (11), ప్రసిద్ధ్ కృష్ణ (1) పరుగులు చేయగలిగాడు. తొలి రోజు భారత్ మూడు వికెట్లకు 359 పరుగులు చేయగా.. శుభ్‌మన్ గిల్ 127, రిషబ్ పంత్ 65 పరుగులతో అజేయంగా నిలిచారు. తొలిరోజు హాఫ్ సెంచరీ చేసిన వైస్ కెప్టెన్ పంత్ రెండోరోజు సైతం దూకుడుగా ఆడాడు. సిక్సర్ కొట్టిన తన కెరియర్‌లో ఏడో సెంచరీ చేశాడు. టెస్టుల్లో అత్యధిక సెంచరీలు చేసిన భారత వికెట్ కీపర్‌గా నిలిచాడు. మహేంద్ర సింగ్ ధోని వెనక్కి నెట్టాడు. ఆ తర్వాత గిల్ అవుట్ అయ్యాడు. 227 బంతుల్లో 147 పరుగులు చేసిన గిల్ షోయబ్ బషీర్ బౌలింగ్‌లో పెవిలియన్‌కు చేరాడు. ఆ తర్వాత బ్యాటింగ్‌కు వచ్చిన కరుణ్ నాయర్ పరుగులేమీ చేయకుండానే పెవిలియన్ చేరాడు. దాదాపు ఎనిమిదేళ్ల తర్వాత భారత జట్టులోకి చోటు సంపాదించిన నాయర్ తొలి ఇన్నింగ్స్‌లో ఆకట్టుకోలేకపోయాడు. ఆ తర్వాత 178 బంతుల్లో 134 పరుగులు చేసిన పంత్ అవుట్ అయ్యాడు. ఆ తర్వాత శర్దూల్ అవుట్ (1) అవుట్ అయ్యాక.. లంచ్ బ్రేక్ ఇచ్చారు. లంచ్ తర్వాత టీమిండియా వరుసగా వికెట్లు కోల్పోయింది. జస్ప్రీత్ బుమ్రా (0), రవీంద్ర జడేజా (11), ప్రసిద్ధ్ (1) పరుగు చేసి అవుట్ అయ్యారు. ఇంగ్లండ్ బౌలర్లలో బెన్ స్టోక్స్‌కు నాలుగు వికెట్లు దక్కగా.. బ్రైడన్ కార్సే, జోష్ టంగ్, షోయబ్ బషీర్‌కు తలో వికెట్ దక్కింది. రెండోరోజు టీమిండియా 112 పరుగులు చేసి మిగతా ఏడు వికెట్లను కోల్పోయింది. వాతావరణం అనుకూలించడంతో ఫాస్ట్ బౌలర్లు చెలరేగిపోయారు. ఆకాశం మేఘావృతం కావడంతో బౌలర్లకు కలిసి వచ్చింది. ప్రస్తుతం వర్షం కురుస్తుండడంతో మ్యాచ్ నిలిచిపోయింది.

## దుమ్మురేపిన నీరజ్

### పారిస్ డైమండ్ లీగ్‌లో స్వర్ణకాంతులు



భారత ఒలింపిక్ విజేత నీరజ్ చోప్రా మళ్లీ మెరిశాడు. దోహా డైమండ్ లీగ్‌లో నిరాశపరిచిన బడిసె వీరుడు పారిస్ డైమండ్ లీగ్‌లో అదరగొట్టాడు. జూలియన్ వెబర్(జర్మనీ)ను రెండోస్థానానికి పరిమితం చేస్తూ టైటిల్ గెలుపొందాడు. జూనియర్ ఈ రెండేళ్లలో అతడు డైమండ లీగ్‌లో ఛాంపియన్‌గా నిలవడం ఇదే మొదటిసారి. 2017లో జూనియర్ వరల్డ్ ఛాంపియన్‌గా ఈ పోటీల్లో పాల్గొన్న చోప్రా.. ఐదో స్థానంతో సరిపెట్టుకున్నాడు. ఇప్పుడు మాత్రం ఏకంగా టైటిల్ విజేతగా అవతరించి రికార్డులు బద్ధలు కొట్టాడీ భారత స్టార్. ఈమధ్యే దోహాలో జరిగిన డైమండ్ లీగ్‌లో 90 మీటర్ల మార్క్ అందుకున్న చోప్రా.. శుక్రవారం రాత్రి జరిగిన ఫైనల్లో సత్తా చాటాడు. తొలి రౌండ్‌లో ఈటెను 88.16 మీటర్ల దూరం విసిరాడు. రెండో రౌండ్‌లో 85.10 మీటర్లకే పరిమితమైన నీరజ్ తర్వాత మూడు ప్రయత్నాలు ఫౌల్ అయ్యాయి. అయినా సరే ఒత్తిడికి లోనవ్వకుండా ఆఖరిదైన ఆరో రౌండ్‌లో భారత స్టార్ బడిసెను 82.89 మీటర్ల దూరం విసిరి విజేతగా అవతరించాడు. డైమండ్ లీగ్‌లో 90 మీటర్ల దూరంతో చోప్రాకు షాకిచ్చిన వెబర్ ఈసారి మాత్రం తేలిపోయాడు. తొలి రౌండ్‌లో 87.88 మీటర్ల మార్క్ అందుకున్న అతడు తదుపరి ప్రయత్నాల్లో స్థాయికి తగ్గట్టు రాణించలేదు. వెబర్ రెండో స్థానానికి పరిమితం కాగా.. లూయిజ్ మౌరిసియో డిసిల్వా(బ్రెజిల్) మూడో స్థానంలో నిలిచాడు. ఈ సీజన్‌లో సూపర్ ఫామ్‌లో ఉన్న చోప్రా జూన్ 24న ఒస్ట్రావా(చెక్ రిపబ్లిక్)లో జరగనున్న గోల్డెన్ స్పైక్స్ అథ్లెటిక్స్‌లో పోటీ పడనున్నాడు. అనంతరం జూలై 5న తన పేరుతో తొలి సారి నిర్వహిస్తున్న నీరజ్ చోప్రా క్లాసిక్ ఎడిషన్‌లో బల్లెం యోధుడు పాల్గొంటాడు.

## వివాదంలో టీమిండియా కెప్టెన్..

టీమిండియా కొత్త టెస్ట్ కెప్టెన్ వివాదంలో చిక్కుకున్నాడు. శుభ్‌మన్ గిల్‌పై ఐసీసీ చర్యలు తీసుకునే అవకాశం ఉన్నది. లీడ్స్‌లోని హెడింగ్లీలో శుక్రవారం ఇంగ్లండ్‌-భారత్ మధ్య టెస్టు మ్యాచ్ మొదలైంది. ఈ మ్యాచ్‌లో శుభ్‌మన్ గిల్ బ్లాక్ సాక్స్ ధరించి మైదానంలోకి వచ్చాడు. నల్ల సాక్స్ ధరించడం ఐసీసీ నిబంధనలు ఉల్లంఘించడమే. లీడ్స్ టెస్ట్ తొలిరోజు గిల్ అద్భుతమైన బ్యాటింగ్ చేసి టెస్ట్ కెరియర్‌లో ఆరో సెంచరీని చేశాడు. మ్యాచ్ బ్యాటింగ్‌తో రాణించినా గిల్ ఐసిసి రూల్స్‌ని బ్రేక్ చేశాడు. ఈ క్రమంలో గిల్‌పై క్రమశిక్షణా చర్యలు తీసుకునే అవకాశం ఉన్నది. మ్యాచ్ మొదటిరోజు ఇన్నింగ్స్‌లో బ్లాక్ సాక్స్ ధరించడం ఐసీసీ రూల్స్‌కు విరుద్ధం. 19.45 రూల్ ప్రకారం.. ఆటగాళ్లు తెలుపు లేకపోతే క్రీమ్, లేత బూడిద రంగు సాక్స్‌ను మాత్రమే ధరించేందుకు అనుమతి ఉంది. గిల్ నల్ల సాక్స్ ధరించడంపై స్కై స్పోర్ట్స్ ట్వీట్ చేసింది. గిల్‌ను నిషేధించే నిర్ణయం మ్యాచ్ రిఫరీపై ఆధారపడి ఉంటుంది. ఇది ఉద్దేశపూర్వకంగా లెవల్ వన్ నేరమా? కాదా? అని నిర్ణయించాల్సి ఉంటుంది. ఇదే జరిగితే గిల్‌కు మ్యాచ్ ఫీజులో పది నుంచి 20శాతం జరిమానా విధించే అవకాశం ఉంటుంది. అయితే, నిబంధన ఉల్లంఘన అనుకోకుండా జరిగితే.. ఉదాహరణకు అతని సాక్స్ తడిగా.. లేదంటే ఉపయోగించలేనివిధంగా ఉంటే.. శిక్ష నుంచి తప్పుకునేందుకు అవకాశం ఉంది. దీనిపై మ్యాచ్ రిఫరీ రిచీ రిచర్డ్‌సన్ ఏ నిర్ణయం తీసుకుంటారో చూడాల్సిందే.

## షో కేస్ స్పోర్ట్స్




## టోరంటోలో స్క్వాష్ యుద్ధం

ప్రొఫెషనల్ స్క్వాష్ అసోసియేషన్ (పిఎస్ఎ) ఆధ్వర్యంలో ఈనెల 23 నుంచి 27 వరకు జరిగే స్క్వాష్ టూర్ ఫైనల్స్‌కు టోరంటో సిద్ధమైంది.



మోస్తఫా

రివైవల్ ఫిల్మ్ స్టూడియోస్ వేదికగా పురుషులు, మహిళల విభాగాల్లో జరిగే ఈ యుద్ధంలో విజయం కోసం పోటీదారులంతా సర్వశక్తులు ఒడ్డుతారు. రెండు విభాగాల్లోనూ అత్యుత్తమ ప్రదర్శన కనబరచిన ఎనిమిది మంది చొప్పున రంగంలోకి దిగుతారు. ఈ మెగా టోర్నీకి కెనడా ఆతిథ్యం ఇవ్వడం ఇదే మొదటిసారి. గ్రూప్ దశ మ్యాచ్‌లు సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు (భారత కాలమానం ప్రకారం సోమవారం ఉదయం 9.30 గంటలు) ప్రారంభమవుతాయి. రోజుకు ఎనిమిది మ్యాచ్‌లు చొప్పున మొదటి మూడు రోజుల్లో గ్రూప్ దశ ముగుస్తుంది. చివరి రోజున, టైటిల్ కోసం ఫైనలిస్టులు తలపడతారు. పురుషుల విభాగంలో ప్రపంచ నంబర్ వన్ మోస్తఫా అసల్, రెండో స్థానంలో ఉన్న డియోగో ఎలియాస్ ఫేవరిట్స్‌గా బరిలోకి దిగుతున్నారు. గ్రూప్ దశను అధిగమించి, వీరిద్దరూ మరోసారి టైటిల్‌లో తలపడతారన్న అభిప్రాయం వ్యక్తమవుతున్నది. 'ది ర్యాగింగ్ బుల్' అని అభిమానులు పిలుచుకునే మోస్తఫా 2021లో తొలిసారి బరిలోకి దిగి, టైటిల్ కైవసం చేసుకున్న అతను, ఆ తర్వాత వరుసగా ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా ఫైనల్ చేరుకుంటున్నాడు. మొత్తం మూడు పర్యాయాలు టైటిల్ సంపాదించాడు. బ్రిటిష్ ఓపెన్‌లో ఎలియాస్ చేతిలో పరాజయాన్ని ఎదుర్కొన్నప్పటికీ, తిరిగి మళ్లీ విజయాల బాటపట్టి, నంబర్ వన్ స్థానాన్ని పదిలం చేసుకున్నాడు.



డియోగో ఎలియాస్

మోస్తఫాకు గట్టిపోటీనిస్తున్న ఎలియాస్ ఇప్పటి వరకూ ఐదు పర్యాయాలు టూర్ ఫైనల్స్‌లో పాల్గొన్నాడు. ఇప్పటి వరకూ ఒక్కసారి కూడా ఈ టైటిల్ అందుకోలేకపోయిన అతను, ఆరోసారి తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నాడు. కాగా, 2022 రన్నరప్ పాల్ కోల్ గత ఆరు సీజన్లలోనూ పోటీపడ్డాడు. మూడు పర్యాయాలు గ్రూప్ దశ నుంచే నిష్క్రమించాడు. న్యూజిలాండ్‌కు చెందిన ఈ ఆటగాడు, గత కొంతకాలంగా మంచి ఫామ్‌ను కొనసాగిస్తున్నందున, ఈసారి అతను గట్టిపోటీని ఇవ్వడం ఖాయంగా కనిపిస్తున్నది. ఈసారి టైటిల్ వేటలో ఉన్న మరో ఆటగాడు జోయెల్ మాకిన్. 2001లో డేవిడ్ ఇవాన్స్ తర్వాత వేల్స్ నుంచి టూర్ ఫైనల్‌కు అర్హత సంపాదించిన తొలి ఆటగాడిగా గుర్తింపు పొందాడు. ఈ టైటిల్‌ను గతంలో గెల్చుకున్న మహమ్మద్, మార్వాన్ ఎల్షోర్బాగీ పూర్వ వైభవం కోసం ప్రయత్నించడం ఖాయం. వెటరన్ ఆటగాళ్లు కరీం గవాద్, తారెక్ మోమెన్ నుంచి కూడా మెరుగైన ప్రదర్శనను అభిమానులు ఆశిస్తున్నారు.

మహిళల విభాగంలో ప్రపంచ నంబర్ వన్ నౌరాన్ గోహర్ మరోసారి టైటిల్ సాధించడం ద్వారా టూర్ ఫైనల్స్‌లో హ్యాట్రిక్ నమోదు చేయడంపై దృష్టి పెట్టింది. 'ది టెర్మినేటర్'గా పేరుతెచ్చుకున్న ఆమె గత నాలుగు సీజన్లలో ఫైనల్ చేరింది. మూడు పర్యాయాలు టైటిల్ విజేతగా నిలిచింది. రెండో సీడ్‌గా బరిలో ఉన్న ఒలివియా వీవర్ నుంచి ఆమెకు గట్టిపోటీ ఉండవచ్చని పరిశీలకుల అంచనా. ప్రపంచ ర్యాంకింగ్స్‌లో నాలుగో స్థానంలో ఉన్న ఆమె, మొదటిసారి టూర్ టైటిల్ కైవసం చేసుకోవాలన్న పట్టుదలతో ఉంది. అమెరికాకు చెందిన ఈ క్రీడాకారిణికి, ఈసారి తొలిసారి అడుగుపెట్టిన అమీనా ఓర్ఫీ (ఈజిప్టు), శివసంగని సుబ్రమణ్యం (మలేషియా) నుంచి సవాళ్లు ఎదురుకావచ్చు. టెన్నె గిలిస్ (బెల్జియం), సతోమి వతనాబే (జపాన్), అమాండా సోభీ, జార్జినా కెన్నెడీ సైతం టూర్ ఫైనల్స్‌లో తమను తాము నిరూపించుకునే ప్రయత్నంలో ఉన్నారు. నౌర్ ఎల్షబిని పోటీ నుంచి వైదొలగడంతో, మహిళల విభాగంలో గోహర్ విజయావకాశాలు ఎక్కువగా ఉన్నాయని అంటాయన్న అభిప్రాయం వ్యక్తమవుతున్నది.



గోహర్

## బనకచర్ల ప్రాజెక్టును నిలిపివేయాలి

● జులై 15న దేవరకొండలో సిపిఐ జిల్లా మహాసభ ● సిపిఐ జాతీయ సమితి సభ్యుడు పల్లా వెంకట రెడ్డి



ప్రజాపక్షం/నల్లగొండ ప్రతినిధి : తెలంగాణ రాష్ట్రానికి నష్టం చేకూర్చేలా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏకపక్షంగా నిర్మిస్తున్న బనక చర్ల ప్రాజెక్టు నిలిపివేయాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట రెడ్డి డిమాండ్ చేశారు. సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట రెడ్డి డిమాండ్ చేశారు. సిపిఐ నల్లగొండ జిల్లా కార్యవర్గ సమావేశం శనివారం స్థానిక మాగ్దుమ్ భవన్ శనివారం జరిగింది. సమావేశానికి పల్లా వెంకట రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ వరద జలాలపై తెలంగాణ రాష్ట్రంకు ఉన్న హక్కు వాటాన్ని తేల్చకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏకపక్షంగా ప్రాజెక్టును ఏలా నిర్మిస్తుందని ప్రశ్నించారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వానికి చంద్రబాబు ప్రభుత్వం అండదండలు ఉండటంతో ఈ ప్రాజెక్టుకు అనుమతులతో పాటు ఆర్థిక సహకారం అందించే విధంగా చంద్రబాబు పావులు కలుపుతూ తెలంగాణకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. జల వివాదాలు ఉభయ తెలుగు రాష్ట్రాలకు మంచిది కాదని హితవు పలికారు. మరోవైపు రూ.85వేల కోట్ల భారీ వ్యయంతో తలపెట్టిన బనకచర్ల ప్రాజెక్టును ఎపిలోని రైతు సంఘాలు, ప్రజలు వ్యతిరేకిస్తున్న నేపథ్యంలో రెండు రాష్ట్రాలు కూర్చుని సుమారు సముద్రంలో కలిసే 3000 టిఎంసిల జలాలు ఎవరి వాటా ఎంతో తేల్చుకున్న తర్వాతే కట్టుకోవచ్చు అన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎంఎల్‌సి నెల్లికంటి సత్యం మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో సిపిఐ గ్రామ, మండల మహాసభలు విజయవంతంగా పూర్తి చేసుకొని జూలై 15వ తేదీన దేవరకొండ పట్టణంలో నల్లగొండ జిల్లా మహాసభ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈమహాసభలో జిల్లా సమగ్ర అభివృద్ధి, సంస్థగతంగా పార్టీని బలోపేతం చేసుకోవడం తోపాటు ప్రజా ఉద్యమాలపై సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకోవడం జరుగుతుందని తెలిపారు. యాసంగి వరి పంట పండించిన రైతులకు ప్రభుత్వం ఇస్తామన రూ. 500 బోనస్‌ను వెంటనే రైతులకు ఇవ్వాలని కోరారు. అదేవిదంగా రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థులు అధిక స్థానాలు గెలుపొందేందుకు పార్టీ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈసమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు ఉజ్జిని రత్నాకర్ రా వు, జిల్లా సహాయ కార్యదర్శిలు పల్లా దేవేందర్ రెడ్డి,లోడింగి శ్రవణ్ కుమార్, కార్యవర్గ సభ్యు లు పబ్బు వీర స్వామి, ఆర్. అంజచారి,బంటు వెంకటేశ్వర్లు, బొల్లుగిరి నరసింహ, గురుజ రామచంద్రం, నల్ప రాజు రామలింగయ్య, టి వెంకటేశ్వర్లు బొడ్డుపల్లి వెంకట్ రమణ,ఉజ్జిని యాదగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదాం

దేశాన్ని దోచుకుంటున్న మోదీ అమిత్‌షా

జూలూరుపాడు మండల సిపిఐ 13వ మహాసభలో సిపిఐ జాతీయ సమితి సభ్యుడు బాగం హేమంతరావు



ప్రజాపక్షం/జూలూరుపాడు: రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తల సిద్ధంగా ఉండాలని, ప్రతి పంచాయితీలో సిపిఐ ప్రాతినిధ్యం ఉండే విధంగా ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధంగా చేసుకోవాలని సిపిఐ జాతీయ సమితి సభ్యుడు భాగం హేమంతరావు పిలుపునిచ్చారు. సిపిఐ పార్టీ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటుందని, గ్రామీణ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి పనులకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. శనివారం సిపిఐ 13వ మండల మహాసభ పొన్నెకంటి వెంకటేశ్వర్లు, యాస రోశయ్య, గుండె పిన్ని మధు అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభల ప్రారంభ సూచికంగా పార్టీ పతాకాన్ని సీనియర్ నాయకులు తూము కోటయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాగం మాట్లాడుతూ మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు పలువురు మావోయిస్టుల ఎన్‌కౌంటర్లపై సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒక వేళ కేంద్ర ప్రభుత్వం ముందుకు రాకపోతే సుప్రీం కోర్టు ఈ కేసును సుమోటోగా స్వీకరించి న్యాయ విచారణకు ఆదేశించాలన్నారు. ఘటనపై ప్రధాని మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా శత్రు దేశంపై విజయం సాధించిన రీతిలో స్పందించడం విచారకరమని తెలిపారు. స్థానిక ప్రజల హక్కులు, వనరుల దోపిడీకి వ్యతిరేకంగా పోరాటాలు చేస్తున్న వారిని ఏకపక్షంగా ఎన్‌కౌంటర్ చేయడం సమంజసం కాదని పేర్కొన్నారు. ఇది శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యగా చూడాలన్నారు. ఇది ప్రజాస్వామిక హక్కులకు విఘాతం కలిగించే అంశమని, వీటన్నంటినీ పరిగణలోకి తీసుకొని సుప్రీం కోర్టు న్యాయ విచారణ చేపట్టవలసిన అవసరం ఉందని కోరారు. పేద ప్రజలకు ఎర్ర జెండానే భరోసా అని, పేద ప్రజలు, కష్టజీవులు, కర్షకులు, కార్మికుల పార్టీ సిపిఐ అని, సుదీర్ఘ పోరాటాలు, త్యాగాలతో నిర్మితమైన ఎర్ర జెండా పార్టీకి ఎదురులేదని, మరో వందేళ్లైనా చెక్కు చెదరకుండా అజేయంగా నిలుస్తుందని, నిరంతరం సమరశీల పోరాటాలు సాగిస్తున్న సిపిఐ ఒక ప్రాంతానికో, ఒక వర్గానికో పరిమితమైన పార్టీ కాదని స్పష్టం చేశారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే షాబీర్ పాషా మాట్లాడుతూ దోపిడీ, అణచివేతకు గురవుతూ దుర్భరజీవితం గడుపుతున్న ఏజెన్సీ పల్లె ప్రజల జీవన ప్రమాణాల మార్పుకు నంది పలికి ఆధునికతవైపు నడిపించింది ఎర్ర జెండానేనని, అసమానతలు లేని సమాజ నిర్మాణమే కమ్యూనిస్టుల అంతిమ లక్ష్యమని, అన్యాయం, దోపిడీ, అణచివేతలున్నంత కాలం ఎర్రజెండా ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు పూర్తి అవగాహనతో ప్రజా సమస్యలపై స్పందించాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో సిపిఐ వైరా నియోజకవర్గ కన్వీనర్ ఎర్ర బాబు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్, సిపిఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు, చంద్రుగొండ మండల కార్యదర్శి బోర కేశవులు, సిపిఐ కొత్తగూడెం నియోజకవర్గ నాయకులు నేరెళ్ల రమేష్, సిపిఐ నాయకులు ఎస్‌కే నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

## బైంసాలో సిపిఐ నిర్మల్ జిల్లా నాలుగో మహాసభల కరపత్రం విడుదల

ప్రజాపక్షం/బైంసా : సిపిఐ నిర్మల్ జిల్లా నాలుగో మహాసభలకు సంబంధించిన కరపత్రాన్ని శనివారం మిర్చి కాంపౌండ్‌లో విడుదల చేశారు. జులై 6న జరగనున్న, ఈ మహాసభల కరపత్రాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఎస్.విలాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కామ్రేడ్ ఎస్.విలాస్ మాట్లాడుతూ,భారత కమ్యూనిస్ట్ పార్టీ 1925లో లక్నోలో స్థాపించబడిందని గుర్తు చేశారు. గత వంద సంవత్సరాలుగా దేశ స్వాతంత్రం, సమసమాజ స్థాపన ధ్యేయంగా కార్మికులు, రైతులు యువజనులు, మహిళల సమస్యలపై సిపిఐ నిరంతరం పోరాటం చేస్తుందని ఆయన వివరించారు. వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ చట్టం, సామాన్య పౌరులకు సమాచార హక్కు చట్టం గిరిజనులకు అటవీ హక్కుల చట్టం తీసుకురావడంతో సిపిఐ కీలక పాత్ర పోషించిదని పేర్కొన్నారు.ప్రతి మండలంలో సిపిఐని బలోపేతం చేయడానికి నాలుగో మహాసభల్లో తీర్మాణాలు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ మహాసభలకు రాష్ట్ర కార్యదర్శి,అసెంబ్లీ ఫ్లోర్ లీడర్ కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు,మాజీ అసెంబ్లీ ఫ్లోర్ లీడర్, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శివ ర్గ సభ్యులు, జిల్లా ఇన్‌చార్జి కలవేన శంకర్ పాల్గొంటారని విలాస్ వెల్లడించారు. ఈ మహాసభలకు కార్మికులు, రైతులు, మహిళలు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. జులై 6న ఉదయం 11గంటలకు గాంధీ పార్క్ నుండి ర్యాలీ ఉంటుందని ర్యాలీ తర్వాత ప్రతినిధుల మహాసభ జరుగుతుందని ఆయన తెలియజేశారు.



## నిబంధనలు పాటించని కళాశాలలపై చర్యలు

జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారికి ఎఐఎస్ఎఫ్ వినతి



ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఇంటర్ బోర్డు నియమ నిబంధనలు పాటించని ప్రైవేట్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కల్పనకు గోదావరి ఖనిలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో వినతి పత్రం అందజేయడం జరిగిందని ఎఐఎస్ఎ ఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ బోర్డు నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తూన్న, అధిక ఫీజుల వసూళ్లు చేస్తున్న, అధిక ధరలకు పుస్తకాలు అమ్ముతు న్న ప్రైవేట్ ఇంటర్మీడియట్ కళాశాలలపై చర్యలు తీసుకోవాల ని ఆయన అన్నారు. ఇంటర్ ప్రవేశం కోసం కళాశాలలకు వెళ్తే అడ్మిష న్ ఫీజు రూ.2000 నుండి 5000లు దండుకోవడం జరుగుతుందని, ఇంటర్ పూర్తి చేసుకొని సర్టిఫికెట్స్ కోసం కళాశాలకు వెళ్తే రూ.3000ఇవ్వాలని, లేకపోతే సర్టిఫికెట్స్ ఇవ్వమని విద్యార్థులను వారి తల్లిదండ్రులను భయభ్రాంతుల కు గురిచేస్తున్న, ప్రైవేట్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున విద్యార్థులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ రామగుండం మండలం అధ్యక్షులు మా తంగి సాగర్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి : అనుమతి లేని ఇంటర్ కళాశాలలపై, అధిక ఫీజులు వసూలు చేస్తున్న కార్పోరేట్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో శనివారం జిల్లా ఇంటర్ విద్యాధికారి (డిఐఇఒ) వి.గంగాధకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని, ప్రైవేట్ కార్పోరేట్ కళాశాలల్లో వసూలు చేస్తున్న అధిక ఫీజులను నియంత్రించి ప్రభుత్వ అనుమతి లేని కళాశాలల జాబితాను బహిర్గతం చేసి జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలల సమస్యలు పరిష్కరించాలన్నారు. అనుమతి లేని కళాశాలలపై చర్యలు తీసుకోకుండా ప్రభుత్వ కళాశాలలు బలోపేతం చేయకుండా నిమ్మకు నీరెత్తినట్లు ప్రభుత్వం, అధికారులు వ్యవహరిస్తే ఎఐఎస్ఎఫ్ ఉద్యమ కార్యచరణ సిద్ధం చేసుకుని దశలవారీగా పోరాటాలు చేస్తామని, హెచ్చరించారు. కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ నగర అధ్యక్ష, కార్యదర్శులు కేశబోయిన రాము, మామిడిపల్లి హేమంత్, నాయకులు కసిరెడ్డి సందీప్ రెడ్డి తదితరులున్నారు.

## మానవ సమాజం ఉన్నంతకాలం కమ్యూనిజానికి మరణం లేదు



దోపిడీ లేని సమసమాజ నిర్మాణమే సిపిఐ లక్ష్యం : మేకల రవి

ప్రజాపక్షం/ నర్సంపేట : మానవ సమాజం ఉన్నంత కాలం కమ్యూనిజానికి మరణం లేదని, దోపిడీ లేని సమసమాజ నిర్మాణమే సిపిఐ లక్ష్యమని, సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి అన్నారు. శనివారం నర్సంపేట పట్టణంలోని మాదన్నపేట రోడ్డు సిపిఐ కాలనీలో 4 వమహాసభ పాలక కవిత, పిట్టల సతీష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈసభకు ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి మాట్లాడుతూ దేశంలో దోపిడి పాలక ప్రభుత్వాలు కార్పొరేట్ సంస్థలకు భారత దేశ సంపద మొత్తం దోచిపెట్టడానికి మోదీ దోస్తులైన ఆదానీ, అంబానీ లాంటి పెట్టుబడి సంస్థలకు దేశ సంపదను ధారాధత్వం చేస్తున్నారన్నారు. సంపన్నులకు సబ్సిడీలు ఇస్తూ, పేద ప్రజలకు పన్నులు వేస్తూ పేద మధ్యతరగతి ప్రజలు అనేక ఇబ్బందులు పడే ఆర్థిక విధానాలను రూపొందిస్తున్నారన్నారు. గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు విపరీతంగా పెంచుతూ, నిత్యవసర వస్తువుల ధరలుఆకాశాన్ని విధంగా చేయడంతో పేదవారిపై పెన్నుబారం మోపుతున్నారన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ధరలను నియంత్రించడంలో వైఫల్యం చెందిందని, నిరుద్యోగ యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించకుండా నిరుద్యోగ యువతను విస్మరిస్తూ పరిపాలన సాగిస్తున్నారన్నారు. ఇప్పటికైనా మీరు ఇస్తానన్న సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇచ్చి నిరుద్యోగ యువతను ఆదుకోవాలని లేకుంటే రానున్న రోజుల్లో సిపిఐ ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తుందని, మీ ప్రభుత్వాన్ని గద్దదించేంత వరకు పోరాటాలు చేయాలని మహాసభలో కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ మహాసభలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్, వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శిలు ఎస్‌కే భాషమీయా, పనస ప్రసాద్, సిపిఐ జిల్లా కా ర్యవర్గ సభ్యులు దండు లక్ష్మ ణ్, అక్కపెల్లి రమేష్, గుంపల్లి మునీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



# స్థానికం REGIONAL NEWS

## మహబూబ్‌నగర్, నారాయణపేట, వనపర్తి, నాగర్‌కర్నూల్

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

### కలెక్టర్ ఆదర్శ్ సురభి

**ప్రజాపక్షం / వనపర్తి ప్రతినిధి :** ప్రతి రోజు యోగా సాధన వృత్తిలో వచ్చే ఒత్తిడిని తగ్గిస్తుందని యోగాతో సంపూర్ణ ఆరరోగ్యం వస్తుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. ఆయన మాట్లాడారు. మర్రికుంట గిరిజన సంక్షేమ పాఠశాల ఆవరణలో యోగా సాధన చేశారు.అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. శ్రీనివాసులు, యువజన క్రీడల అధికారి సుధీర్ రెడ్డి, యోగా కార్యదర్శి సుగుణ, ఆయుష్ విభాగం డా. మంజుశ్రీ, డా. ఓమర్ అలీ, డా. జ్యోతి, జిల్లా అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు శంకుస్థాపన



**ప్రజాపక్షం/ మద్దూర్ :** మద్దూర్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు కొడంగల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఎనుముల తిరుపతి రెడ్డి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాడా ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బి. కృష్ణా రెడ్డి, మాజీ జడ్పీటీసీ రఘుపతి రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నర్సింహా, ఏఎంసీ చైర్మన్ ముద్ది భీములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## మునిసిపల్ కార్యాలయం ప్రారంభం

**ప్రజాపక్షం/ మద్దూర్ :** మద్దూరు మున్సిపాలిటీ కేంద్రంలో నూతంగా నిర్మించిన పురపాలక సంఘ కార్యాలయ భవనం కోడంగల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ తిరుపతి రెడ్డి ప్రారంభించడం జరిగింది. ఇల్లు లేన పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్ల యొక్క పత్రాలను 60 ఇండ్లలో 59 మందికి అందయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాడా స్పెషల్ ఆఫీసర్ వెంకటరెడ్డి, మున్సిపల్ కమిషన్ శ్రీకాంత్, పిఎసిఎస్ చైర్మన్ నర్సింలు, మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మున్సిపాలిటీ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## జూరాల నీరు వృథా!

**ప్రజాపక్షం/ మాగనూర్ :** కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతుంటే వృధాగా జురాల జలశయం నుండి నీటిని వదులుతున్నారని ప్రజా పాలనలో అధికారులు నిద్రపోతున్నారని శనివారం మాగనూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కుడుమూర్ ఎల్లారెడ్డి పేర్కొన్నారు. చిట్టెం నర్సిరెడ్డి బ్యాలన్సింగ్ రిజర్వాయరకు నీటిని వదలకుండా ప్రభుత్వం, అధికారులు నిమ్మకు నీరేతినట్టు వ్యవహారిస్తున్నారన్నారు. వర్షాలు ముందుగానే పడి కృష్ణమ్మ వరద కూడా ముందుగానే వచ్చిన అధికారులకు ఆలోచన మాత్రం రావడం లేదన్నారు.కృష్ణాజలాలనుసంగంబండజలాశయంలోకి తరలించాలన్నారు.

## మినీ ట్యాంకు బహుకరణ

**ప్రజాపక్షం/ మక్తల్ :** నారాయణపేట జిల్లా మక్తల్ మున్సిపాలిటీ క్రీడా మైదానం లో గల స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు విద్యార్థుల సౌకర్యం కోసం త్రాగు మంచినీటి కొరకు దాతలు మన్నాని రాగమ్మ నారాయణ జ్ఞాపకార్థం మన్నాని రుక్మిణి, అంపయ్య, కుటుంబ సభ్యులచే మినీ ట్యాంక్ బహుకరించడం జరిగింది. ట్యాంక్ ప్రారంభకులు కట్టా సురేష్ కుమార్ చేత పూజ చేసి ఆయనతో పాటు మనసాని రాగమ్మ, నారాయణ మనుమడు మనసాని నాగరాజు, మినీ ట్యాంక్ ప్రారంభోత్సవం చేయడం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ నారాయణగౌడ్ మాట్లాడారు. దాతల మనుమడు మనసాని నాగరాజు, ప్రారంభకులు కాంగ్రెస్ నాయకులు కట్ట సురేష్ తో పాటు వచ్చిన వారికీ సన్మానం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ నారాయణ గౌడ్, బిలకంటి శ్రీనివాస్, కల్వాల కిషోర్, మనసాని కిరణ్, రంజిత్, మహేష్, తిమ్మన్న, లెక్చరర్లు తదితరులు పాల్గొన్నారు.

## బస్సు సౌకర్యం కల్పించరూ..



**ప్రజాపక్షం/ధన్వాడః** ధన్వాడ మండలం కిష్టపురం కొండాపురం గ్రామాలకు బస్సు సౌకర్యం లేక ప్రభుత్వ పాఠశాల జూనియర్ కళాశాలలో చదివే వందలాది మంది విద్యార్థులు అధ్యాపకులు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే నారాయణపేట్ డిపో నుండి ధన్వాడ నుండి కోయిల కొండ వరకు బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె,రాజ్ కుమార్ రెడ్డి నారాయణపేట్ ఆర్టీసీ డిపో మేనేజర్ లావణ్యకు శనివారం వినతిపత్రం సమర్పించారు. నారాయణపేట్ జిల్లా ధన్వాడ మండల పరిధిలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాల జూనియర్ కళాశాల ఇటీవల భీష్మరాజ్ ఫౌండేషన్ సభ్యులతో కలిసి చైర్మన్ రాజ్ కుమార్ రెడ్డి సందర్శించారు. ఇక్కడ చదువుకునే విద్యార్థులు నారాయణపేట్ జిల్లాలోని పలు గ్రామాల నుంచి పాఠశాల, కళాశాలలో చదువుకునేందుకు వస్తున్నారని, బస్సు సౌకర్యం లేక వారు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఫౌండేషన్ సభ్యులు గడ్డం, తిప్పన్న, మధుసూదన్ రెడ్డి, హన్మంతు ముదిరాజ్, గోపాల్ గౌడ్, నర్సింహనాయుడు, ఎం సంతోష్, వై.సంతోష్, కృష్ణ యాదవ్, శ్రీనివాస్, వెంకటరావు, రాజు తదితరులు ఉన్నారు.

## ప్రతిఘటన పోరాటాలకు సిద్ధం కావాలి

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎం.బాల్‌నర్సింహ్మ




**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి :** ప్రజా సమస్యలపై ప్రతిఘటన పోరాటాలకు కార్యకర్తలు శ్రేణులు సిద్ధంకావాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాల్‌నర్సింహ్మ పిలుపునిచ్చారు. శనివారం తాడూరు మండలకేంద్రంలో సిపిఐపార్టీ పదోవ మండలమహాసభ సందర్భంగా అంబేద్కర్ విగ్రహంనుంచి పార్టీ జెండావరకు ర్యాలీ నిర్వహించి అక్కడపార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ దేశంలో బిజెపి అధికారం చేపట్టిన తర్వాత మత ఘర్షణలు పెరిగిపోయాయి అన్నారు. నల్లధనం వెలికితీత, ఏడాదికి రెండుకోట్ల ఉద్యోగాలు, సంక్షేమపథకాల అమలు, ధరల నియంత్రణ అన్నింటినిమోడిసర్కార్ గాలికివదిలేసిందన్నారు. నిరంతరం ప్రజల పక్షనాపోరాడేది సిపిఐపార్టీయే అన్నారు. వందసంవత్సరాల చరిత్ర కలిగిన ఏకైక పార్టీ సిపిఐ అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను సక్రమంగా అమలుపర్చడంలేదన్నారు. రైతురుణమాఫీ, రైతుభరోసా ఆరు గ్యారంటీలను అమలుపర్చడంలో విఫలమైందన్నారు. సిపిఐరాష్ట్రసమితి సభ్యులు వార్లవెంకటయ్య, సిపిఐజిల్లా కార్యవర్గసభ్యులు కొమ్ముభరత్, ఈర్లచం ద్రమౌళి, సిపిఐ మండలకార్యదర్శి కుతుబుద్దీన్, డిహెచ్‌పిఎస్ జిల్లాప్రధాన కార్యదర్శిబండిలక్ష్మిపతి, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆచార్య జయశంకర్ 14వ వర్ధంతి

**ప్రజాపక్షం/జడ్చర్లః** ఆచార్య జయశంకర్ 14వ వర్ధంతి పురస్కరించుకుని జడ్చర్ల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణయాదవ్ జయశంకర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ 1952 నుండే తెలంగాణ రాష్ట్ర హోదా కోసం పని చేశారు. నాన్ ముల్కి ఇడ్లీ సాంబార్ గో బ్యాక్ ఉద్యమంలో ఆయన ప్రధాన పాత్ర వహించారని తెలిపారు. 1996 లో ప్రారంభమైన మలిదశ ఉద్యమంలో కీలకపాత్ర వహించడంతో పాటు 2001లో కెసిఆర్ స్థాపించిన తెలంగాణ రాష్ట్ర సమితి పోరాటానికి వెన్నుదన్నుగా ఉండి, సలహాలు సూచనలు ఇస్తూ కెసిఆర్ ను ముందుకు నడిపారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన ఆచార్య జయశంకర్ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు ముందే, అనారోగ్య కారణాలతో భౌతికంగా మనకు దూరమైన ఆయన జ్ఞాపకాలు, సేవలు ఆజరామరంగా ఉంటాయని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ, ఉపాధ్యాయ బృందం బీసీ జాగృతి సేన నియోజకవర్గం అధ్యక్షులు బొల్లమోని నిరంజన్, మండల అధ్యక్షులు గొడుగు నర్సింహులు, కార్మిక విభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సురభి విజయ్‌కుమార్, నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి లింగంపేట్ శేఖర్ యంఆర్‌పిఎస్ జిల్లానాయకులుగంగాపూర్ భీమ్ రాజ్, మండల సహాయకార్యదర్శి చెన్నయ్య, శివశంకర్, తదితరులున్నారు.

## మత్తు పదార్థాల అలవాటుతో భవిష్యత్తు నాశనం

### నారాయణపేట డిఎస్‌పి ఎన్.లింగయ్య, యాంటీ నార్కోటిక్ బ్యూరో డిఎస్‌పి బుచ్చయ్య



**ప్రజాపక్షం/నారాయణపేటః** తెలంగాణ రాష్ట్రాన్ని మత్తు పదార్థాల రహిత రాష్ట్రంగా మార్చడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యాంటీ నార్కోటిక్ బ్యూరో వింగ్ వారి ఆదేశాల మేరకు నషా ముక్త్ భారత్, యాంటీ డ్రగ్ దినోత్సవం జూన్ 26 ఉన్నందున యాంటీ డ్రగ్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు డిఎస్పీ ఎన్.లింగయ్య ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కేంద్రంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ సొసైటి జూనియర్ కళాశాల విద్యార్థులకు ఓ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన డ్రగ్స్ మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై నారాయణపేట డిఎస్పి ఎన్.లింగయ్య, యాంటీ నార్కోటిక్ బ్యూరో డిఎస్పీ బుచ్చయ్య విద్యార్థులతో మాట్లాడారు. మాదక ద్రవ్యాలు గంజాయి వాడకం పై పోస్టర్లను ఆవిష్కరించారు. ఐయామ్ ఆన్ యాంటీ డ్రగ్ సోల్జర్‌గా సుమారు 180 మంది విద్యార్థులను ఎన్రోల్ చేయడం జరిగిందని డిఎస్పి తెలిపారు. సిఐ శివ శంకర్, ఎస్ఐ వెంకటేశ్వర3ట్లు, పోలీసు సిబ్బంది, స్కూల్ టీచర్స్3 , విద్యార్థులు పాల్గొన్నారు.

## గాయకుడు శేఖర్‌చౌహాన్‌కు ఘనంగా సన్మానం




**ప్రజాపక్షం/కల్వకుర్తి :** పాలమూరు మట్టి మాణిక్యాలు అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో భాగంగా జెఎస్ఆర్‌ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమ గాయకునిగా ఎల్.శేఖర్ చౌహాన్‌ను ఎంపికచేశారు. నాగర్‌కర్నూల్‌లోని లహరిగార్డెన్‌లో ఎంపి మల్లురవి, జెడి లక్ష్మి నారాయణలచేతులమీదుగా జెఎస్ ఆర్‌ఫౌండేషన్ అధ్యక్షులు జమ్ములసతీష్‌రెడ్డి అవార్డు అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.

## మహబూబ్‌నగర్ అభివృద్ధికి సహకరించాలి

### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధిః** మహబూబ్‌నగర్ జిల్లా అభివృద్ధికి అన్ని విధాలా సహకరించాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి నూతన మంత్రులను కోరారు. సచివాలయంలో మంత్రులుగా పదవీ బాధ్యతలు స్వీకరించిన రాష్ట్ర కార్మిక ఉపాధి, మైనింగ్, ఫ్యాక్టరీల శాఖా మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి, గిరిజన సంక్షేమం, మైనారిటీల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమారి మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి వారికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహబూబ్‌నగర్ వెనకబడిన ప్రాం తమని మా ప్రాంతాభివృద్ధికి అన్ని విధాలా సహకరించాలని ఆయన మంత్రులను కోరారు. ఎమ్మెల్యే పాటు రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్ తదితరులు ఉన్నారు.

## ఫీజుల దోపిడీపై చర్యలేవీ?




**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధిః** ప్రస్తుతం రాష్ట్రంలో ప్రైవేటు విద్యాసంస్థలు విద్యను వ్యాపారంగా మలుచుకుని, విద్యార్థుల తల్లిదండ్రులను భారీగా ఆర్థికంగా మోసం చేస్తున్న దారుణ పరిస్థితి కొనసాగుతుంది. నిబంధనలు, ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాలను లెక్కచేయకుండా ఫీజులు బస్ ఛార్జీలు, ఇతర ఖర్చుల పేరుతో అమితంగా వసూలు చేస్తున్నారు. ఇక పాఠ్యపుస్తకాల విషయంలో ప్రభుత్వ నియమాలను ఉల్లంఘించి, ప్రైవేట్ పబ్లిషర్ల పుస్తకాలను తప్పనిసరిగా కొనాలనే ఒత్తిడి పెడుతున్నారు. మార్కెట్‌లో రూ.200 కే దొరికే పుస్తకాన్ని రూ.600 కి అమ్మే ప్రయత్నాలు జరుగుతున్నాయి. దోపిడిపై ప్రభుత్వం తక్షణంగా చర్యలు తీసుకోవాలి. విద్యార్థుల భవిష్యత్తును డబ్బుకోసం పణంగా పెట్టే విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎఐఎస్ఎఫ్ డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి రాజు, జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, రాజేష్, ధర్మేంద్ర, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పాఠశాలలోనూ 'యోగా' తప్పనిసరి

### నారాయణపేట కలెక్టర్ సిక్తా పట్నాయక్




**ప్రజాపక్షం/ నారాయణపేట్ :** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పతాంజలి యోగా సమితి భారత స్వాభిమాన్ ట్రస్టు ఆధ్వర్యంలో నారాయణపేట పట్టణంలోని అభినందన్ గార్డెన్స్ లో శనివారం యోగా దినోత్సవం 2025 కార్యక్రమాన్నినిర్వహించారు.కలెక్టర్ సిక్తా పట్నాయక్ , ఎమ్మెల్యే పర్ణికరెడ్డి, స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్, మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, బిజెపి రాష్ట్ర నేత నాగురావు, నామాజీ, భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్।। కె. రాజ్ కుమార్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్।। జయ చంద్ర మోహన్, మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్లు తదితరులు హాజరై యోగాసనాలు వేశారు. అంతకుముందు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పాఠశాలలోనూ విద్యార్థులకు చదువుతో పాటు యోగా కూడా చేయించాలన్నారు.యోగా అనేది శరీరక వ్యాయామమే కాదు, ఒక జీవన విధానం అన్నారు. ప్రతిరోజు క్రమం తప్పకుండా యోగా చేసి ఆరోగ్యంగా ఆనందంగా ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత మన అందరిదని చెప్పారు. మన ఆధ్యాత్మిక, శరీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఒక అద్భుతమైన సాధానం యోగ. నిత్యం యోగ సాధన ద్వారా మన జీవనశైలిని మెరుగుపరచుకుందాం అన్నారు. ఎమ్మెల్యే డాక్టర్।। పర్ణిక రెడ్డి మాట్లాడుతూ మన ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. యోగాను ప్రతిరోజు ఉదయం తప్పకుండా ఒక ఉద్యమంలో చేస్తే అందరి ఆరోగ్యం కూడా బాగుంటుందన్నా రు. యోగా వల్ల కలిగే శారీరక, మానసిక, ఆధ్యాత్మిక,ఆరోగ్యప్రయోజనాల గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకొవాలని, అలాగే ఆచరించాలన్నారు.

## యోగాతో మానసిక ఆరోగ్యం

### మంత్రి జూపల్లి కృష్ణారావు



**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి :** యోగాసాధనతో శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని పొందవచ్చని పర్యాటక, సాంస్కృతికశాఖ మంత్రి జూపల్లికృష్ణారావు అన్నారు. అంతర్జాతీయ యోగాదినోత్సవం సందర్భంగా కొల్లాపూర్ పతాంజలియోగా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజలు, విద్యార్థులతోకలిసి యోగసనాలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యోగా భారతీయ ఘనవారసత్వ సంపదని, యోగా ప్రాచీన సంస్కృతిలో ఒక భాగమన్నారు.

# 'యోగా' తో ఆరోగ్యకర జీవనం..సమాజంలో సానుకూల శక్తి ఒనగూరుతుంది



**ప్రజాపక్షం/ధన్వాడః** ధన్వాడ మండల కేంద్రంలో దారుల ఉన్నత పాఠశాల ఆవరణలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా సామూహికంగా యోగాసనాలు వేస్తూ ప్రతి ఒక్కరు వారి జీవిత ఆయుస్సు కాపాడుకోవాలని అది యోగ తోనే సాధ్యమని తెలిపారు. గ్రామ యోగ సభ్యుతు తదితరులు పాల్గొన్నారు.



**మద్దూర్ :** ఉమ్మడి మద్దూరు మండలంలోని ప్రభుత్వ, ప్రవేట్ కళాశాలలో, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.ప్రభుత్వ డిగ్రీ కళాశాల మద్దూర్ ప్రిన్సిపల్ బి. కృష్ణా రెడ్డి విద్యార్థులచే , అధ్యాపకులచే వివిధ రకాల యోగాసనాలు చేయించారు. పాఠశాల ప్రధానోపాధ్యారాలు సనిత మాట్లాడుతూ యోగా చేయడం వల్ల శారీరకంగా మానసికంగా దృఢంగా అవుతారన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

**మాగనూర్ :** మన దినచర్యలో యోగ అలవాటు చేసుకోవాలని శ్రీశ్రీ పంచమ సిద్ధలింగ మహా స్వాములన్నారు. మండల పరిధిలోని నేరడ్గం గ్రామ శ్రీ సిద్ధ లింగేవ్వర విద్యాలయంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శనివారం జరుపుకున్నారు. పాఠశల అధ్యక్షులు శ్రీశ్రీ పంచమ సిద్ధిలింగ మహా స్వాముల ఆధ్వర్యంలో యోగా కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయులు విద్యార్థులతో కొన్ని యోగాసనాలు వేయించడం జరిగింది.



**మహబూబ్‌నగర్ ప్రతినిధిః** యోగాతో వ్యక్తిగత క్రమశిక్షణ అలవడుతుంది అని మహబూబ్‌నగర్ ఫస్ట్ శిక్షణ సెంటర్ పర్యవేక్షకులు గుండా మనోహర్ అన్నారు. ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహబూబ్‌నగర్ ఫస్ట్ శిక్షణా కేంద్రంలో మహిళా విద్యార్థులు యోగాసనాలు చేశారు. యోగా టీచర్ బాలమణి, శ్రీజ రెడ్డి, మహబూబ్‌నగర్ ఫస్ట్ ఇంచార్జీ నిజలింగప్ప. ఫ్యాకల్టీ కవిత, గౌతమి, భవాని, అనూష, మహిళా విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



**మహబూబ్‌నగర్ ప్రతినిధిః** నిత్యజీవితంలో ఒత్తిడులను అధిగమించి యోగా వలన సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం పిల్లల మర్రిలో ఆయుష్ శాఖ యోగ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ ముఖ్య అతిథిగా యోగాసనాలు చేశారు.అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన యోగాసనాలు వేశారు. ఆయుష్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ చంద్రశేఖర్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కె.కృష్ణ, డిపిఓ సత్యనారాయణ, మహిళా శిశు సంక్షేమ అధికారి డిడబ్ల్యుఓ జరీనా, డిపిఓ పార్థ సారథి, డిఆర్‌డిఓ నర్సింహులు, ఎల్‌డిఎం భాస్కర్, పరిశ్రమల శాఖ జి.ఎం. ప్రతాప్, డిఈఈ ప్రవీణ్, మైన్స్ శాఖ సహాయ సంచాలకులు సంజయ్, డిఎస్ఓ జి.శ్రీనివాసులు, టూరిజం అధికారి శ్రీనివాస్, ఆయుష్ శాఖ అధికారులు, పలు ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు విద్యార్థులు, విద్యార్థినులు, సిబ్బంది పాల్గొన్నారు.




**మహబూబ్‌నగర్ ప్రతినిధిః** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు కవాతు మైదానము నందు ఆర్ట్ ఆఫ్ లివింగ్ వారి ఆధ్వర్యంలో డా.నారాయణ, ప్రొఫెసర్ చే జిల్లా పోలీసు అధికారులకు, సిబ్బందికి యోగ మెడిటేషన్ నిర్వహించడం జరిగింది.జిల్లా ఎస్పీ డి. జానకి ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డిసిఆర్‌బి డిఎస్పి రమణారెడ్డి, డిటిసి , డిఎస్పి గిరిబాబు, ఏఆర్ డిఎస్పి శ్రీనివాసులు, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, టూటౌన్ ఇన్స్పెక్టర్ ఇజాజ్‌ఉద్దిన్, రూరల్ సీఐ గాంధీ నాయక్, ఉమెన్ పిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ భగవంత్‌రెడ్డి, డిసిఆర్‌బి ఇన్స్పెక్టర్ మార్గమ్ అలీ, ఆర్ఐలు కృష్ణయ్య, నగేష్, రవి, సబ్ ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

**నారాయణపేటః** నారాయణపేట్ జిల్లా ఉట్కూర్ మండలం కొత్తపల్లి శనివారం అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా కొత్తపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీల తో యోగసనాలు చేయడం జరిగింది. సీనియర్ మెట్ ఆర్ నర్సములు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమం ఈరోజుకే పరిమితం కాకుండగా రోజు ఉదయం అందరూ దినచర్యగా అలవాటు చేసుకోవాలని అని తెలిపారు. అలాగే అందరికీ అంతన్జాతీయ యోగ దినోత్సవ శుభాకాంక్షలు ఈ కార్యక్రమం లో సీనియర్ మెట్ ఆర్ నర్సములు ఉపాధి కూలీలు పాల్గొన్నారు.





**ఊర్కొండ :** యోగాను జీవనశైలిలో భాగంగా చేసుకోవడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవచ్చని నాగర్‌కర్నూల్ జిల్లా కబడ్డి ఆసోసియేషన్ అధ్యక్షులు కరాటే ఆసోసియేషన్ చైర్మన్ ముచర్ల జనార్ధన్‌రెడ్డి అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఊర్కొండస్టేజ్ దగ్గర కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా మండల గ్రామ నాయకులు పాల్గొన్నారు.

**నాగర్‌కర్నూల్‌ప్రతినిధి :** భారతీయుల పురాతన సంపదైన యోగాను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఒకభాగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బదావత్‌సంతోష్ అన్నారు. శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ ఆవరణలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లాలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవసహాయం, వివిధశాఖల జిల్లా అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యోగా అనేది కేవలం శారీరక వ్యాయామ కాదు ఇది మనసు, శరీరం, ఆందోళన, శారీరక రుగ్మతలకు యోగా ఒక అద్భుతమైన పరిష్కారమన్నారు. యోగావల్ల కలిగే ప్రయోజనాలను ఒక సమగ్ర ఆరోగ్యసాధన అన్నారు. మానసిక ప్రశాంతత నిరంతర ఒత్తిడితోకూడిన ప్రస్తుత జీవన శైలిలో యోగా మెదడును ప్రశాంతంగా ఉంచుతుందన్నారు. యోగ ద్వారా ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై దృష్టిసారించి సమాజానికి మరింత సానుకూలశక్తిని అందించాలన్నారు. .





**వీపనగండ్ల:** యోగా అనేది మనిషి శరీరాన్ని మాత్రమే కాదు మనస్సును ,ఆత్మను,ఆలోచనలను సమతుల్యంలో ఉంచే మహత్తర సాధన అని మండల వైద్యాధికారి డా. రాజశేఖర్ , కల్వరాల జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

**కొత్తకోటలో .....:** కొత్తకోట పట్టణంలోని శివ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లలో వాకర్స్ అసోసియేషన్‌లు అందరూ కలిసి దాదాపు 300 మంది పాల్గొన్నారు.



# స్థానికం

REGIONAL NEWS

నల్లగొండ, సూర్యాపేట యాదాద్రి, గద్వాల

## బిఎల్‌ఓలను శక్తివంతులుగా తీర్చిదిద్దేలా శిక్షణ

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** ఎన్నికలకు సంబంధించి బూత్ స్థాయి అధికారుల విధులు, బాధ్యతలు, కొత్త ఓటర్ల నమోదు, సవరణల కు సంబంధించిన అంశాలపై బిఎల్ ఓ లకు పూర్తిస్థాయిలో శిక్షణ ఇవ్వాలని రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మాస్టర్ ట్రైనర్లకు సూచించారు.శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నాగార్జున సాగర్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని మాస్టర్ ట్రైనర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితా కు సంబంధించి అలాగే బి ఎల్ ఓ విధులు, బాధ్యతలకు సంబంధించి బి ఎల్ ఓ లను శక్తివంతులుగా తీర్చిదిద్దే విధంగా శిక్షణ ఇవ్వాలని, జూలై 3 నుండి 17 వరకు ఇచ్చే ఈ శిక్షణ కార్యక్రమంలో అన్ని అంశాలను తెలియజేయాలని, ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు రోజు మొత్తం శిక్షణ ఇవ్వాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఫారం 6,7,8 లను నింపడం పై, అలాగే ఇంటింటి సర్వే ఎలా చేయాలో తెలియజేయాలని చెప్పారు. ఈ శిక్షణా కార్యక్రమానికి నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలోని తహసిల్దార్లు, ఎలక్షన్ డిప్యూటీ తహసిల్దారు,ఎలక్షన్ డి టి లు అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్లు హాజరయ్యారు.

## ముగిసిన రెవెన్యూ సదస్సులు

సూర్యాపేట జిల్లాలో 44,741 దరఖాస్తులు

జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్

**ప్రజాపక్షం/సూర్యాపేటకలెక్టరేట్:** రెవెన్యూ సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం చేపట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులు నిన్నటితో ముగిసాయని జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 18 రోజుల పాటు గ్రామాల్లో నిర్వహించిన భూభారతి సదస్సుకు రైతులు, ప్రజల నుండి అనూహ్య స్పందన లభించిందని, జిల్లాలో 22 మండలాల్లోని 268 రెవిన్యూ గ్రామాల్లో జరిగిన రెవిన్యూ సదస్సులలో 44,741 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, దీనిలో ముఖ్యంగా మిస్సింగ్ సర్వే నెంబర్‌కు 9,032, ఇతరములకు 27,430 వచ్చాయని తెలిపారు. భూ సమస్యలు ఉన్న ప్రతి రైతు ఈ రెవిన్యూ సదస్సులో తమ దరఖాస్తులు అందజేశారని, దరఖాస్తుల పరిశీలన కోసం శనివారం నుండి ఆగస్టు 15 వరకు అన్ని గ్రామాలకు రెవిన్యూ అధికారులు పర్యటించి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తారని, మిగిలిన దరఖాస్తులను రైతుల వద్ద ఉన్న భూమి డాక్యుమెంట్లను క్షేత్ర పరిశీలన చేసి పరిష్కరిస్తారని కలెక్టర్ తెలిపారు.

## నేరాలు పసిగట్టడానికే సిసి కెమెరాలు

ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి, జిల్లా ఎస్‌పి కె.నర్సింహ్మా



**ప్రజాపక్షం/కోదాడ:** నేరాలు పసిగట్టడానికి సిసి కెమోరాలు ఎంతో దోహద పడతాయని కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి, జిల్లా ఎస్‌పి కె.నర్సింహా లు అన్నారు. శనివారం కోదాడ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో పోలీస్ కంట్రోల్‌రూమ్‌లో సిసి కెమోరాలు ప్రారంభించి మాట్లాడారు. అందుబాటులోకి వచ్చిన సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుని శాంతిభద్రతలను పరిరక్షించాలన్నారు. ఒక్క సిసి కెమోరా 100 మంది పోలీసులతో సమానం అన్నారు. సిసి కెమోరా ఏర్పాట్లుపై విస్తృత అవగాహన కల్పించాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు పూర్తి సహకారాలు ఉంటాయన్నారు. ఈకార్యక్రమంలో డిఎస్‌పి శ్రీధర్‌రెడ్డి, సిఐలు శివశంకర్, రజితారెడ్డి, టిపిసిసి డెలిగెట్ లక్ష్మి నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు, మేళ్లచెరువు కోటేశ్వరరావు, కొమరగిరి రంగారావు పాల్గొన్నారు.

## ప్రైవేట్ కళాశాలల్లో ఫీజుల దోపిడీ పుస్తకాల వ్యాపారం

తక్షణమే చర్యలు తీసుకోవాలి

ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రాజు



**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి:** ప్రస్తుతం రాష్ట్రంలో ప్రైవేటు విద్యాసంస్థలు విద్యను వ్యాపారంగా మలుచుకుని, విద్యార్థుల తల్లిదండ్రులను భారీగా ఆర్థికంగా మోసం చేస్తున్న దారుణ పరిస్థితి కొనసాగుతుంది. నిబంధనలు, ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాలను లెక్కచేయకుండా ఫీజులు బస్ ఛార్జీలు, ఇతర ఖర్చుల పేరుతో అమితంగా వసూలు చేస్తున్నారు. ఇక పాఠ్యపుస్తకాల విషయంలో ప్రభుత్వ నియమాలను ఉల్లంఘించి, ప్రైవేట్ పబ్లిషర్ల పుస్తకాలను తప్పనిసరిగా కొనాలనే ఒత్తిడి పెడుతున్నారు. మార్కెట్‌లో రూ.200 కే దొరికే పుస్తకాన్ని రూ.600 కి అమ్మే ప్రయత్నాలు జరుగుతున్నాయి. కొందరు పాఠశాలలు తమకే అనుకూలంగా ముద్రించిన నోట్స్, వర్క్‌బుక్స్ పేరుతో కొన్ని వేల రూపాయలు మేర డబ్బులు వసూలు చేస్తున్నారు. ఈ విధమైన దోపిడిపై ప్రభుత్వం తక్షణంగా చర్యలు తీసుకోవాలి. విద్యార్థులు భవిష్యత్తును డబ్బుకోసం పణంగా పెట్టే విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎఐఎస్‌ఎఫ్ డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి రాజు, జిల్లా కార్యదర్శి లక్ష్మ ణ్, రాజేష్, ధర్మేంద్ర, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

### డిఐఇఒకు ఎఐఎస్‌ఎఫ్ వినతిపత్రం



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** ఎఐఎస్‌ఎఫ్ తెలంగాణ రాష్ట్ర ఇచ్చిన పిలుపు మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా సమితి ఆధ్వర్యంలో శనివారం డిఐఈఓకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్ మాట్లాడుతూ ఇంటర్ బోర్డు నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ అధిక ఫీజుల వసూళ్లు, పుస్తకాలు అమ్ముతున్న ప్రైవేట్ ఇంటర్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలో విపరీతంగా పెరిగిపోయిన పర్మిషన్ లేకుండా సరే తన ఇష్టానుసారంగా విద్యా వ్యవస్థను నడుపుతున్న కళాశాల యాజమాన్యం, తక్షణమే అలాంటి కళాశాలను గుర్తించి వాటిని సీజ్ చేయాల్సిందిగా కోరుతున్నామన్నారు. ఈ కార్యక్ర మంలో నాయకులు ఏఐఎస్‌ఎఫ్ జిల్లా నాయకులు చిప్పలపల్లి వంశీ కుమార్, చిప్పలపల్లి తరుణ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రైవేట్ కళాశాలపై చర్యలు తీసుకోవాలి :ఎఐఎస్‌ఎఫ్

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** ఇంటర్మీడియట్ బోర్డు నిబంధనలు పాటించనటువంటి ప్రైవేటు జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి దస్రూ నాయక్‌కు వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వలమల్ల అంజనేయులు, ముదిగొండ మురళీకృష్ణ మాట్లాడుతూ జిల్లాలో బోర్డు నిబంధనలకు విరుద్ధంగా అధికంగా ఫీజులు వసూలు చేస్తూ ఇస్తానురాజ్యాంగ వ్యవహరిస్తున్నారని అన్నారు. అలాగే పాఠ్యపుస్తకాలను అధిక రేట్లకు అమ్మి విద్యార్థుల దగ్గర ఫీజులు వసూలు చేస్తున్నారని అన్నారు. ఇలాంటి కళాశాలపై చట్టపరమైన చర్యలు తీసుకొని కఠినంగా వ్యవహరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జిల్లాలో ప్రభుత్వ గుర్తింపు లేకుండా నడిపిస్తున్నటువంటి ప్రైవేటు కళాశాల యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, కమర్షియల్ భవనాలలో కళాశాలలు నడిపిస్తున్నటువంటి యాజమాన్యాలపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని అన్నారు.వినతి పత్రం అందజేసిన వారిలో జిల్లా కోశాధికారి గాదెపాక సూర్య తేజ,సాయి, కిరణ్ తదితరులు ఉన్నారు.



# కుల ధ్రువీకరణ పత్రాల జారీలో అలసత్వం తగదు

ఎస్‌సి,ఎస్‌టి పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలి

కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



**ప్రజాపక్షం/యాదాద్రి :** వివిధ శాఖలలో ఉన్న ఎస్సీ, ఎస్టీ పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకట య్య సంబంధిత అధికారులను ఆదేశించారు. తొలుత ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంటయ్య పోలీస్ శాఖ వారిచే వందన స్వీకారం స్వీకరించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, జిల్లా కలెక్టర్ హనుమంత రావు, డిసిపి అక్షాంక్ష్ యాదవ్, కమిటీ సభ్యులతో కలసి వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్, వివిధ శాఖల ద్వారా ఎస్సీ, ఎస్టీ వర్గాలకు వెచ్చిస్తున్న నిధులపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీల సమస్యల పట్ల అధికారులు మానవతా దృక్పథంతో పని చేసి ప్రజలకు న్యాయ్యం జరిగేలా చూడాలన్నారు. కుల ధ్రువీకరణ పత్రాలు, తదితర జారీ చేసే విషయంలో అలసత్వం వహించరాదన్నారు. గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి జూలై మాసం నుండి కార్యాచరణ రూపొందించుకొని ప్రతి నెల చివరి శనివారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించి తహసిల్దార్, పోలీస్ అధికారులు తప్పనిసరిగా హాజరు అయ్యి ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ కు సూచిం చారు. జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ జిల్లాలో వివిధ శాఖలలో ఉన్న ఎస్సీ, ఎస్టీకు సంబంధించిన పెండింగ్ కేసులను పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపడం జరిగిందని కమీషన్ కు తెలిపారు. కమిషన్ చెప్పిన సూచనలు, సలహాలు తూచా తప్పకుండా పాటిస్తామన్నారు. ముందుగా రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, సభ్యులు భువనగిరి పట్టణంలోని సింగన్న గూడెంలో గల అంబేద్కర్ భవనాన్ని సందర్శించి, నిర్మాణ పనులను పరిశీలించారు. పురోగతిలో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కోరారు. భువనగిరి పట్టణంలోని డా॥ బిఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళాలు అర్పించారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, సభ్యులు రాంబాబు నాయక్, కొనకాటి లక్ష్మి నారాయణ, జిల్లా శంకర్, రేణుకుంట్ల ప్రవీణ్‌లను జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఘనంగా శాలువాతో సత్కరించి మెమొంటోలు అందజేశారు. ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ స్వయంగా స్వీకరించారు. ఈ సమీక్ష సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు, అడిషనల్ డీసీపీ లక్ష్మి నారాయణ, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ సభ్యులు జిల్లా శంకర్, రాంబాబు నాయక్, రేణుకుంట్ల ప్రవీణ్, కొనకాటి లక్ష్మి నారాయణ, జడ్పీ సీఈవో శోభ రాణి, భువనగిరి, చౌటుప్పల్ ఆర్డీవోలు కృష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి శ్యాంసుందర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ( ఇంచార్జ్ గిరిజన సంక్షేమ శాఖ) అధికారి నాగిరెడ్డి పాల్గొన్నారు.

## నకిలీ పత్తి విత్తనాల సీజ్ కేసులో పరారీలో ఉన్న ఇద్దరు నిందితుల అరెస్టు



**ప్రజాపక్షం/సూర్యాపేట:** నకిలీ పత్తి విత్తనాల సీజ్ కేసులో పరారిలో ఉన్న ఇద్దరి నిందితులను ఆత్మకూర్ఎస్ పోలీసులు శనివారం అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను శనివారం జిల్లా కేంద్రంలోని డివిజన్ పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్‌పి ప్రసన్నకుమార్ దీనికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈనెల 9వ తేదీన ఆత్మకూర్ ఎస్ పోలీస్‌స్టేషన్ మండలంలోని పాతర్లపాడు స్టేజీ వద్ద సిసిఎస్, ఆత్మకూర్ ఎస్ పోలీసులు సంయుక్తంగా వాహనాలను తనిఖీ చేస్తూ నకిలీ పత్తి విత్తనాలను సరఫరా చేస్తున్న వారిని పట్టుకుని అరెస్టు చేసిన విషయం అందరికి తెలిసిందే. దీనికి సంబంధించి ఎ1, ఎ6 నిందితులు పరారి అయ్యారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూలు జిల్లా కోసిగి మండలం పల్లిపాడు గ్రామానికి చెందిన ఎ1 నిందితుడైన మాగులూరి సాంబ శివరావు, అదే ప్రాంతానికి చెందిన ఎ6 నిందితుడు చెవుల నర్సింహులు ను ఆత్మకూర్ ఎస్ పోలీసులు పట్టుకున్నారు. వారి నుండి ఒక బొలేరో వాహనం, రెండు సెల్‌ఫోన్లు, విత్తనాలకు కలరింగ్ వేసే గౌస్ మిషన్, వేయింగ్ మిషన్, ప్యాకింగ్ హిట్ మీషన్, ఖాళీ ప్యాకెట్లు, అరుణోదయ కంపెనీకి సంబంధించిన రెండు కిలోల నకిలీ పత్తి విత్తనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. అనంతరం నిందితులను కోర్టుకు రిమాండ్ చేశారు. ఈ కేసులో చాక్యచాక్యంగా వ్యవహరించిన సిసిఎస్ ఇన్స్‌పెక్టర్ శివకుమార్, ఎస్‌ఐ హరికృష్ణ, ఆత్మకూర్ ఎస్ పోలీసులను అభినందించారు. ఈ సమావేశంలో సూర్యాపేట రూరల్ సిఐ రాజశేఖర్, ఆత్మకూర్ (ఎస్) ఎస్‌ఐ శ్రీకాంత్ పాల్గొన్నారు.

## దేశ సంపదను కార్పొరేట్లకు అప్పగించేందుకే ఆపరేషన్ కగార్

**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** మావోయిస్టులతో శాంతి చర్చలు జరపకుండా ఆపరేషన్ కగార్ పేరుతో అమాయక గిరిజనులను, మావోయిస్టులను హత మారుస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ, నరమేధానికి స్వస్తి పలకాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ఈ నెల 23న ఛలో రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను యాదగిరిగుట్టలోవిడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పేరబొయిన మహేందర్ మాట్లాడుతూ ఒకవైపు ప్రజలు, ప్రజా సంఘాలు, హక్కుల సంఘాలు, మావోయిస్టులు కేంద్రంతో చర్చలు జరుపుతాం, శాంతియుతంగా సమస్యను పరిష్కరిద్దాం, ఆయుధాల విషయాన్ని కూడా చర్చిద్దామంటూ కేంద్ర ప్రభుత్వానికి అనేకసార్లు విజ్ఞప్తి చేశారనీ, లేఖలు రాశారని గుర్తు చేశారు. అయినా కేంద్ర ప్రభుత్వం మూర్ఖంగా మావోయిస్టులను, గిరిజనులను కాల్చి చంపే నరహంతక చర్యలకు పాల్పడుతున్నదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి కంబాల వెంకటేష్ సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు పేరబొయిన బంగారు,గోపగాని రాజు ఏఐవైఎఫ్ నాయకులు అనంతుల నర్సింహ్మా, పాకలపాటి రాజు,కంబాల రాజు,సంగి అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



# హామీలను అమలు చేయకుంటే ఉద్యమాలు

యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు



**ప్రజాపక్షం/అడ్డగూడూర్ :** భారత కమ్యూనిస్టు పార్టీ అడ్డగూడూర్ మండల 4వ మహాసభలు బొడ్డుగూడెంలో సోలిపురం నాగిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముందు యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ పోరాటాల పార్టీ అని స్వాతంత్ర ఉద్యమంలో ఉద్యమం నడిపి అలాగే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నడిపిన చరిత్ర గల పార్టీ అని 4500 మంది తెలంగాణ సాయుధ పోరాటంలో మృతవీరులయ్యారని పేద ప్రజానీకానికై నిరంతరం పోరాటం చేస్తున్న పార్టీ సిపిఐ అని వారు తెలిపారు కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రపంచ బ్యాంకులో నల్లధనం మొలుగుతున్నదని అది మన దేశ ప్రజలకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు ఇవ్వచ్చునని ఇంకా మిగిలి ఉంటాయని కనుక ప్రజలంతా జన్‌ధన్ ఖాతాలు ఓపెన్ చేయాలని మోసపూరితమైన వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ఆ ఊసే ఎత్తడం లేదని విమర్శించారు. అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక అనేక ఎన్నికల వాగ్దానాలు ఇచ్చి ఇప్పటివరకు మాత్రం ఒకటి రెండు వాగ్దానాలు మాత్రమే అమలు చేశారు. మిగతా వాగ్దానాలు కూడా అమలు చేయాలని లేనిచో ప్రజలను సమీకరించిన ఉద్యమాలు చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, బోలగాని సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు చెడే చంద్రయ్య, ఉప్పల ముత్యాలు, జిల్లా సమితి సభ్యులు ఉప్పుల శాంతి కుమార్, చలిగంజి వీరస్వామి పాల్గొని అనేక ప్రజా సమస్యలు ఈ రాష్ట్రంలో ఈ దేశంలో రోజురోజుకు పెరిగిపోతున్నాయని వాటిని అరికట్టేందుకు ప్రజలంతా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి రేఖల శ్రీనివాస్, సహాయ కార్యదర్శి కందుకూరి వెంకన్న, జిల్లా రైతు సంఘం నాయకులు చెడిపల్లి రవీందర్, బనగా సుదర్శన్ రెడ్డి, సోలిపురం నాగిరెడ్డి, చుక్క సామయ్య, చెడే నాగేష్, చేడ సుందరయ్య, గీత పనివాళ్ల శీలం వెంకన్న, పోగుల కనకయ్య, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్:** ఆరోగ్యవంతమైన సమాజం కోసం ప్రజలు తమ దినచర్యలో యోగాను భాగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్ అన్నారు. శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో ఆవరణంలోని గార్డెన్‌లో నిర్వహించిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో జిల్లా కలెక్టర్ ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి యోగాలో పాల్గొని యోగాసనాలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దైనందిన జీవితంలో ఎన్నో ఒడిదిడుకుల ఒత్తిడిలతో ఇబ్బంది పడుతున్న ప్రజలకి యోగా సాధన ఉమ శమనంలా ఉంటుందని, ప్రతిరోజు యోగా సాధన ద్వారా ఒత్తిడి దూరమవుతుందని, దీర్ఘకాలిక వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్‌వో డాక్టర్ పి, చంద్రశేఖర్, ఆయుష్‌శాఖ అధికారి రామకృష్ణ, జిల్లా ప్రోగ్రాం మేనేజర్ కుమార్, కరుణాకర్‌రెడ్డి, పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

## యోగాతో మానసిక స్థిరత్వం

నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**ప్రజాపక్షం/నల్లగొండ :** యోగాను జీవన విధానంగా మార్చుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపునిచ్చారు.11 అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ఆమె నల్లగొండ జిల్లా కేంద్రంలోని రామగిరి లో ఉన్న ఎం.వి.ఆర్ కాన్సెప్ట్ పాఠశాలలో ఆయుష్ శాఖ, జిల్లా క్రీడల అభివృద్ధి శాఖ, పతంజలి యోగ సమితి సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన యోగా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై యోగాసనాలు వేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ యోగా ద్వారా శారీరక, మానసిక స్థిరత్వాన్ని సాధించవచ్చని, దీనికి తోడుగా సాత్విక ఆహారం, మంచి అలవాట్లతో అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చని అన్నారు. యోగ వల్ల ఆరోగ్యంతో పాటు, పనిపై శ్రద్ధ కలుగుతుందని తెలిపారు.ప్రతి ఒక్కరు అల్పాహారం, జ్ఞానం , శారీరక శ్రమతో పాటు, మానసిక ప్రశాంతత అలవాటు చేసుకోవాలని, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా పని చేసినట్లయితే అనుకున్న లక్ష్యాలను సులభంగా సాధించవచ్చని అన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ యోగా గురువులకు సన్మానం చేసి ప్రశంస పత్రాలను అందజేశారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్,ఆర్‌డిఓ అశోక్ రెడ్డి,ఇంచార్జ్ సిఈఓ శ్రీనివాస రావు ,డిఎం హెచ్ఓడాక్టర్ పుట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రెచ్చిపోతున్న ఇసుకమాఫియా

సమాచారం ఇచ్చాడని చితకబాదారు



**ప్రజాపక్షం/సూర్యాపేటప్రతినిధి:** గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలోనే కాదు నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా ఇసుక అక్రమ రవాణా జిల్లాలో జోరుగా సాగుతోంది. ఇసుక మాఫీయా మరింత రెచ్చిపోతూ అక్రమ ఇసుక రవాణాను యదేశ్చగా సాగిస్తోంది. అధికార, ప్రతిపక్ష నాయకులు ఏకమై నిత్యం వందలాది వాహనాలలో ఇసుకను అక్రమంగా వాగులు, వంకల నుండి తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈ అక్రమ రవాణాను అడ్డుకున్నవారిపై దాడులు చేయడం మాఫీయా సభ్యులకు వెన్నతో పెట్టిన విద్య. గతంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు అన్నెపర్తి జ్ఞానసుందర్‌ను ఇసుక అక్రమ తరలింపుపై గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేశాడు. నాడు బిఆర్ఎస్‌కు చెందిన ఇసుక మాఫీయా నాయకులు నాగారం మండల కేంద్రం లో అతడిపై దాడి చేశారు. నేడు తుంగతుర్తి నియోజకవర్గంలో ప్రభుత్వం మారిన ఇసుక మాఫీయా తీరు మాత్రం ఏమాత్రం మారలేదు. తాజాగా నూతన్‌కల్ మండలం తాళ్లసింగారం గ్రామంలోని పాలేరు వాగు ప్రవహిస్తుండగా ఈ వాగునుండి అనాధికారికంగా ఇసుకమాఫీయా నిత్యం వందలాది వాహనాలలో ఇసుకను అక్రమంగా తరలించడం జరుగుతుంది. ఈ గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన అధికార, ప్రతిపక్ష నాయకులందరు ఏకమై సంపాదనే ధ్యేయంగా వాగునుండి ఇసుకను అక్రమంగా తోడేస్తూ అమ్మకాలు జరుపుతూ జేబులు నింపుకుంటున్నారు. దీనిని అడ్డుకోవాల్సిన సంబంధిత మైనింగ్, పోలీస్ అధికారులకు మాఫీయా సభ్యులు నెలవారి మాముళ్లు ముట్టచెప్పడంతో ఇసుక అక్రమంగా తరలిస్తున్నా అటువైపు కన్నెత్తి చూడటం లేదనే విమర్శలున్నాయి. కొంతమంది గ్రామస్తులు ఇసుక అక్రమ రవాణాను అడ్డుకునేందుకు అప్పుడు అప్పుడు స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అక్కడకు వచ్చిన వారు కాసేపు హడావుడి చేసి చేతులు దులుపుకుంటూ వెళ్తున్నారని గ్రామస్తులు చెబుతున్నారు. ఇదిలా ఉంటే గ్రామానికి చెందిన చూడి నాగలింగారెడ్డి అనే రైతు ఇసుక అక్రమ రవాణాపై పోలీసులకు సమాచారం ఇచ్చాడనే నేపంతో ఆ గ్రామానికి చెందిన అధికార పార్టీ నాయకులు, ఇసుక మాఫీయా సభ్యులు జటంగి గణేష్, జగంటి సైదులు, ఉగ్గడి సందీప్ అనే వ్యక్తులు అతనిపై శుక్రవారం రాత్రి దాడికి తెగడ్డారు. కర్రలు, రాళ్లతో ఆయనను చావబాదారు. దీంతో నాగలింగారెడ్డికి తీవ్రగాయాలయ్యాయి. దాడి జరిగిన విషయమై కుటుంబ సభ్యులు స్థానిక నూతన్‌కల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

**సూర్యాపేట జిల్లాలో ఇసుక మాఫియా రోజు రోజుకూ రెచ్చిపోతుంది. అధికార బలం, అంగ,ఆర్థిక బలంతో తమను ఎవరు ఏమీ చేయలేరంటూ విర్రవీగుతూ తమకు అడ్డువచ్చిన వారిని మాఫియా చావబాదుతోంది. గతంలో కోదాడ, నాగారం, జాజిరెడ్డిగూడెం లో తమకు అడ్డువచ్చిన వారిపై ఇసుక మాఫియా దాడిచేసిన సంఘటనలు మరువక ముందే తుంగతుర్తి నియోజకవర్గంలోని నూతన్‌కల్ మండలం తాళ్లసింగారం గ్రామంలో శుక్రవారం రాత్రి మరొకటి చోటు చేసుకుంది.**

**నాగలింగారెడ్డికి తీవ్రగాయాలు**

**మెరుగైన చికిత్స కోసం హైద్రాబాద్ తరలింపు**

ఇసుక మాఫీయా దాడిలో తీవ్రంగా గాయపడ్డ నాగలింగారెడ్డిని కుటుంబ సభ్యులు హుటాహుటిన సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి చికిత్స కోసం తరలించారు. అక్కడ పరీరక్షించిన వైద్యులు మెరుగైన చికిత్స కోసం హైద్రాబాద్ తీసుకెళ్లాలని వారికి చెప్పడంతో అక్కడ నుండి హైద్రాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని చెప్పారు.

## అక్రమ సంబంధం, ఆపై అనుమానంతో హత్య

నిందితుడు రంగస్వామిని అరెస్టు చేసి రిమాండ్ తరలింపు

వివరాలు వెల్లడించిన డిఎస్‌పి

**ప్రజాపక్షం/జోగులాంబ గద్వాల ప్రతినిధిః** జోగులాంబ గద్వాల జిల్లా కేటీదొడ్డి మండలం, పాతపాలెం గ్రామంలో ఈనెల 16న జరిగిన బోయ అనిత అనే మహిళ అనుమానస్పద మృతిలో అదే గ్రామానికి చెందిన రంగస్వామి అనే వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. కేసుకు సంబంధించి వివరాలను డిఎస్‌పి మొగులయ్య వెల్లడించారు. కేటిదొడ్డి మండలం పాతపాలెం గ్రామానికి చెందిన అనిత అత్త జీవనోపాధి నిమిత్తం హైదరాబాదులో ఉండగా రంగస్వామి అనే వ్యక్తితో సాన్నిత్యం ఏర్పడిందన్నారు. ఏ క్రమంలో రంగస్వామి మధ్య గత కొన్ని రోజులుగా అక్రమ సంబంధం కొనసాగిందన్నారు. ఈ మధ్య కాలంలో అనిత ప్రవర్తనలో మార్పును గమనించిన రంగస్వామి అనితను అనుమానించి ఆమె గొంతు నులిపి హత్య చేసి ఆత్మహత్యగా చిత్రికరించాడని డిఎస్‌పి తెలిపారు. మృతురాలి తమ్ముడు ఫిర్యాదు మేరకు కేటిదొడ్డి పోలీసులు అనుమానస్పద కేసుగా నమోదు చేసుకుని విచారణ చేపట్టారు. దర్యాప్తులో భాగంగా పలు ఆధారాలు సేకరించగా రంగస్వామిపై అనుమానం రాగ పోలీసులు అతనిని విచారించారన్నారు. విచారణలో అనితను తానే హత్య చేసినట్లు అంగీకరించినట్లు దీంతో రంగస్వామిని అరెస్టు చేసి నేడు రిమాండ్‌కు తరలిస్తున్నట్లు డిఎస్‌పి మొగులయ్య తెలిపారు.

# రీల్

## ఆసక్తికరంగా 'వార్ 2'



'వార్ 2' సినిమాలో ఎన్టీఆర్, హృతిక్ రోషన్ మధ్య ఆసక్తికరమైన సన్నివేశాలు ఉంటాయని , వీరిద్దరి కోసం కథను తయారు చేయడానికి చాలా సమయం పట్టిందని చిత్ర దర్శకుడు అయాన్ ముఖర్జీ అన్నారు. వీరిద్దరి మధ్య జరిగే సన్నివేశాలు చూస్తుంటే గూజ్ బాప్స్ వస్తాయని చెప్పారు. 'వార్2' సినిమాను వై ఆర్ ఎఫ్ స్పై యూనివర్స్ ఫ్రాంచైజీలో భాగంగా ప్రముఖ నిర్మాణ సంస్థ యష్ రాజ్ ఫిల్మ్స్ నిర్మించారు. ఇండియన్ సినిమాలో ఇంత వరకు కానటువంటి కథాంశంతో తెరకెక్కించారు. అందరినీ ఆకర్షించేలా కథను రూపొందించటంలో తాను ఎక్కువగా సమయాన్ని వెచ్చించినట్లు అయాన్ ముఖర్జీ పేర్కొన్నారు. 'వార్ 2' సినిమా ప్రపంచ వ్యాప్తంగా ఆగస్ట్ 14న గ్రాండ్ రిలీజ్

## 'మిరపకాయ్' జులై 11న రీరిలీజ్



మాస్ మహారాజా రవితేజ నటించిన 'మిరపకాయ్' చిత్రం రీ రిలీజ్‌కు సిద్ధం అవుతోంది. దర్శకుడు హరీష్ శంకర్ , రవితేజ కాంబినేషన్ లో వచ్చిన ఈ సినిమా సూపర్ డూపర్ హిట్ అయిన సంగతి తెలిసిందే. సినిమాను జులై 11న రీరిలీజ్ చేయనున్నారు. హనుమాన్ మీడియా ఈ సినిమాను రీ రిలీజ్ చేస్తున్నారు. ఈ సినిమాలో అందాల భామ రిచా గంగోపాధ్యాయ్, దీక్షా సేత్ హీరోయిన్లుగా నటించారు.

## జూలై 24న 'హరి హర వీరమల్లు'



పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన హరి హర వీర మల్లు సినిమా విడుదలకు ఎట్టకేలకు ముహూర్తం ఫిక్స్ అయింది. ఇప్పటికే ఈ సినిమా కోసం రెండు సార్లు తేది మారింది. తాజాగా ఫిక్స్ అయిన తేదీ ప్రకారం జూలై 24వ తేదీన విడుదల చేస్తున్నట్టు నిర్మాత ఎ.ఎం. రత్నం తెలిపారు. మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ. దయాకర్ రావు నిర్మిస్తున్న ఈ చిత్రానికి క్రిష్ జాగర్లమూడి, జ్యోతి కృష్ణ దర్శకులు. ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్నారు. నిధి అగర్వాల్ కథానాయికగా నటిస్తున్న 'హరి హర వీరమల్లు'లో బాబీ డియోల్ ముఖ్య పాత్ర పోషిస్తున్నారు. పవన్ కళ్యాణ్ మొదటిసారి చారిత్రక యోధుడిగా నటిస్తుండటంతో పాటు, భారీ బడ్జెట్‌తో పాన్ ఇండియా చిత్రంగా రూపొందుతుండటంతో 'హరి హర వీరమల్లు'పై భారీ అంచనాలు ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రియులు, పవన్ కళ్యాణ్ అభిమానులు ఈ సినిమా కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ చిత్రం నుంచి ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు, గీతాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ చిత్రం జూలై 24వ తేదీన తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానుంది.

## 'యోగా ఆంథెమ్' సాంగ్ రిలీజ్



మెలోడీ బ్రహ్మ మణిశర్మ సంగీత సారథ్యంలో అనంత శ్రీరామ్ సాహిత్యాన్ని అందించగా ఇషాన్ క్రియేషన్స్ సంస్థ నిర్మించిన యోగా ఆంథెమ్ పాట ను రాజా సాబ్ దర్శకులు మారుతి ఆవిష్కరించారు. హైదరాబాద్ ఫిలింనగర్ కల్చరల్ సెంటర్‌లో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఇషాన్ క్రియేషన్స్ అధినేత అశోక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దర్శకులు మారుతి మాట్లాడుతూ యోగా గురించి మాట్లాడాలంటే చాలా అర్హత కావాలి. యోగా ఆంథెమ్ సాంగ్‌ను నా చేతుల మీదుగా రిలీజ్ చేయడం హ్యాపీగా ఉంది. యోగా ప్రాధాన్యతను గుర్తించి ప్రధాని మోడీ గారు యోగా డేను సెలబ్రేట్ చేస్తున్నారు. ఈ పాట ద్వారా ఇషాన్ క్రియేషన్స్ అశోక్ మోడీని కలిసే అవకాశం దక్కించుకున్నారు. గేయ రచయిత అనంత శ్రీరామ్ మాట్లాడుతూ.. ఈ పాటను అన్ని భాషల వారికీ అర్థమయ్యేలా రాయాలని అనుకున్నాం. అందుకే ఎక్కువగా సంస్కృత పదాలు ఉపయోగించాం. సంస్కృతాన్ని దైవ భాష అని అంటారు. ఇషాన్ క్రియేషన్స్ అధినేత అశోక్ మాట్లాడుతూ.. తెలుగు చిత్ర పరిశ్రమలో డిస్ట్రిబ్యూటర్‌గా పలు సక్సెస్ ఫుల్ మూవీస్ డిస్ట్రిబ్యూట్ చేశాను. అప్పటి నుంచే మారుతి సపోర్ట్ ఉంది. ఆ తర్వాత శంకరాభరణం, కళావతి అనే మూవీస్ పంపిణీ చేసి నష్టపోయాను. ఇండస్ట్రీ నుంచి వెళ్లిపోదామనుకునే టైమ్‌లో మారుతి పిలిచి నీకు మంచి రోజులు వస్తాయని చెప్పినట్లే నాకు మంచి రోజులు వచ్చాయని చెప్పారు.

## ఫ్యామిలీ ఫెయిల్యూర్ స్టోరీ



ఫ్యామిలీ మ్యాన్ అనిపించుకుంటున్న కథానాయకుడు ఫ్యామిలీని హేట్ చేస్తూ కొత్తదనంతో కనిపించిన ఈ టీజర్‌లో కథ తాలూకు కొత్తదనం చెప్తున్నారని చెప్పారు దర్శక రచయిత ఉదయ్ శర్మ. మణిశర్మ సంగీతం అందించిన ఈ సరికొత్త కుటుంబ కథా చిత్రంలో రాజేంద్రప్రసాద్, రామ్ కిరణ్, మేఘా ఆకాష్, బ్రహ్మానందం, సత్య, గిరి, భద్రం ముఖ్య తారాగణంగా.. ప్రేక్షకులని అలరించబోతున్నారు. ఈ చిత్ర టీజర్ విషయానికి వస్తే ఒక పక్క నుండి అర్జున్ రెడ్డి లాంటి వైబ్స్ కనిపిస్తూనే మరోపక్క కుటుంబ సమేతంగా చూసే చిత్రం అని అర్థమవుతుంది. టీజర్‌లోని ప్రతి డైలాగ్, విజువల్ ఎంతో అద్భుతంగా ఉన్నాయి. అలాగే సత్య, బ్రహ్మానందం హాస్యం చిత్రంలో బాగా పండుతుందన్నారు.

## సంబరాల్లో కుబేర టీమ్



ధనుష్, నాగార్జున, రష్మిక మందాన హీరో హీరోయిన్లుగా శేఖర్ కమ్ముల దర్శకత్వంలో ఇటీవల విడుదలైన కుబేర సినిమా సక్సెస్ మీట్ శనివారం హైదరాబాద్‌లో జరిగింది. చిత్రం యూనిట్ కేక్ కట్ చేశారు. నాగార్జున కేక్ కట్ చేసి శేఖర్ కమ్ములకు తినిపించారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ.. కుబేర సినిమాలో ప్రతి సన్నివేశాన్ని ప్రేక్షకులు బాగా ఎంజాయ్ చేస్తున్నారని అన్నారు. ఒక యూనిక్ పాయింట్‌ను తీసుకున్నారు. ఇలాంటి సబ్జెక్టు డీల్ చేయడం అంటే ఆషామాషీ వ్యవహారం కాదన్నారు. ప్రపంచ ఎదుర్కొంటున్న సమస్యను డీల్ చేశారని చెప్పారు. తాను సినిమా క్యారెక్టర్‌లో చాలా కొత్తగా కనిపించడానికి, శేఖర్ తనను కొత్తగా చూపించారని తెలిపారు. శేఖర్ కమ్ముల మాట్లాడుతూ.. నాగార్జునతో పని చేయడం చాలా కంఫర్ట్‌గా ఉందన్నారు. ముందుగా ఈ క్యారెక్టర్ చేయడానికి ఒప్పుకుంటారో లేదో అని అనుకున్నాను కాని ఆయన కథ చెప్పిన వెంటనే ఒప్పుకున్నారు. ఈ క్యారెక్టర్‌లో నాగార్జున, ధనుష్ ఇద్దరూ ఆ క్యారెక్టర్లకు న్యాయం చేశారన్నారు. ఇంత పెద్ద హిట్ చేసిన ప్రేక్షకులకు శేఖర్ కమ్ముల ధన్యవాదాలు తెలిపారు. ఈ సక్సెస్ మీట్‌లో నిర్మాతలు సునీల్ నారంగ్, పుష్కర్ రామ్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## 'సతీ లీలావతి' ఫస్ట్ లుక్



ఆనంది ఆర్ట్ క్రియేషన్స్ సమర్పణలో లావణ్య త్రిపాఠి, దేవ్ మోహన్ ప్రధాన పాత్రధారులుగా దుర్గాదేవి పిక్చర్స్ బ్యానర్‌పై తాతినేని సత్య దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'సతీ లీలావతి' ఫస్ట్ లుక్ రిలీజ్ అయింది. కుటుంబ వ్యవస్థ బలహీన పడుతోంది. అందుకు కారణం మనుషుల మధ్య ఎమోషన్స్ లేకపోవటమే.. భావోద్వేగాలే బంధాలను కలకాలం నిలుపుతాయి. రెండు వేర్వేరు కుటుంబాలు, నేపథ్యాల నుంచి వచ్చిన వ్యక్తులు కలిసి ప్రయాణించాలంటే వారి మధ్య ఎమోషన్స్ ఇంకెంత బలంగా ఉండాలి అనే కథాంశంతో ఈ సినిమాను నిర్మించారు భార్య, భర్త మధ్య ఉండే అనుబంధాన్ని ఎమోషనల్‌గానే కాకుండా ఎంటర్‌టైనింగ్‌గానూ చెప్పే ప్రయత్నమే సతీలీలావతి చిత్రంలో చేశామని దర్శకుడు తాతినేని సత్య చెప్పారు. సినిమా చిత్రీకరణ పూర్తయ్యింది. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి.

## బకాసుర రెస్టారెంట్
## అయ్యో ఏమీరా ఈ జీవితం పాట ఆవిష్కరణ

నటుడిగా, కమెడియన్‌గా అందరికి సుపరిచితుడైన ప్రవీణ్ ప్రధాన పాత్రలో రూపొందుతున్న చిత్రం 'బకాసుర రెస్టారెంట్', ఈ చిత్రంలో వైవా హర్ష టైటిల్ రోల్‌లో నటిస్తున్నారు. కృష్ణభగవాన్, షైనింగ్ ఫణి, కేజీఎఫ్ గరుడరామ్,ఇతర ముఖ్య పాత్రలో నటిస్చేతున్నారు. ఎస్ జే శివ దర్శకుడిగా పరిచయం కాబోతున్న ఈ చిత్రాన్ని ఎస్‌జే మూవీస్ పతాకంపై లక్ష్మయ్య ఆచారి, జనార్ధన్ ఆచారి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ చిత్రం విడుదలకు సిద్ధమైంది. హంగర్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రం ట్రైలర్‌ను ఇటీవల విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఆ ట్రైలర్‌కు మంచి స్పందన వస్తోంది. తాజాగా ఈ చిత్రం నుంచి 'అయ్యో ఏమీరా ఈ జీవితం' అనే పాటను ప్రముఖ దర్శకుడు హరీష్ శంకర్ విడుదల చేశారు. వికాస్ బడిస స్వరాలు సమకూర్చిన ఈ పాటను ప్రముఖ గాయకుడు రాహుల్ సిప్లిగంజ్ ఆలపించాడు. ఈ సందర్భంగా దర్శకుడు శివ మాట్లాడుతూ '' ఇదొక యూత్‌ఫుల్ సాంగ్. రాహుల్ సిప్లిగంజ్ తన స్వరంతో ఈ పాటకు మరింత వన్నె తెచ్చాడు. వికాస్ స్వరాలు ఆకట్టుకునే విధంగా ఉంటాయి. సినిమాలో ప్రతి సన్నివేశం ఆడియన్స్‌కు థ్రిల్లింగ్‌తో పాటు వినోదాన్ని కూడా పంచుతుంది. ఓ ఇన్నోవేటివ్ కాన్సెప్ట్‌తో రూపొందుతున్న ఈ చిత్రం తప్పకుండా అందర్నీ అలరిస్తుందనే నమ్మకం ఉంది. అతి త్వరలో చిత్ర విడుదల తేదీని ప్రకటిస్తాం' అన్నారు.






## ఎఫ్ఎన్‌సిసిలో యోగా సంబరం

మానవ జీవితం సుఖంగా, సంతోషంగా, ఆరోగ్యంగా సాగాలంటే యోగా ఎంతో అవసరమని ఫిలింనగర్ కల్చరల్ సెంటర్ కార్యదర్శి తుమ్మల రంగారావు చెప్పారు. అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా శనివారం ఫిలింనగర్ కల్చరల్ సెంటర్‌లో యోగాను నిర్వహించారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి యోగాను ఆమోదించిన తర్వాత జూన్ 21న ప్రపంచవ్యాప్తంగా దీనిని జరుపుకుంటున్నారని, జూన్ 21, 2015 నుంచి, న్యూయార్క్, పారిస్, బీజింగ్, బ్యాంకాక్, కౌలాలంపూర్, సియోల్, భారత దేశంతో సహా 177 దేశాలు యోగ దినోత్సవం జరుపుకోవడం మనకు గర్వకారణమని చెప్పారు. మన సనాతన ధర్మంలో యోగ ఉందని, భారత ప్రధాని నరేంద్ర మోడీ చొరవతో యోగా విశ్వ వ్యాప్తం అయ్యిందని రంగారావు చెప్పారు. మన కల్చరల్ సెంటర్లో కూడా యోగాను క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని, సభ్యులు కూడా ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొంటున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ సదాశివ రెడ్డి, కోశాధికారి శైలజ, కార్యవర్గ సభ్యులు వేణు, రాజా, కోగంటి భవాని, మీడియా కమిటీ చైర్మన్ భగీరథ, కల్చరల్ కమిటీ అడిషనల్ చైర్మన్ సురేష్ కొండేటి పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధు...
# ఇరాన్ నుండి ఢిల్లీకి 517 మంది భారతీయుల తరలింపు

**న్యూఢిల్లీ :** భీకరయుద్ధంలో చిక్కుకున్న ఇరాన్ దేశం నుండి ఇప్పటివరకూ 517మంది భారతీయులను మన దేశానికి వెనక్కు తీసుకువచ్చారు. 'ఆపరేషన్ సింధు' పేరుతో భారతీయులను ఇరాన్ యుద్ధ ప్రాంతాల నుండి తరలించే కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం కొనసాగించి మరింతమందిని స్వదేశానికి తీసుకువస్తుంది. యుద్ధం కారణంగా ఇరాన్, ఇజ్రాయెల్ దేశాలు తమ తమ గగనతలాలను మూసివేశాయి. ఐతే భారతీయులను తరలించేందుకు వీలుగా మన విమానాలు బయటకు వచ్చేందుకు వీలుగా ఇరాన్ ప్రభుత్వం ప్రత్యేకించి తన గగనతలాన్ని తెరిచి భారత విమానాలు వెళ్ళేందుకు వీలు కల్పించింది. భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ శనివారం ఈ మేరకు ఎక్స్ వేదికగా ఒక పోస్టింగ్ పెట్టింది. శుక్రవారం సాయంత్రం, శనివారం తెల్లవారుజాము నాటికి అనేకమంది భారతీయులు స్వదేశానికి తిరిగి వచ్చారు. ఇరాన్‌లో బాంబుదాడులు జరుగుతున్న కారణంగా భారతీయులను అక్కడి నుండి కేంద్ర ప్రభుత్వం తరలించింది. ఆపరేషన్ సింధు పేరుతో భారతీయులను స్వదేశానికి తరలిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ఈ నెల 18న ప్రకటించింది. తొలివిడతగా 290 మంది భారతీయులను ఇరాన్ నుండి తరలించారు. వీరిలో విద్యార్థులు, మతపరమైన యాత్రకు వెళ్ళినవారిని ఛార్టర్ విమానంలో తీసుకువచ్చారు. అష్ఘబత్, తుర్క్‌మెనిస్థాన్‌ల నుండి భారతీయులను ఖాళీచేయించి ఆపరేషన్ సింధు కార్యక్రమంలో భాగంగా శనివారం మధ్యాహ్నం మూడు గంటలకు ఢిల్లీకి తీసుకువచ్చారు. మొదటివిడత 110 మంది గురువారం నాడు ఢిల్లీకి చేరుకున్నారు. ఢిల్లీ విమానాశ్రయంలో వారికి కేంద్ర విదేశీ వ్యవహారాల సహాయమంత్రి కీర్తివర్ధన్ సింగ్ స్వాగతం పలికారు. దౌత్య కార్యాలయానికి అందుబాటులో లేకుండా సమస్యల్లో ఉన్న భారతీయుల కోసం ప్రత్యేకంగా సంప్రదించేందుకు మూడు టెలిఫోన్ నెంబర్లను కూడా ఏర్పాటు చేశారు. అదేవిధంగా శ్రీలంక విదేశీమంత్రిత్వశాఖ కూడా కొలంబో నుండి ఒక ప్రకటన చేస్తూ, ఇరాన్ నుండి స్వదేశానికి రావాలని కోరుకునే శ్రీలంకవాసులు భారతదౌత్యకార్యాలయాన్ని సంప్రదించాలని ప్రకటించింది. శ్రీలంక ప్రభుత్వం భారత ప్రభుత్వంతో కలిసి సమన్వయ పూర్వంగా తమ దేశీయులను తరలించేందుకు ఏర్పాట్లు చేసుకుందని భారత విదేశీ మంత్రిత్వశాఖ ప్రకటించింది. దీనిప్రకారం ఇరాన్‌లో 100 మంది శ్రీలంక దేశీయులు ఉన్నారు. అదేవిధంగా ఇజ్రాయెల్‌లో కూడా 20 వేలమంది ఉద్యోగాలు చేస్తున్నారు.



## ఆరోగ్య సంరక్షణలో కృత్రిమ మేధస్సు

### వైద్యులకు ఎఐ ఎంతగానో సహాయపడుతోంది
### మంత్రి శ్రీధర్ బాబు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్(కృత్రిమ మేధ) ఆరోగ్య సంరక్షణలో ఒక విప్లవాత్మక మార్పు తెస్తోంది రాష్ట్ర మంత్రిదుద్దిళ్ల శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. 'విప్లవాత్మక ఆరోగ్య సంరక్షణలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ భాగస్వామ్యం' అనే అంశంపై దేశంలోనే అతిపెద్ద అంతర్జాతీయ సమావేశాన్ని శనివారం హైటెక్స్‌లో యశోద హాస్పిటల్స్ నిర్వహించింది. ఈ కార్యక్రమాన్ని ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు, యశోద గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ వ్యవస్థాపకులు, చైర్మన్ గోరుకంటి రవీందర్ రావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) ఇది రోగ నిర్ధారణ, చికిత్సతో పాటు రోగుల సంరక్షణలో అనేక విధాలుగా సహాయపడుతుందన్నారు. అలాగే రోగి వైద్య నివేదికలను విశ్లేషించడంలో, వ్యక్తిగత చికిత్స ప్రణాళికలను రూపొందించడంలో, మందులను అభివృద్ధి చేయడంలో వైద్యులకు ఎంతగానో సహాయపడుతుందన్నారు. యశోద గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్, వ్యవస్థాపకులు, చైర్మన్ గోరుకంటి రవీందర్ రావు మాట్లాడుతూ... ఆరోగ్య సంరక్షణలో సంక్లిష్టమైన వైద్యఆరోగ్య సంరక్షణ డేటాను విశ్లేషించడానికి, అర్థం చేసుకోవడానికి కృత్రిమ మేధ (ఎఐ) ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. కొన్ని సందర్భాల్లో, ఇది వ్యాధిని ఖచ్చితంగా నిర్ధారించడానికి, సరైన చికిత్స చేయడానికి, వ్యాధుల నివారణకు వేగవంతమైన మార్గాలను అందించడంలో మానవ నిపుణులతో సమానంగా లేదా అంతకంటే మెరుగ్గా పని చేయగలదని చెప్పారు. కృత్రిమ మేధస్సు ఎఐ ఆరోగ్య సంరక్షణలో విప్లవాత్మక మార్పులు తెస్తున్నప్పటికీ, దాని అభివృద్ధి, ఉపయోగంపై ఎంతో బాధ్యతాయుతంగా ఉండాలని రవీందర్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖ వైద్యులు, వైద్య పరిశోధకులు, ఆరోగ్య సంరక్షణ నిపుణులు, ఎఐ సాంకేతిక నిపుణులు సహా 1000 మందికి పైగా పాల్గొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్‌పై సిబిఐ విచారణ కోరాలి

### కెసిఆర్, కెటిఆర్‌లను ఎందుకు విచారించడం లేదు?
### సిట్ విచారణకు సహకరించి చట్టప్రకారం వ్యవహరిస్తా..
### కరీంనగర్‌లో 'మీడియా'తో కేంద్ర మంత్రి బండి సంజయ్

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** గత ఎన్నికల ముందు పిసిసి అధ్యక్షుడి హోదాలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై సిబిఐ విచారణ జరపాలని డిమాండ్ చేసిన రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ఎందుకు ఆ పని చేయడం లేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. కేంద్రం నేరుగా సిబిఐ విచారణ జరిపే అవకాశమే లేదన్నారు. 'ఒకవేళ సిబిఐ నేరుగా విచారణ జరిపే అవకాశముంటే ఈ కేసును ఎప్పుడో తేల్చేసేవాళ్లం.. ప్రభాకర్ రావు లాంటోళ్లకు రాచమర్యాదలిస్తామా? ఆయనతో పాటు కేసిఆర్, కెటిఆర్ సహా దోషులందరినీ గుంజుకుపోయి జైల్లో వేసేవాళ్లం' అని సంచలన వ్యాఖ్యలు చేశారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాల్లో పాల్గొనేందుకు శనివారం ఉదయం కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంకు వచ్చిన కేంద్ర మంత్రి బండి సంజయ్ ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. ఫోన్ ట్యాపింగ్‌పై మొట్టమొదట మాట్లాడిందే నేను.. హైదరాబాద్, సిరిసిల్ల కేంద్రంగా ఫోన్ ట్యాపింగ్ జరిగింది. దీని వెనుక ఎవరున్నారో ప్రజలందరికీ తెలుసు. సిరిసిల్లనే ఎందుకు కేంద్రంగా ఎంచుకున్నారో కూడా అందరికీ తెలుసు. ప్రభాకర్ రావు అనేక మంది జీవితాలను నాశనం చేసిండు. అనేక మంది ఉసురు పోసుకున్న దుర్మార్గుడు ప్రభాకర్ రావు. నాతో సహా బిజెపి నేతలందరి ఫోన్లను ట్యాప్ చేసిన నీచుడు ప్రభాకర్ రావు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాతే ప్రభాకర్ రావు విదేశాలకు పారిపోయిండు. ప్రభాకర్ రావు, రాధాకిషన్ రావులు బిజెపితో పాటు కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకుల ఫోన్లు మాత్రమే కాదు. చివరకు జడ్జిల ఫోన్లను కూడా ట్యాప్ చేశారు. అందుకే ఈ వ్యవహారంపై సిబిఐ విచారణ కోరాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నా.. కెసిఆర్ చెబితేనే ఫోన్ ట్యాపింగ్ చేశామని ఏసిబి రాధాకిషన్ రావు స్వయంగా వాంగ్మూలమిచ్చిన తరువాత కూడా కెసిఆర్‌కు ఎందుకు నోటీసులివ్వడం లేదు? సిరిసిల్ల కేంద్రంగా ఫోన్ ట్యాపింగ్ జరిగిందని తేలినా కెటిఆర్‌కు ఎందుకు నోటీసులిచ్చి విచారించడం లేదు? మాకు నోటీసులిస్తామని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం కెసిఆర్ విషయంలో ఎందుకు వెనుకడుగు వేస్తున్నారు? కాంగ్రెస్, బిఆర్ఎస్ మధ్య ఉన్న లోపాయికారీ ఒప్పందమేంది? ప్రభాకర్ రావుకు రాచమర్యాదలు చేయడం ప్రభుత్వం మానుకోవాలి. తగిన చర్యలు తీసుకోవాలి. సీఎంవోలో



అడ్డావేసి ఫోన్ ట్యాపింగ్ చేస్తూ అందరి జీవితాలను నాశనం చేసిన వ్యక్తి అమాయకుడిలా నటిస్తుంటే నమ్మేదెవరు? ప్రభాకర్ రావు ఆదేశాల మేరకు నైట్ డ్రెస్ మీద నన్ను గుంజుకుపోయి తెల్లవార్లు 6 జిల్లాలు తిప్పుతూ అరెస్ట్ చేశారు. ప్రభాకర్ రావు నా దగ్గరున్న పోలీసులతో మాట్లాడిన ఫోన్ సంభాషణను నేను స్వయంగా విన్నాను. కెసిఆర్ పాలనలో మీడియా సహా ఎవరూ ఫోన్ మాట్లాడాలంటేనే భయం, బార్యతో కొడుకుతో మాట్లాడాలన్నీ వాట్సప్, ఫేస్ టైం, సిగ్నల్ కాల్స్ ద్వారా మాట్లాడుకునే దుస్థితిలో ఉన్నది నిజం కాదా?. అనుమానం పుట్టినంకనే కెసిఆర్ పుట్టారు. అందుకే సొంత పార్టీ నేతల ఫోన్లను కూడా ట్యాప్ చేశారు. పైకి విచారణ పేరుతో షో చేస్తూనే లోలోపల వీళ్లను కాపాడుతోంది కాంగ్రెస్సేనని అర్థమవుతోంది. ప్రభాకర్ రావు అమెరికా నుంచి వచ్చే సమయంలోనే కెటిఆర్ అమెరికా వెళ్లింది నిజం కాదా? ఆయన యూఎస్ వెళ్లిన తరువాతే ప్రభాకర్ రావు ఇండియాకు వచ్చి విచారణకు హాజరవుతున్న మాట వాస్తవం కాదా? అక్కడ వాళ్లిద్దరూ ఏం మాట్లాడుకున్నారో బయటపెట్టాల్సిన బాధ్యత రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి లేదా? బిఆర్ఎస్‌తో బిజెపి ఒప్పందమన్నది తప్పుడు ప్రచారం. అసలు బిఆర్ఎస్‌ను గద్దె దించింది బిజెపి పార్టీయే. పోన్ ట్యాపింగ్‌పై సిట్ విచారణకు సహకరిస్తాను. వాళ్లే నా దగ్గరకు వస్తామన్నారు. సరేనని చెప్పిన. ఈ విషయంలో చట్ట ప్రకారం నడుచుకుంటానని ఆయన వివరించారు.

# మోదీ మాస్టర్

(మొదటి పేజీ తరువాయి)

చేసిన పిఎల్ఐ పథకాన్ని కూడా ఇప్పుడు నిశ్శబ్దంగా వెనక్కి తీసుకుంటున్నారని ఆయన ఆరోపించారు. భారతదేశానికి ఒక ప్రాథమిక మార్పు అవసరమని, నిజాయితీగల సంస్కరణలు, ఆర్థిక మద్దతు ద్వారా లక్షలాది మంది ఉత్పత్తిదారులకు అధికారం ఇచ్చేది అవసరమని రాహుల్ అన్నారు. 'మనం ఇతరులకు మార్కెట్‌గా ఉండకూడదు. మనం ఇక్కడ ఉత్పిత్తి చేస్తే, ఇక్కడే కొనుగోలు చేస్తాం, లేదంటే ఇతరుల వస్తువులను కొనుగోలు చేయాల్సి ఉంటుంది. సమయం లేదు. దీనిపై త్వరంగా నిర్ణయం తీసుకోవాలని అని అన్నా రు. ఢిల్లీలోని ప్రముఖ ఎలక్ట్రానిక్స్ మార్కెట్ 'నెహ్రూ ప్లేస్'లో పర్యటించిన రాహుల్‌గాంధీ అక్కడ పనిచేసే ఇద్దరు టెక్నీషియన్లతో ముచ్చటించారు. అందుకు సంబంధించిన వీడియోను 'ఎక్స్'లో పోస్టు చేశారు. న్యూఢిల్లీలోని నెహ్రూ ప్లేస్‌లో శివం, సైఫ్‌లను కలిశానన్నారు. 'మేడ్ ఇన్ ఇండియా', 'అసెంబుల్డ్ ఇన్ ఇండియా' మధ్య వ్యత్యాసం ఉందని పేర్కొన్నారు. 'నిజం స్పష్టంగా ఉంది: మనం సమీకరిస్తాం, దిగుమతి చేసుకుంటున్నాం. కానీ ఉత్పత్తి చేయడం లేదు. చైనా లాభపడుతుంది' అని అన్నారు. 'చైనా ప్రపంచ ఎలక్ట్రానిక్ మార్కెట్. ఎక్కడా మరే ఇతర ఎలక్ట్రానిక్ మార్కెట్ లేదు. మీకు కావలసినన్ని ఐఫోన్‌లను అసెంబుల్ చేయండి. మీరు చేస్తున్నదంతా భారతదేశంలోని పెద్ద ఒలిగోపోలీలకు డబ్బు ఇవ్వడం. ఐఫోన్‌లను తయారు చేయడం ప్రారంభించండి. ఇది పూర్తిగా భిన్నమైన బాల్ గేమ్' అని ఆయన వీడియోలో అన్నారు. మదర్‌బోర్డ్ అయినా లేదా చిన్న ముక్కలు అయినా, విడిభాగాలను తయారు చేయడానికి కొంత స్థాయి మ్యాచింగ్, కొంత స్థాయి నాణ్యత, చిన్న భాగాలతో పనిచేయడంలో సహనాల గురించి కొంత స్థాయి అవగాహన అవసరమని రాహుల్ అన్నారు. 'అది నేర్చుకున్న నైపుణ్యం. అది మీరు కేవలం రెండు నిమిషాల్లో పొందగలిగేది కాదు. మీరు శారీరక శ్రమ అనే ఆలోచనను గౌరవించడం ప్రారంభించే వరకు, ఆ పని చేస్తున్న వ్యక్తిని... కానీ వీధిలో గంటల తరబడి కూర్చుని తన వస్తువులను అమ్ముకుంటున్న ఆ వ్యక్తి పట్ల మనకు గౌరవం ఉండదన్నారు. సమాజంలోని వివిధ కులాలకు దామాషా ప్రకారం 'వాటా' ఉందో లేదో తెలుసుకోవడానికి దేశవ్యాప్తంగా కుల గణన నిర్వహించాలనే అంశాన్ని రాహుల్ గాంధీ, కాంగ్రెస్ లేవనెత్తాయి.

# కేంద్రం వివక్ష (మొదటి పేజీ తరువాయి)

మండలంలో 1,123 ఎకరాల అటవీ భూములను గుర్తించారు. ఇవన్నీ ప్రభుత్వ భూములే అయినప్పటికీ.. ఈ భూములను ఎయిర్ పోర్ట్ ఇవ్వాలంటే అందుకు రెట్టింపు భూములను కేంద్ర అటవీ మంత్రిత్వ శాఖకు అప్పగించాల్సి ఉంటుందని చె బుతున్నారు.తాడేపల్లిగూడెంలో ఎయిర్పోర్ట్ ఏర్పాటుకు ముందుకొచ్చిన కేంద్ర ప్రభుత్వం.. దానికి అవసరమైన భూసేకరణ ఖర్చును సైతం తామే భరిస్తోంది. ఇందుకోసం కేంద్ర మోదీ సర్కార్ ఏకంగా రూ.1.570.64 కోట్లు మంజూరు చేసింది. ఇదే విషయాన్ని అక్కడి ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మంగళవారం వెల్లడించారు.

### మామునూరు ఎయిర్ పోర్టు భూసేకరణకు మొండి చేయ్యి

తెలంగాణలో మామునూరు ఎయిర్ పోర్ట్ ను తిరిగి ప్రారంభించేందుకు సుమారు 20 ఏండ్లు ప్రయత్నాలు జరిగాయి. అయితే హైదరాబాద్ ఎయిర్పోర్ట్కు 150 కిలోమీటర్ల దూరం వరకు మరో ఎయిర్పోర్ట్ ఉండకూడదని జీఎంఆర్ సంస్థతో చేసుకున్న ఒప్పందంతో కొంత కాలం ఇబ్బంది ఏర్పడింది. మరోవైపు 45 ఏండ్ల కిందే మామునూరు ఎయిర్ పోర్టు మూతపడడంతో భూములు అన్యాక్రాంతమయ్యాయి. ఈ క్రమంలో ఎయిర్ పోర్ట్ పునఃప్రారంభానికి 949.14 ఎకరాలు అవసరం అవుతాయని తేల్చగా ప్రస్తుతం 696.14 ఎకరాల భూములు అందుబాటులో ఉన్నాయి. మరో 280.30 ఎకరాలు సేకరించాల్సి ఉండగా ప్రభుత్వ భూములు పోను మొత్తం 220ఎకరాల సాగు భూమి, మరో 33 ఎకరాల వరకు ప్లాట్లతో కలిపి మొత్తం 253 ఎకరాలు సేకరించాల్సిన అవసరం ఏర్పడింది. ఈనేపథ్యంలో జీఎంఆర్ సంస్థతో ఉన్న 150 కిలోమీటర్ల ఒప్పందాన్ని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం క్లియర్ చేసింది. ఇదే టైంలో భూసేకరణ విషయంలో కేంద్రం మెలిక పెట్టింది. మామునూరు ఎయిర్పోర్ట్ నిర్మాణం జరగాలంటే అందుకు అవసరమైన 253 ఎకరాల భూములను రాష్ట్ర ప్రభుత్వమే సేకరించాలని సూచించింది

### తెలంగాణపై కేంద్రం సవతి తల్లి ప్రేమ

కేంద్రంలోని మోదీ ప్రభుత్వం తెలంగాణ ప్రాంతంలో ఎయిర్పోర్టుల నిర్మాణంపై వివక్ష చూపుతోందనటానికి ఇది నిదర్శనంగా నిలిచింది. విమానాశ్రయాల ఏర్పాటుకు అనుమతులు ఇస్తున్న కేంద్రం, అందుకు అవసరమైన, భారీ బడ్జెట్ తో కూడుకున్న భూసేకరణ ఖర్చును మాత్రం రాష్ట్ర ప్రభుత్వం నెత్తినే రుద్దుతోంది. ఏపీలో ఇప్పుడున్న ఏడు ఎయిర్పోర్టులను 14కు పెంచుకునేలా ఆ రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. తాడేపల్లిగూడెం విమానాశ్రయానికి అవసరమయ్యే భూసేకరణకు రూ.1,570 కోట్లు భరించిన కేంద్రం... వినుగొండ, దగదర్తి, ఓర్వకల్లు, కుప్పంతో పాటు భోగాపురంలోనూ అంతర్జాతీయ విమానాశ్రయాల ఏర్పాటుకు సహకరించేందుకు రెడీగా ఉంది. కానీ తెలంగాణలో హైదరాబాద్ తర్వాత వరంగల్‌లోని మామునూరులో నిర్మించబోయే ఎయిర్ పోర్ట్ కు 253 ఎకరాల భూసేకరణకు నయా పైసా కేటాయించడం లేదు. అయితే ఏపీకి చెందిన ఎంపీ కింజారపు రామ్మోహన్ నాయుడు మోడీ మంత్రి వర్గంలో పౌరవిమానయాన శాఖ మంత్రిగా కొనసాగుతుండడం వల్లే ఆ రాష్ట్రానికి భారీ మొత్తంలో నిధులిస్తూ... తెలంగాణను పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. రాష్ట్రం నుంచి మోదీ ప్రభుత్వంలో మంత్రులుగా కొనసాగుతున్న కిషన్ రెడ్డి, బండి సంజయ్ స్పందించి ఎయిర్పోర్ట్ భూ సేకరణ విధుల విషయంతో పాటు నిజామాబాద్, రామగుండం, భద్రాద్రి కొత్తగూడెంలో ఎయిర్ పోర్ట్‌లకు చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రజలు కోరుతున్నారు.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at D.No 1- 6-75, Suravaram Venkataram Reddy Bhavan, Subhashnagar, Mahabubnagar - 509001, Telangana State, RNI TELTEL /2018/76758 **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com